Published from Ananthapuramu

PRGI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




అనంతపురము | సంపుటి:04 | సంచిక:70 | మంగళవారం | సెప్టెంబరు 22, 2026 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

ANANTHAPURAMU | Vol.No.04 | Issue No.70 | Tuesday | 22 September 2026 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru visakhapatnam Circulated at AndhraPradesh & Telangana



## గురువుల కష్టార్జితంపై 'ఫేక్' ముద్ర వేస్తారా?.. ప్రశ్నిస్తే దాడులకు దిగుతారా?

● మెగా డీఎస్సీ పారదర్శకతపై అనుమానాలకు తావులేదు.. ప్రతి ఆరోపణకూ ఆధారాలతో సమాధానం చెబుతాం ●కష్టపడి ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం దెబ్బతీయొద్దు ●చట్టబద్ధమైన ప్రక్రియపై అభ్యంతరాలుంటే న్యాయస్థానాలున్నాయి.. భౌతిక ఘర్షణలకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదు ●148 రోజుల్లో 16,347 పోస్టుల భర్తీ.. వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపిన మెగా డీఎస్సీ ●స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులను 'ఫేక్' అంటూ అవమానించడం బాధాకరం ●గత ప్రభుత్వంలోని గ్రూప్-1 మూల్యాంకనంలో బయటపడ్డ లోపాలపై జగన్ సమాధానం చెప్పాలి ●విజయవాడ ఘటనపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

కష్టపడి చదివి, క్రీడల్లో ప్రతిభ చాటి, నిబంధనల ప్రకారం మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యా యుల ఆత్మగౌరవాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం దెబ్బతీయడం సరికాదని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మెగా డీఎస్సీపై వైఎస్సార్‌సీపీ చేస్తున్న ఆరోపణలను ఖండించిన ఆయన, విజయవాడలోని శాప్ కార్యాల యం వద్ద సోమవారం చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజాస్వామ్యంలో ప్ర శ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. ప్రభుత్వ నిర్ణ యంపై అభ్యంతరం ఉంటే నిరసన తెలియజేయవచ్చు. ఆధారా లుంటే సంబంధిత సంస్థల ముందు ఉంచవచ్చు. అవసరమైతే న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చు. కానీ కష్టప డి ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులను 'ఫేక్' అం టూ అవమానించడం, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీ య డం సమంజసం కా దు. విజయవాడలో ఉపాధ్యాయుల పై దాడి జరిగిందన్న ఆరోపణలు అత్యంత తీవ్రమైనవి. ఘటనలో ఎవరు చట్టాన్ని అతిక్రమించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం అని అచ్చెన్నాయుడు పేర్కొ న్నారు.

### విజయవాడ ఘటన బాధాకరం

శాప్ కార్యాల యం వద్ద చో టుచేసుకున్న ఘటనలు తీవ్ర ఆవేదన కలిగించాయని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మమ్మల్ని ఎందుకు ఫేక్ అంటున్నారని ఉపాధ్యాయులు వైసీపీ నేతలను ప్రశ్నిస్తే వారికి సమాధానం చెప్పాలి. రాజకీ యంగా విభేదించవచ్చు, వాదించవచ్చు. కానీ అది భౌతిక ఘర్షణలకు దారితీయ కూడదు. ముఖ్యంగా సమా జానికి విద్యాబు ద్ధులు నేర్పే గురువులు రాజకీయ ఘర్ష ణల్లో బాధి తులుగా మారే పరిస్థితి రావడం బాధాకరం. మాజీ సైనికు డిగా దేశానికి సేవ చేసి, అనంతరం ఉపా ధ్యా య ఉద్యోగం పొందిన వ్యక్తి కూడా ఈ వివాదంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్న విషయం మరింత ఆవేద న కలిగిస్తోంది అని మంత్రి పేర్కొన్నారు.

మిగతా 2లో

# శభాష్ డైరెక్టర్ విశ్వనాథన్ సార్..!

సత్యమేవ జయతే

❖ఇది సమాచార శాఖ కే సరికొత్త అధ్యాయం...
❖సమాచార శాఖ చరిత్ర తిరగరాయబోతున్న యువ ఐఏఎస్...
❖అవినీతి పరుల గుండెల్లో గుబులు రేపుతున్న కొత్త విధానాలు
❖నర్మ గర్భంగా నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన డైరెక్టర్...
❖చిన్న పత్రికల ఎంప్యానల్మెంట్ పై సమగ్ర విచారణ...
❖జూన్ 2024 నుంచి ఆగస్టు 2026 వరకు రెగ్యులారిటీ పై పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు...
❖కేవలము మూడు రోజుల్లో నే ఇవ్వాలని కచ్చితమైన ఆదేశాలు...
❖అన్ని జిల్లాలలో పరిధిలో 96 పత్రికల పై పూర్తి పరిశీలన...
❖హైకోర్టు నోటీసులతో అసలు విషయం పై ఆరా...
❖మరి జిరాక్స్ పేపర్స్ పై జిల్లా అధికారుల చేతి వాటం చూపిస్తారా...
❖డైరెక్టర్ గారిని బురిడి కొట్టిస్తారా...
❖మేడం స్వర్ణలత పరిపాలనేమిటో బట్టబయలు అవుతుందా...
❖రోజు వారి ఇచ్చినవి ఎన్ని... వారాలు, పక్షం,నెలల వారిగా ఇచ్చిన వివరాలు సరిగా ఇస్తారా...
❖ఇచ్చేది ఒక కాపీ అది కూడా జిరాక్స్ ఇచ్చిన వాటిపై చర్యలుంటాయా...
❖మీడియం తో అక్రెడిటేషన్ పొంది చిన్న పత్రికల గా ఎంప్యానల్మెంట్ పొందిన వాటిని రద్దు చేస్తారా..

మిగతా 2వ పేజీలో

(రామమోహన్ రెడ్డి)

"సమాచార శాఖ లో సరికొత్త అధ్యాయం ఆవిష్కృతం కానుందా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.సమాచార శాఖ ఏర్పడిన తొలినాళ్ళ నుండి ఇప్పటి వరకు ఏ కమిషనర్ గానీ డైరెక్టర్ గానీ చేయని సాహసం ప్రస్తుత డైరెక్టర్ యువ ఐఏఎస్ కే ఎస్ విశ్వనాథన్ చేయబోతున్నారా ,ఆయన ఇంత సాహసం చేయడా నికి గల కారణాలు ఏమిటి,ఎందుకు ఇంత కచ్చితమైన నిర్ణయం,ఎంతో లోతైన వాస్తవాలను నిగ్గు తేల్చి ఈ సమాచార శాఖ ప్రక్షాళన కు గట్టిగా పునుకున్నారనే భిన్నమైన ప్రశ్నలు ఇప్పుడు డైరెక్టరేట్ లో ఉన్న కొన్ని అవినీతి తిమింగలాలకు రాష్ట్రం వ్యాప్తంగా ఉన్నా అన్ని జోన్ ల అర్జేడీలు,ఇతర జిల్లా అధికార వర్గాల్లో విస్తృత మైన చర్చ నడుస్తోంది.అందుకు గల కారణాలు లేకపోలేదు. వ్యవస్థలో ద్విగుణీకృతం అయ్యి ఉన్న కింది స్థాయి కొంత మంది అవినీతి అధికారుల వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతూ వస్తోంది. "పత్రికొక్కటున్న పదివేల సైన్యముపత్రికొక్కటున్న మిత్రకోటిప్రజలకు రక్షలేదు పత్రిక లేనిచో" సమాజంలో జరిగే అన్యాయాలను, అక్రమాలను ఎండగట్టడానికి, ప్రజల పక్షాన నిలబడడానికి ఒక్క పత్రిక ఉంటే అది పదివేల మంది సైన్యంతో సమానమైన శక్తిని కలిగి ఉంటుంది."



Reminder-2 :

GOVERNMENT OF ANDHRA PRADESH
INFORMATION AND PUBLIC RELATIONS DEPARTMENT :: VIJAYAWADA

Memo.No.1664/Advt.I/2026. Dated:16 -09-2026.

Sub:- I&PR Department - Advt.I - Attendance particulars of Empanelled Small Daily Newspapers - Called for - Reg.

Ref:- 1) Request letters for release of display advertisements received from several Small & Medium Newspapers.
2) This Office Memo.No.1664/Advt.I/2026, Dt: 02-04-2026

The attention of all the District Information and Public Relations Officers in the State are invited to the ref. 2nd cited wherein they were requested to submit the **June, 2024 to August, 2026** attendance particulars of Small Empaneled Newspapers published from your district in the following proforma but they did not submit the reports so far. Hence, once again they ar... quested to submit the reports within 3 days without fail :

Proforma

...e of the District :
...mpaneled Small Newspapers

| Sl. No. | ...e | Place of Publication | No. of copies received in the month of 6/2024 | | 8/2026 | Total No.of Copies received | Remarks of DIPRO |
| --- | --- | --- | --- | --- | --- | --- | --- |
| | | 3 | 4 | to | 5 | 6 | 7 |

This may be treated as most urgent

Encl : 96 Empaneled Small Newspapers List.

Deputy Director (Advt. I)

❖తప్పుడు నివేదికలు ఇచ్చిన వారిపై చర్యలు ఉంటాయా...
❖లక్షల్లో ముద్రణ చూపించి ఎంప్యానల్మెంట్ బ్లాక్ లో ఉన్న ఆక్రిడేషన్ పొందిన ,ఇచ్చిన వారి సంగతి తేలుస్తారా...
❖ఒక ఎడిషన్ డీఏవిపీలో ఒకటి ..సమాచార శాఖ ఇంకొక రిటర్న్ ఇచ్చి దోచుకుంటున్న వారిని అడ్డుకట్ట వేస్తారా...
❖ఇవన్నీ సక్రమంగా అమలు జరిగితే...
❖అసలు ఎవరు నకిలీ ఎవరో నిజాలు నిగ్గు తెలుస్తారా...
❖డైరెక్టర్ గారి కచ్చితత్వాన్ని కరెక్టుగా అమలు చేస్తారా...
❖ఇప్పుడైనా అసలైన వారికి న్యాయం జరుగనుందా...

# స్వర్ణ కుప్పమే లక్ష్యం..

## ప్రతి గ్రామానికి మౌలిక వసతులు...!



● ప్రతి కుటుంబానికి ఇల్లు.. అందరికీ తాగునీరు.. గ్రామాలన్నింటికీ మౌలిక వసతులు
● కుప్పం బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం :

కుప్పం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి స్వర్ణ కుప్పంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి గ్రామానికి మౌలిక వసతులు, ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు, ప్రతి ఒక్కరికీ తాగునీరు అందించడమే స్వర్ణ కుప్పం లక్ష్యమన్నారు. గత రెండేళ్లలో కుప్పం అభివృద్ధికి రెట్టింపు వేగంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.కుప్పం పర్యటనలో భాగంగా గతంలో చేపట్టిన కార్యక్రమాలను గుర్తుచేస్తూ, సుమారు రెండు నెలల క్రితం నియోజకవర్గానికి వచ్చినప్పుడు రూ.7,939 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమల ఏర్పాటుకు పునాది వేసి, సుమారు 48 వేల మందికి ఉపాధి కల్పించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

మిగతా 2లో

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

●వంశధార, నాగావళి నదుల ప్రవాహాలపై ప్రత్యేక దృష్టి సారించాలి
●వాగులు, కాజ్‌వేల వద్ద ప్రత్యేక నిఘా – SDRF, NDRF బృందాలు సిద్ధంగా ఉంచాలి
●ప్రజలు ప్రభుత్వం జారీ చేసే అధికారిక సూచనలను పాటించాలి : హోంమంత్రి అనిత



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:- బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే రెండు రోజుల్లో తీవ్రవాయుగుండంగా బలపడి దక్షిణ ఒడిశా - ఉత్తరాంధ్ర తీరాల వైపు పయనించే అవకాశం ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఉన్నత స్థాయి అత్యవసర సమీక్ష నిర్వహించారు. ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్, ఇతర ఉన్నతాధికారులతో అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన ముందస్తు భద్రతా చర్యలపై దిశానిర్దేశం చేశారు.తీవ్రవాయుగుండంప్రభావంతో బుధ, గురువారాల్లో ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హోంమంత్రి తెలిపారు.

మిగతా 2లో



2లో

## గురుజాడ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి కర్తవ్యం

మహాకవి గురుజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్



2లో

## శాప్ కార్యాలయంలపై దాడి వైసీపీ గూండాల దుర్మార్గం

● అబద్దాలు, అసత్య ప్రచారాలతో జగన్ ఫేక్ డ్రామాలు
● ఏపీపీఎస్సీ పేపర్లను ప్లంబర్లు, ఎలక్ట్రీషిన్లతో దిద్దించిన జగన్ సిగ్గుపడాలి
●మెగా డీఎస్సీపై ఉద్దేశపూర్వకంగా జగన్ దుష్ప్రచారం
●మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమి

మంగళవారం ,సెప్టెంబరు 22, 2026



# శభాష్ డైరెక్టర్ విశ్వనాథన్ సార్..!

ప్రజల కష్టసుఖాలను పంచు కుంటూ, వారికి నిరంతరం అవసరమైన సమా చారాన్ని, జ్ఞానాన్ని అందిస్తూ ఒక పత్రిక కోటి మంది మంచి మిత్రుల వలె తోడుగా ఉంటుంది. సమాజంలో పత్రికలు (మీడియా) లేకపోతే పాలకుల అక్రమాలను ప్ర శ్నించే వారు ఉండరు. తద్వారా సామాన్య ప్రజల హక్కులకు రక్షణ కరువవుతుంది.పత్రికా స్వేచ్ఛ, సమాజ శ్రేయ స్సులో పాత్రికేయుల బాధ్యతను గుర్తుచేసేందుకు ఈ పంక్తులను ఇప్పటికీ విస్తృ తంగా ఉటంకిస్తూ ఉంటారు.అయితే అదే పత్రి కల ముసుగులో కొంత మంది సంపాదకులు దశాబ్దాల క్రితం నుండి ఆ పత్రిక ఎక్కడ ఉం టుందో కూడా తెలియని మేధావి సంపాదకులు లక్షల రూపా యల ప్రజాధనాన్ని ప్రకటనల రూపంలో దోచుకుని తింటుంటే ఉన్నట్లు అనేక ఆరోపణలు లేకపోలేదు. ఇవన్నీ కూడా అప్పట్లో పత్రికలనేవి ఇన్ని ఉండేవి కావు.ఇంత హడావుడి యర్నలిజం తో కూడిన జర్నలిజం ఇంతలా ఉండేది కాదనద్నది యదార్థం. అందుకే గత వైసిపి ప్రభుత్వం ఒక్క రూపాయి యాడ్ కానీ అక్రిడేషన్ ల విషయంలో కూడా వారి అనుకూల మీడియా కు తప్ప మిగిలిన మీడియాను అనగ ద్రొక్కి వేయడం జరిగింది.అయితే అలాంటి విపత్కర పరిస్తితిలో ,కరోనా వ్యాప్తి ఉధృతంగా ఉన్న సమయం లో కూడా కొన్ని చిన్న పత్రికలు తమ ఉనికిని చాటుకునే పని చేస్తూనే వచ్చాయి. అలాంటి పత్రికల వల్ల పెద్దగా నష్టం లేకపోయిం దనేది ఒక వాదన వినిపిస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత కూడా మీడియా వ్యవస్థ తన విలువలను దిగజార్చే ప్రయత్నం చేయడం మొదలు పెట్టిన గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కొన్ని పత్రికల వారికి,కొంతమంది సంపాదకులకు సమాచా శాఖ అధికారులు ఎంపిప్యానల్మెంట్ తో సం బంధం లేకుండా రాజ్యాంగం లో ఉన్న జీవోలను వెలికి తీసి బడా నాయకుల పలుకుబడితో ఓవైపు రాష్ట్ర స్థాయిలో ఉన్న ద్వితీయ శ్రేణి అధికార యంత్రాంగం తో కుమ్మక్కు అయ్యి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ప్రకటనల ద్వారా దోచుకు తినడం జరిగింది అందుకు సంబం ధించిన కొన్ని పత్రికల బిల్లులు వైసీపీ ప్రభుత్వం లో పూర్తిగా నిలుపుదల చేయడం జరిగింది. అయితే అప్పుడు కూడా ప్రస్తుతం సమాచార శాఖ మీద వస్తున్న అవినీతి ఆరోపణలు ఇంతలా రాలేదన్న విషయాలు వెల్లడి అవుతున్నాయి.

అయితే ఇప్పుడే ఎందుకు ఇలాంటి పరిస్థితి వచ్చిందయ్యా అంటే అడిషనల్ డైరెక్టర్ ఇంచార్జి స్వర్ణలత పరిపాలన తీరు వల్లే అన్న విమర్శలు గుప్పుమంటున్నాయి.వైసీపీ ప్రభుత్వం పోయి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్ళ లో కేవలం 23 పత్రికలు మాత్రమే రెగ్యులర్ గా ఉన్నాయని అప్పటి జాయింట్ డైరెక్టర్ ప్రకటనల విభాగం ఇంచార్జ్ గా ఉన్నా తేళ్ల కస్తూరి హయంలో నివేదికల ద్వారా స్పష్టం అయ్యాయి. ప్రకటనలు ఇచ్చినా వాటి ఆనవాళ్లు కూడా తెలియని పత్రికలు కొంతమంది నడుపు తూ పత్రికాది పతులుగా చెలామణి అవుతూ వస్తున్న విషయాలు అప్పుడే బహిర్గతం అ య్యాయి. దీనిపై పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరగా కేవలం 23 పత్రికలు నాలుగు జోన్ల పరిధిలో రెగ్యులర్ గా ఉన్నాయని తేట తెల్లం అవ్వడం జరిగింది.ఆ తరువాత వైసీపీ సానుభూతి పరులు జాబితా లో నాటి కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి, తేళ్ల కస్తూరిని ఎలాంటి బాధ్యతలు లేకుండా పక్కన పెట్టిన సంగతి తెలిసిందే.ఆ అవినీతి కేసులు అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా ఏమయ్యాయో తెలియని వైచిత్రి ప్రస్తుతం ఉంది. తదనంతర పరిణామ క్రమంలో జోన్ 2 ఆర్జేడీ గా ఉన్న స్వర్ణలత , ప్రస్తుతం అడిషనల్ డైరెక్టర్ కుర్చీ కోసం పోరాటం చేస్తున్న సి ఐ ఈ ఓ మధుసూదన మధ్య కోర్టు వివాదాలు నడిచినా అడిషనల్ డైరెక్టర్ ఇంచార్జి గా మేడం స్వర్ణలత బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఇంకేముంది పుట్టగొడు గుల్లా పుట్టుకొ చ్చిన ఎనిమిది పేజీలు కనీసం ఎనిమిది పత్రికలు కూడా ముద్రణ లేకుండా డిజిటల్ జిరాక్స్ ,ఎన్టీఆర్ జిల్లాలో ఏలుబడి సాగించిన ప్రస్తుత మా జీ ఉద్యోగి చక్రం తిప్పిన చందాన 23 పత్రికలు కాస్తా అంచలంచెలుగా పెరిగి నేడు ప్రకటనలు పొందుతున్నవి 72 కు చేరుకున్నాయి. మరి ఈ పత్రికల్ని ఎక్కడ ఉన్నాయో ఏ రోజు ఆరోజుకు రెగ్యులర్ గా ఉన్నాయా అని ఉదాహరణ గా ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా డీపీ ఆర్వో నాగేశ్వర రావు ను అడిగితే అట్లే అర్థం అవుతుంది. దినపత్రిక అంటే ఆ దినంలో కనపడాలని నిబంధన పెడితే 168 నుంచి 68 పత్రికలు ప్రస్తుతం హాజరు పట్టికలో నమోదు కాబడి ఉన్నాయి.ఇంకాస్త గట్టిగా పట్టుకుంటే ఆ సంఖ్య ఇంకా ఏమేర తగ్గుతుందో ఈ పత్రికా లోకానికి తెలుస్తుంది. వాటిలో కూడా ప్రింటింగ్ ప్రెస్ లేమో పెద్ద పెద్దవి సాక్షి ప్రెస్,ఇంకా పేరున్న ప్రెస్ లు సర్క్యులేషన్ చూస్తే చతికిల బడి పోవాల్సి వస్తుంది.కానీ ఆ పేపర్లు ఎన్టీఆర్ జిల్లా మినహా ఉమ్మడి జిల్లా గా ఆమడ దూరంలో ఉన్న కృష్ణా జిల్లా మచిలీపట్నం సమాచార శాఖ కార్యాల యం లో చూద్దాం అన్న కంటికి కనిపించవు. ఇదే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉన్న నాలుగు జోన్ లు ,ఉమ్మడి పదమూడు జిల్లాల్లో ఇదే పరిస్థితి.డిజి టల్ జిరాక్స్, వారం, పక్షం ఇలా పాపం వారి వారి వెసులుబాటు ,ఆయా జిల్లాల అధికారుల మధ్య ఉన్న సఖ్యత,కొన్ని చోట్ల ఇంకేదో బట్టి రెగ్యులర్ గా ఉన్నట్లు రికార్డులలో నమోదు కాబడి చెలామణి అవుతూ అర్హత కు మించి ఆక్రెడెషన్ పొంది హాయిగా ప్రజా బాహుళ్యామ్ లో చెలామణి అవుతూ ఉంటున్న సంఘటనలు బోలెడు చోటు చేసు కుంటున్నాయి. ఇందులో అచ్చ ర్యకర విష యం ఏమిటంటే తమది ఎనిమిది పేజీల పత్రికని చెప్పుకుంటూ ఉన్న వీరి బాగోతం చూస్తే పత్రికా లోకం పక్కన నవ్వుకుంటోంది.కారణం మొదటి పేజీ ,రెండవ పేజీ,ఏడవ పేజీ, ఎనిమిద పేజీ మినహాయిస్తే మిగిలిన మూడు నుంచి ఆరో పేజీలు అన్ని కూడా ఒకే వార్త ,ఒకే డిజైన్,ఒకే విధానం ,ఈ రాష్ట్రం వార్త ఒక్కటి కూడా ఉండ కుండా సినిమా, విద్యా,, వైద్యం అందుబాటులో ఉన్న సామాజిక మాధ్యమాల్లో దొరికే సమాచరం తో మమ అనిపిస్తూ ఉండగా ఇంకొంత మంది అయితే సినిమా,క్రీడలు, ఇంకేదో చూపిస్తూ ఎనిమిది పేజీలతో ప్రింటింగ్ ప్రెస్ లో ప్రింట్ అవ్వగా కొన్ని డిజిటల్ జిరాక్స్ తో చెల్లుబాటు అవుతూ ఉన్నాయి.ఇవన్నీ డైరెక్టర్, కమిషనర్ లాంటి ఉన్నతాధికారుల దృష్టి వెళ్లకుండా కింది స్థాయి అధికారులు దిగువ స్థాయిలోనే వాస్తవాలను సమాధి చేస్తారు.ఎవరైనా సాహసం చేసి డైరెక్టర్ స్థాయి అధికారులకు ఆధార సహిత పిర్యాదులు ఇస్తే సదరు పిర్యాదు దారుని ప్రలోభ పెట్టడానికి. సమాచార శాఖ బ్రోకర్లు రంగం లోకి దిగి బెదిరించడం,కుదరకపోతే బయటపెట్టడం, అది కుదరకపోతే వాడు పలాన వర్గం, కులం, ప్రాంతం, పలాన పార్టీ అని ఇలా బురద జల్లుతూ తమ చీకటి బ్రతుకులు బ్రతుకుతూ యదేచ్ఛగా జీవనం సాగిస్తున్న వైఖరి లేకపోలేదు.ఇవన్నీ చూసిన తర్వాత ఒక సామాజిక ఉద్యమ కారుడు మేడం స్వర్ణలత పరిపాలన స్వర్ణయుగంలా జరిగిన తీరుపై లోకాయుక్త ను ఆశ్రయించాడు. అక్కడ కూడా సమాచార శాఖ అధికారులు మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేయడం చూసి చివరికి హైకోర్టు ను ఆశ్రయించి తాను పిర్యాదులిచ్చి ప్రాణాలు కోల్పోవడం తప్ప ఉపయోగం లేదని రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్,డిల్లీ ఆర్ ఎన్ ఐ అధికారులను, సమాచార శాఖ ఉన్నతాధికారులను పార్టీ చేస్తూ పత్రికల ముసుగులో ప్రజాధనాన్ని దోచుకుంటున్న తీరుపై పిల్ వేయడం జరిగింది.ఆ పిల్ ఆమోదం పొంది సంబంధిత అధికారులకు నోటీసులు అందడం మూలానా యువకుడు,ఆలోచనా పరుడు, సమ య స్ఫూర్తి,వృత్తి పట్ల నిబద్దత నిజాయితీ క్రమశిక్షణ కలిగి,అవినీతి,అలసత్వం, నిర్లక్ష్యం కు తావు ఇవ్వక ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలకు చేరవేయడంలో అలుపెరగని శ్రామి కుడులా కష్ట పడుతున్న సమాచార శాఖ డైరెక్టర్ కేఎస్ విశ్వనాథన్ ఎందుకు ఇలాంటి పరిస్థితి దాపురిం చింది,లోపం ఎక్కడ ఉంది ఎందుకు ఇలా ఆరోపణలు ఎదుర్కొని కోర్టు దృష్టిలో తామెం దుకు దోషిగా నిలబడాలని ఈ రాష్ట్రం లో ఇప్పటి వరకు చిన్నపత్రికల సరసన ఉన్న 92 పత్రికల పై పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తూ ప్రత్యేక మెమో ఆర్డర్ ను ఈ నెల పదహారవ తేదీన ఇస్తూ మూడు రోజుల గడువు ఇవ్వడం జరిగింది.

అయితే ఈ ఉత్తర్వులను ఆయా అధికారులు ఏ మేర పాటించి డైరెక్టర్ తీసుకున్న నిర్ణయాన్ని పరిగణలోకి తీసుకుంటారో అన్నదే ఇప్పుడు సర్వత్ర వినిపిస్తున్న ప్రశ్న.ఎందుకంటే చనిపోయి న వారి పేరు మీద రికార్డులు ఉన్నా, ప్రింటింగ్ ప్రెస్ లు లేవని జోన్ 3 ఆర్జేడీ రిపోర్టులు ఇచ్చినా, మీడియం కింద అక్రెడిటేషన్ పొంది చిన్న పత్రికల ముసుగులో ఎంప్యానల్మెంట్ ఇచ్చిన ప్రకటనల విభాగం అధికార బృందం ఎంతో తెలివైన వారు కాబట్టి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో కానీ నవ్యాంధ్ర ప్రదేశ్ చరిత్రలో కొత్త అధ్యాయా నికి నాంది పలుకుతున్న నేటి డైనమిక్ డైరెక్టర్ విశ్వనాడన ను ఎలా బురిడి కొట్టించి ఆయన్ను కూడా వీరి జాబితాలో చేర్చే ప్రయత్నం చేస్తారా... డైరెక్టర్ నిర్ణయాన్ని గౌరవించి సంస్కరణ వైపు అడుగులు వేసి నిజమైన సంపాద కలకు స్వాంతన చేకూరుస్తారా అన్నది వేచికూడక తప్పదు.

# సంపాదకీయం

## భాష నుంచి బురఖా వరకు.. ఇటలీలో మెలోని సంచలనం..



ఇటలీ విద్యావ్యవస్థలో కీలక మార్పులకు తెరతీసేలా ప్రధాని జార్జియా మెలోని ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేస్తోంది. పాఠశాలల్లో బురఖా, నిఖాబ్ వంటి ముఖాన్ని పూర్తిగా కప్పే దుస్తులపై నిషేధం విధించడంతో పాటు.. ఒక్కో తరగతిలో విదేశీ విద్యార్థుల సంఖ్యకు గరిష్ఠ పరిమితి పెట్టే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ ప్రతిపాదనలను త్వరలోనే కేబినెట్ ముందుకు తీసుకురానున్నట్లు మెలోని ప్రకటించారు. మెలోని ప్రకటనలో అత్యంత చర్చనీయాంశంగా మారింది ముఖాన్ని కప్పే దుస్తుల నిషేధం. పాఠశాలకు విద్యార్థులు ముఖం కనిపించేలా రావాలని ఆమె స్పష్టం చేశారు. సంప్రదాయం లేదా ఇతర కారణాల పేరుతో ఒక యువతి తన ముఖాన్ని దాచుకోవాలని ఎవరూ నిర్ణయించలేరని ఆమె వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ప్రధానంగా బురఖా, నిఖాబ్ వంటి ముఖాన్ని పూర్తిగా కప్పే దుస్తులపై దృష్టి సారించింది.ఇక మరో కీలక అంశం విదేశీ విద్యార్థుల సంఖ్య. ఒకే తరగతిలో ఇటాలియన్ భాష తెలియని విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉంటే భాష నేర్చుకోవడం, స్థానిక విద్యా వ్యవస్థలో కలిసిపోవడం కష్టమవుతుందని మెలోని పేర్కొన్నారు. అందుకే ఒక్కో తరగతిలో ఉండే విదేశీ విద్యార్థుల సంఖ్యకు చట్టపరమైన పరిమితి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఆ గరిష్ఠ సంఖ్య ఎంత అన్నది మాత్రం ఇంకా వెల్లడించలేదు. ఇటలీ పాఠశాలల్లో ప్రస్తుతం సుమారు 11.6 శాతం మంది విద్యార్థులు ఇటాలియన్ పౌరులు కాని వారే ఉన్నారని గణాంకాలు సూచిస్తున్నాయి.ఈ ప్రతిపాదనల్లో మరో ఆసక్తికర అంశం విదేశీ విద్యార్థుల తల్లిదండ్రులకు సంబంధించినది. పాఠశాల వ్యవస్థలో తీవ్రంగా కలిసిపోలేకపోతున్న విదేశీ విద్యార్థుల తల్లిదండ్రులు ఇటాలియన్ భాష నేర్చుకోవాల్సిన నిబంధనను తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. పిల్లల విద్యా ప్రగతికి కుటుంబం కూడా భాషాపరంగా, సామాజికంగా అనుసంధానమై ఉండాలన్నది ఈ ప్రతిపాదన వెనుక ఉన్న ఉద్దేశంగా మెలోని వివరించారు. అయితే ఇవన్నీ ప్రస్తుతం ప్రతిపాదనల దశలోనే ఉన్నాయి. కేబినెట్ ఆమోదం తర్వాత ఈ చర్యలకు పార్లమెంట్ ఆమోదం అవసరం ఉంటుంది. ప్రభుత్వ ఆమోదం పొందిన తర్వాత 60 రోజుల్లోగా పార్లమెంట్ ఆమోదం పొందాల్సి ఉంటుందని నివేదికలు పేర్కొంటున్నాయి. మెలోని ప్రభుత్వం ఇటలీ పాఠశాలలను కేవలం విద్యాబోధనకు పరిమితం చేయకుండా, భాష, సామాజిక సమీకరణం, సాంస్కృతిక నిబంధనలకు అనుగుణంగా మార్చే దిశగా కొత్త విధానాలను ప్రతిపాదిస్తోంది. అయితే విదేశీ విద్యార్థుల పరిమితి, మతపరమైన దుస్తులపై ఆంక్షలు వంటి అంశాలు అమల్లోకి వస్తే వాటిపై ఇటలీలో సామాజిక, రాజకీయ చర్చ మరింత తీవ్రం కావచ్చని అంతర్జాతీయ మీడియా విశ్లేషణలు పేర్కొంటున్నాయి.

## గురువుల కష్టార్జితంపై 'ఫేక్' ముద్ర వేస్తారా?.. ప్రశ్నిస్తే దాడులకు దిగుతారా?

మేము చదువు కున్నాం, కష్టపడ్డాం, మా ఉద్యోగం మా కష్టార్జితం అని వారు చెబుతున్నప్పుడు వారి వాదనను కూడా వినాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందన్నారు.

మెగా డీఎస్సీ అంటే పారదర్శకతకు చిరునామామెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ లేనిపోని అనుమానాలు సృష్టించడం తగదని అచ్చెన్నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రాధాన్య హామీల్లో మెగా డీఎస్సీ ఒకటని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో 148 రోజుల్లో 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. నోటిఫికేషన్ నుంచి పరీక్షలు, ఆన్సర్ కీలు, మెరిట్ జాబితాలు, గ్రీవెన్సులు, సర్టిఫికెట్ వెరిఫికేషన్, తుది ఎంపిక వరకు నిర్దేశిత విధానాలను అనుసరించామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వాల ట్రాక్ రికార్డు ప్రజల ముందుంది. గతంలో అనేక డీఎస్సీలు, ఏపీపీఎస్సీ పరీక్షలు నిర్వహించాం. ముఖ్యమంత్రి చెప్పినట్లుగా 14 సార్లు డీఎస్సీ ప్రక్రియలు చేపట్టిన అనుభవం ఉంది. నియామక ప్రక్రియల్లో పారదర్శకత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు అని మంత్రి పేర్కొన్నారు.స్పోర్ట్స్ కోటా అంటే ప్రతిభకు ఇచ్చే గుర్తింపుస్పోర్ట్స్ కోటాపై వైసీపీ ఉద్దేశపూర్వకంగా అపోహలు సృష్టిస్తుందని మంత్రి ఆరోపించారు. క్రీడల్లో ప్రతిభ చూపి, గుర్తింపు పొందిన అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్ కల్పించడం కొత్త విధానం కాదన్నారు. గత ప్రభుత్వాల కాలంలో సంబంధిత వ్యవస్థలే క్రీడాకారులకు సర్టిఫికెట్లు ఇచ్చాయి. ఇప్పుడు అదే సర్టిఫికెట్లతో నిబంధనల ప్రకారం ఉద్యోగాలకు ఎంపికైన వారందరినీ 'ఫేక్' అని ముద్ర వేయడం ఎలా సమంజసం? ఏదైనా నిర్దిష్ట సర్టిఫికెట్‌పై అనుమానం ఉంటే దానిని పరిశీలించవచ్చు. తప్పు ఉంటే చర్య తీసుకోవచ్చు. కానీ మొత్తం స్పోర్ట్స్ కోటా అభ్యర్థుల గౌరవాన్ని దెబ్బతీయడం సరికాదు అని అచ్చెన్నాయుడు అన్నారు. బ్రిడ్జ్ క్రీడను చూపిస్తూ జరుగుతున్న ప్రచారంపైనా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. బ్రిడ్జ్ అంశాన్ని ఆధారంగా చేసుకుని మొత్తం నియామక ప్రక్రియను అనుమానాస్పదంగా చిత్రీకరించడాన్ని ఆయన తప్పుబట్టారు.గ్రూప్-1 మూల్యాంకనంపై సిట్ నివేదిక అంశాలకు జగన్ సమాధానం చెప్పాలిగత ప్రభుత్వ హయాంలో జరిగిన APPSC గ్రూప్-1 ప్రధాన పరీక్షల మూల్యాంకన ప్రక్రియపై ప్రత్యేక దర్యాప్తు బృందం (SIT) పరిశీలనలో బయటపడిన విధానపరమైన లోపాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. లక్షలాది మంది నిరుద్యోగ యువత జీవితాలతో ముడిపడిన అత్యున్నత స్థాయి నియామక ప్రక్రియలో పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తితే వాటికి అప్పటి ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. 2018 డిసెంబర్ 31న గ్రూప్-1 నియామకాలకు నోటిఫికేషన్ జారీ కాగా, 2020 డిసెంబర్ 14 నుంచి 20 వరకు మెయిన్స్ పరీక్షలు జరిగాయని తెలిపారు. 6,807 మంది అభ్యర్థులు ఏడు పేపర్లను పూర్తి చేశారని, అనంతరం చేపట్టిన మూల్యాంకన ప్రక్రియ వివాదాలకు దారితీసిందన్నారు. SIT పరిశీలించిన మొత్తం 736 మంది అభ్యర్థులకు సంబంధించిన రికార్డుల్లో 718 valuation slipsలో corrections లేదా alterations గుర్తించినట్లు వెల్లడైందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వివిధ దశల్లో signature mismatches, overwriting, correction fluid వినియోగం వంటి అంశాలను కూడా దర్యాప్తు గుర్తించినట్లు వార్తా నివేదికలు పేర్కొంటున్నాయన్నారు. 736 రికార్డుల్లో 718 valuation slipsలో దిద్దుబాట్లు కనిపించడానికి కారణమేంటి? ఇంత పెద్ద సంఖ్యలో corrections ఎందుకు చేయాల్సి వచ్చింది? వాటిని ఎవరు చేశారు? ఏ నిబంధనల ప్రకారం చేశారు? ఈ ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలి అని అచ్చెన్నాయుడు అన్నారు.

## స్వర్ణ కుప్పమే లక్ష్యం..

తాజాగా మరోసారి కుప్పం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రూ.38 కోట్ల విలువైన పనులను ప్రారంభించడంతో పాటు, రూ.289 కోట్ల విలువైన ప్రాజెక్టులకు భూమిపూజ చేస్తున్నామని చెప్పారు.పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇస్తూ ఘన వ్యర్థాల నిర్వహణకు చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో రోడ్లపై ఎక్కడా ఘన వ్యర్థాలు కనిపించకుండా శాస్త్రీయ పద్ధతిలో వ్యర్థాలను నిర్వహించేందుకు రూ.3.30 కోట్లతో వ్యర్థాల నిర్వహణ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజారోగ్యం, పరిశుభ్రతకు ఇలాంటి చర్యలు ఎంతో అవసరమన్నారు.విద్యుత్ అవసరాలను స్థానికంగానే తీర్చుకునే దిశగా కుప్పం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి తెలిపారు.

ఇళ్లపై సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు, విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలోనూ సౌర విద్యుత్ ఉత్పత్తి చేసి స్థానిక అవసరాలకు వినియోగించుకునే విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. పీఎం కుసుమ్ పథకం కింద 15 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును ఈ సందర్భంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.కుప్పం అభివృద్ధిపై తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గతంలో తాను ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని, తాను ముఖ్యమంత్రిగా లేని సమయంలో కొన్ని పనులు నిలిచిపోయాయని తెలిపారు. ప్రస్తుతం మళ్లీ అభివృద్ధి కార్యక్రమాలకు వేగం పెంచామని చెప్పారు.దీర్ఘకాలంగా ఎమ్మెల్యేగా కుప్పం ప్రజల కు సేవ చేసే అవకాశం కల్పించిన ప్రజలకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

కుప్పం ప్రజలు తనను ఎన్నుకున్న ప్రతిసారీ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చానని చెప్పారు. తాను ఏ కార్యక్రమాన్ని చేపట్టినా దానికి కుప్పం నుంచే శ్రీకారం చుట్టే సంప్రదా యాన్ని కొనసాగిస్తున్నానన్నారు.గత రెండేళ్లలో కుప్పం అభివృద్ధికి కొత్త భవిష్యత్తుకు బాటలు వేశామని, వచ్చే రోజుల్లో మరింత వేగంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు, ప్రతి కుటుంబానికి ఇల్లు, ప్రతి ఒక్కరికీ తాగునీరు అందించడంతో పాటు ఉపాధి, పరిశ్రమలు, విద్యుత్, పారిశుద్ధ్యం రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించడమే స్వర్ణ కుప్పం లక్ష్యమని స్పష్టం చేశారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఒడిశాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వంశధార, నాగావళి నదుల ప్రవాహాలపై ప్రత్యేక దృష్టి సారించాలని హోంమంత్రి సూచించారు. ఒడిశా సరిహద్దు జిల్లాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని ఆదేశించారు. అత్యవసర సహాయక చర్యల కోసం ఎస్‌డిఆర్‌ఎఫ్ (SDRF), ఎన్‌డిఆర్‌ఎఫ్ (NDRF) బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు.

రాష్ట్ర,జిల్లా స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌లను 24 గంటలూ అందు బా టులో ఉంచి, క్షేత్రస్థాయి అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా నిత్యావసరాలు, వైద్యం, ఇతర అత్యవసర సదుపాయాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తీరప్రాంత, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అవసరమైతే వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని స్పష్టం చేశారు.పొంగిపొర్లే వాగులు, ప్రమాదకరమైన కాజ్‌వేలు, ముంపు ప్రాంతాల వద్ద తప్పనిసరిగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని హోంమంత్రి ఆదేశిం చారు.

ప్రాణనష్టం జరగకుండా వాహనాలు, ప్రజల రాకపోకలను కట్టడి చేయాలని సూచిం చారు.ఈ తీవ్రవాయుగుండం ప్రభావంతో తీరం వెంబడి గంటకు 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. చెట్లు, భారీ హోర్డింగ్స్, పాతబడిన/ శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండరాదని సూచించారు. ప్రజలందరూ ప్రభుత్వం జారీ చేసే అధికారిక సూచనలను పాటిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## గురుజాడ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి కర్తవ్యం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

తెలుగు సాహిత్య దిగ్గజం, అభ్యుదయవాది, సంఘ సంస్కర్త మహాకవి గురుజాడ అప్పారావు జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికంగా జరుపుకోవడం ఎంతో సంతోషదాయకమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. సోమవారం మహాకవి గురుజాడ జయంతి సందర్భంగా ఆయన ఘనంగా నివాళులు అర్పిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... "దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్" అంటూ తెలుగు జాతికి అభ్యుదయ భావాలను, విశాల దృక్పథాన్ని అందించిన మహనీయుడు గురుజాడ అని కొనియాడారు. 'కన్యాశుల్కం' వంటి నాటకం ద్వారా ఆనాడు సాంఘిక దురాచారాలపై ధైర్యంగా గళం విప్పి, సంఘ సంస్కరణకు బాటలు వేసిన ఆయన ఆశయాలు నేటి తరానికి ఎప్పటికీ ఆదర్శప్రాయమని తెలిపారు. మహాకవి గురుజాడ వారసులకు గతంలో నిలిచిపోయిన గౌరవ వేతనాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పునరుద్ధరించిందని, ఆ మహోన్నత మూర్తిని ప్రభుత్వం సగౌరవంగా స్మరించుకుంటోందని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ఇది కూటమి ప్రభుత్వానికి సాహిత్య, సాంస్కృతిక రంగాల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిలువెత్తు తార్కాణమని తెలిపారు. అటువంటి మహాకవి ఆశయాలను, ఆయన చూపిన మార్గాన్ని ముందుకు తీసుకెళ్లడమే మనందరి కర్తవ్యమని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

## శాప్ కార్యాలయంలపై దాడి వైసీపీ గూండాల దుర్మార్గం

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి:

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా, ఆత్మకూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న మంత్రివర్యులు కొలుసు పార్థసారధి విజయవాడలోని శాప్ కార్యాలయంపై వైసీపీ సైకోలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.......ఎన్నికల హామీల్లో భాగంగా 16,500టీచర్ పోస్టులను తొలిసంతకం ద్వారా ఇస్తే దాని గురించి జగన్ మర్చిపోయాడు. మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటాలో 3శాతం ఉద్యోగాలు క్రీడాకారులకు ఇస్తే దానిపై లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నాడు. ఈరోజు విజయవాడ శాప్ కార్యాలయంపై కోడిగుడ్లు, రాళ్లతో దాడులు చేయించి అల్లర్లు సృష్టించడానికి జగన్ ప్రయత్నించాడు. వైసీపీ అధికారంలో ఉండగా ఏపీపీఎస్సీ పేపర్లను ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు హాయ్ ల్యాండ్ రిసార్ట్ లో దిద్దారు. ఈ విషయాన్ని జగన్మోహన్ రెడ్డి మరచిపోయారా? పోలీసులు, సంబంధిత అధికారులు లేకుండా ఏపీపీఎస్సీ పేపర్లు దిద్దడంపై కోర్టులు జగన్మోహన్ రెడ్డికి మొట్టికాయలు వేసింది. దానికి సిగ్గుపడకుండా ఉద్దేశపూర్వకంగా మెగా డీఎస్సీపై బురదజిమ్ముతున్నాడు. సొంత ఛానల్, పత్రికలు ఉన్నాయని గంటల తరబడి అబద్దాలు ప్రచారం చేస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డికి నిజంగా ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి ఎందుకు రావడం లేదు? జగన్ తన పాలనలో చేసిన దుర్మార్గాలు బయటపడతాయనే భయంతో అసెంబ్లీకి రావడం లేదు. తాజాగా వైసీపీ ప్రభుత్వంలో జరిగిన లిక్కర్ స్కాములో రూ.3,200కోట్లు దోచేసినట్లు సిట్ నివేదికలో తేటతెల్లమైంది. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విషయాల్లో వాస్తవాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఈ విషయాలన్నీ ప్రజలకు అర్థం కాకుండా ఉండేందుకు జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీపై ఉద్దేశపూర్వక విమర్శలు, దాడులు చేస్తున్నాడని మంత్రి కొలుసు పార్థసారధి జగన్మోహన్ రెడ్డిపై నిప్పులు చెరిగారు

# అర్జీలవిషయంలో నాణ్యతకూ పెద్దపీట వేయాలి



## అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావులేదు..... జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అందే అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, ప్రతి అర్జీకి నాణ్యమైన, న్యాయబద్ధమైన, శాశ్వత పరిష్కారం అందించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆదేశించారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదుల పరిష్కారంలో ప్రజా సంతృప్తిని ప్రధాన ప్రమాణంగా తీసుకుని, గ్రీవెన్స్ పరిష్కారంలో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలిపేందుకు అధికా రులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితర అధికారులతో కలిసి సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమ స్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి అందిన అర్జీని కేవలం రికార్డుల్లో పరిష్కరించినట్లు చూపించడం కాకుండా, అర్జీదారుని సమస్య వాస్తవంగా పరిష్కరించబడిందా? అర్జీదారు ఆ పరిష్కారంతో సంతృప్తి చెందారా? అనే అంశాలే అర్జీ పరిష్కారానికి అసలు గీటురాయిగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీ పరిష్కార ప్రక్రియలో అధికారులు కేవలం కార్యాలయాల్లో ఫైళ్లను పరిశీలించి నిర్ణయాలు తీసుకోవడం కాకుండా, అవసరమైన సందర్భాల్లో క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యను ప్రత్య క్షంగా పరిశీలించాలని సూచించారు. ఆర్డీవోలు, తహసీ ల్దార్లు, సర్వేయర్లు తదితర అధికారులు అర్జీలపై సమగ్రంగా విచారణ చేపట్టి, అవసరమైతే సంబంధిత ప్రాంతాలను స్వయంగా సందర్శించాలని కలెక్టర్ సూచించారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యను పూర్తిగా తెలుసుకోవడంతో పాటు, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి, అందుబాటులో ఉన్న రికార్డులు, నిబంధనలు, చట్టపరమైన అంశాలను పరిశీలించిన అనంతరం న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీలను సంబంధిత అధికా రులు అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి అర్జీకి నిర్దేశించిన గడువును అధికారులు తప్పనిసరిగా పాటించాలని, గడువు లోగా పరిష్కారం సాధ్యంకాని సందర్భా ల్లో అందుకు గల కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. అర్జీ పరిష్కార ప్రక్రియలో వేగంతో పాటు పరిష్కార నాణ్యతకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. అర్జీల పరిష్కారం అనంతరం అర్జీదారుల నుంచి అందే ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యా క్‌ను కూడా అధికారులు ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజల సంతృప్తి స్థాయి, ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్, పరిష్కార నాణ్యత వంటి అంశాలను ప్రామాణికంగా తీసుకుని అర్జీల పరిష్కారాన్ని నిరంతరం సమీక్షించాలని అన్నారు. ఒకే సమస్యపై ప్రజలు పదేపదే అర్జీలు సమర్పించాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పునరావృతమవుతున్న సమస్యలను గుర్తించి వాటికి మూలకారణాలను పరిశీలించి, భవిష్యత్తులో అదే సమస్య తిరిగి ఉత్పన్నం కాకుం డా శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, రెవెన్యూ, భూ సమస్యలు, ఇతర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అంశాలపై ఎలాంటి ఇబ్బం దులు ఉన్నా వాటిని సమర్థవంతంగా పరిష్క రించేలా అధికారులు పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ పాలనలో అత్యంత కీలకమైన అంశమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం పై నమ్మకంతో పీజీఆర్ఎస్ వేదికను ఆశ్రయిస్తున్నందున, వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

# గురజాడ ఆశయాలను ఆచరణలో పెట్టాలి

## సామాజిక మార్పుకు ఆయన రచనలు స్ఫూర్తిదాయకం: కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

మహాకవి గురజాడ అప్పారావు ఆశయాలను నేటి సమాజంలో ఆచరణలో పెట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఆయన చిత్రపటానికి కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, డీఆర్వో కె. శ్రీధర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురజాడ అప్పారావు కేవలం కవి, రచయితగానే కాకుండా సమాజ సంస్కర్తగా తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. సమాజం లోని మూఢనమ్మకాలు, అసమానతలు, సామాజిక దురాచారాలను ప్రశ్నిస్తూ తన రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారని పేర్కొన్నారు.'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అనే భావన ద్వారా దేశాభివృద్ధిలో ప్రజలే కేంద్రబిందువులని గురజాడ చాటిచెప్పారని అన్నారు. కుల, మత, లింగ వివక్షలకు అతీతంగా మానవత్వం, సమానత్వం, సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలన్న సందేశాన్ని ఆయన రచనలు అందించాయని తెలిపారు.సామాన్య ప్రజలకు అర్థమయ్యే వ్యవహారిక భాషలో రచనలు చేయడం ద్వారా తెలుగు సాహిత్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేసిన ఘనత గురజాడకు దక్కుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. 'కన్యాశుల్కం', 'ముత్యాల సరాలు', 'దిద్దుబాటు', 'పూర్ణమ్మ' వంటి రచనల్లో సమాజంలోని సమస్యలను ప్రతిబింబిస్తూ సంస్కరణాత్మక ఆలోచనలకు గురజాడ బాటలు వేశారని తెలిపారు.నేటి తరానికి గురజాడ ఆశయాలు మరింత ప్రాసంగికమని కలెక్టర్ అన్నారు. విద్య, మహిళా సాధికారత, సామాజిక సమానత్వం, మానవతా విలువలు, పరిశుభ్రత, సామాజిక బాధ్యత వంటి అంశాల్లో ప్రజలు చైతన్యవంతులై సమాజాభివృద్ధికి భాగస్వాములు కావాలని సూచించారు. గురజాడ చూపిన మానవతా మార్గాన్ని ఆచరణలో పెట్టడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు బాలికలకు చట్టబద్ధంగా దత్తత

## దత్తత ప్రక్రియలో అన్ని నిబంధనలు, ధ్రువపత్రాల పరిశీలనబాలికల ఆరోగ్యం, భద్రత, విద్యకు ప్రాధాన్యత..... జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రత్యేక దత్తత సంస్థ శిశు గృహంలో సంరక్షణలో ఉన్న ఇద్దరు బాలికలకు సోమవారం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆధ్వర్యంలో చట్టబద్ధమైన దత్తత ప్రక్రియను చేపట్టారు.దత్తత ప్రక్రియలో భాగంగా బాలికల గుర్తింపు వివరాలు, దత్తత తల్లిదండ్రుల ఆధార్ కార్డులు, సంబంధిత ధ్రువపత్రాలు, పత్రికా ప్రకటన, ఇతర అవసరమైన రికార్డులను పరిశీలించారు. దత్తత ప్రక్రియలో అన్ని చట్టపరమైన నిబంధనలు, నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బాలికల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, నిర్వహించిన వైద్య పరీక్షలు, ఆరోగ్య రికార్డులపై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాలికల ఆరోగ్యానికి సంబంధించిన పూర్తి వివరాలను దత్తత తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. బాలికలను ప్రేమతో, బాధ్యతతో పెంచాలిదత్తత తల్లిదండ్రులతో మాట్లాడిన కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, బాలికలను ప్రేమతో, బాధ్యతతో పెంచాలని సూచించారు. వారి ఆరోగ్యం, పోషణ, విద్య, భద్రత, సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. బాలికలకు సురక్షితమైన, ప్రేమపూర్వకమైన కుటుంబ వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. దత్తత అనంతరం బాలికలకు కన్నబిడ్డతో సమానంగా హక్కులు, బాధ్యతలు, కుటుంబ సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ ద్వారా పిల్లలకు సురక్షితమైన కుటుంబ వాతావరణం, మెరుగైన భవిష్యత్తు కల్పించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ షేక్ రుక్సానా సుల్తానా బేగం, జిల్లా బాలల పరిరక్షణ అధికారి యమ్. రాజేశ్వరరావు, లీగల్ ఆఫీసర్ కిరణ్ కుమార్, శిశు గృహ మేనేజర్ దీపిక, సోషల్ వర్కర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తసాగరం.. బందరు తీరం!

## 63 అడుగుల మహాగణపతి దర్శనానికి పోటెత్తిన భక్తజనం సముద్ర స్నానాలు వైభవంగా. లక్ష్మీగణపతి హోమం ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో సాగరతీరంలో సందడి

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

మంగినపూడి సాగరతీరం భక్తజన సందోహంతో పులకించింది. సాగరతీరంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న 63 అడుగుల మహా మట్టి విజయగణపతి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు ఆదివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రాకపోకలతో మంగినపూడి సాగరతీరం కిక్కిరిసిపోయింది. సుమారు లక్ష మందికి పైగా భక్తులు మహాగణపతిని దర్శించుకున్నట్లు ఉత్సవ నిర్వాహకులు తెలిపారు.సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు తొలుత సముద్రంలో పుణ్యస్నానాలు ఆచరించి, అనంతరం మహాగణపతి దర్శనానికి బారులు తీరారు. కుటుంబ సమేతంగా భక్తులు తరలిరావడంతో మంగినపూడి పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. 63 అడుగుల మహాగణపతి విగ్రహాన్ని దర్శించుకుని భక్తులు ఆధ్యాత్మిక పరవశానికి లోనయ్యారు.

**లక్ష్మీగణపతి హోమంలో కలెక్టర్ దంపతులు**



జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ దంపతులు మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సతీసమేతంగా లక్ష్మీగణపతి హోమంలో పాల్గొన్నారు. కలెక్టర్ దంపతులతో పాటు 108 మంది దంపతులు హోమ కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వేద పండితులు విష్ణుభొట్ల సూర్యనారాయణ శర్మ ఘనాపాటి ఆధ్వర్యంలో 27 హోమగుండాలతో లక్ష్మీగణపతి హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.పంచహారతులతో భక్తి పారవశ్యంమహాగణపతికి ప్రతిరోజూ సాయంత్రం నిర్వహిస్తున్న పంచహారతి కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. దీపాల వెలుగులు, మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల నడుమ పంచహారతి నేత్రపర్వంగా సాగుతోంది. హారతి సమయంలో భక్తుల జయజయ ధ్వానాలతో మంగినపూడి సాగరతీరం మార్మోగుతోంది.మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలోని ఉత్సవ నిర్వహణ కమిటీ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతోంది.సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిఉత్సవాల్లో భాగంగా సాగరతీరంలో వివిధ ఆధ్యాత్మిక, భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కళావేదికపై కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. చిన్నారులు, మహిళలు, వృద్ధులు సైతం కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు.భక్తులకు విస్తృత ఏర్పాట్లుభక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాగునీరు, క్యూలైన్లు, దర్శన ఏర్పాట్లు తదితర సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అప్రమత్తంగా వ్యవహరించారు. భక్తి, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా 63 అడుగుల మహాగణపతి ఉత్సవాలు మంగినపూడి సాగరతీరంలో కొనసాగుతున్నాయి.


# గురజాడ ఆశయాలను ఆచరణలో పెట్టాలి

సామాజిక మార్పుకు ఆయన రచనలు స్ఫూర్తిదాయకం: కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి





మహాకవి గురజాడ అప్పారావు ఆశయాలను నేటి సమాజంలో ఆచరణలో పెట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఆయన చిత్రపటానికి కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, డీఆర్వో కె. శ్రీధర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురజాడ అప్పారావు కేవలం కవి, రచయితగానే కాకుండా సమాజ సంస్కర్తగా తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. సమా జంలోని మూఢనమ్మకాలు, అసమానతలు, సామాజిక దురాచారాలను ప్రశ్నిస్తూ తన రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించారని పేర్కొన్నారు. 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అనే భావన ద్వారా దేశాభివృద్ధిలో ప్రజలే కేంద్రబిందువులని గురజాడ చాటిచెప్పారని అన్నారు. కుల, మత, లింగ వివక్షలకు అతీతంగా మానవత్వం, సమానత్వం, సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవాలన్న సందేశాన్ని ఆయన రచనలు అందించాయని తెలిపారు.సామాన్య ప్రజలకు అర్థమయ్యే వ్యవహారిక భాషలో రచనలు చేయడం ద్వారా తెలుగు సాహిత్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేసిన ఘనత గురజాడకు దక్కుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. గురజాడ చూపిన మానవతా మార్గాన్ని ఆచరణలో పెట్టడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.


# శివయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## శ్రీలక్ష్మి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ నిర్వాహకుడు రవికుమార్



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

రాష్ట్ర ప్రజలకు శివయ్య భగవానుడి ఆశీస్సులు, కటాక్షం ఉండాలని పూజలు చేయడం జరిగిందని శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ నిర్వాహకుడు కె. రవి కుమార్ వరలక్ష్మి దంపతులు అన్నారు. విజయ వాడ సెంట్రల్ నియోజకవర్గం 64వ డివిజన్ కండ్రికలో శ్రీ లక్ష్మీగణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో గణపతి మహోత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు. మహోత్సవంలో భాగంగా 8వ రోజు సోమవారం శ్రీలక్ష్మి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ నిర్వాహకుడు రవికుమార్, వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ కమిటీ నిర్వాహకుడు కె. రవికుమార్ ,వరలక్ష్మి



దంపతులు, టీమ్ సభ్యులు కలసి గణపతి విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.శివయ్య స్వామికి అన్నాభిషేకం,ప్రతిరోజుభక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేయడం,రాత్రికి పందిరిలో దీపోత్సవం ఉంటుందని నిర్వాహకులు కె. రవికుమార్ వరలక్ష్మి దంపతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లు మహేష్, పొలిశెట్టి చంద్ర శేఖర్, పల్లెల రవి, అల్లు నరేంద్ర,తోట సత్యనారాయణ,తోట వెంకట ప్రసాద్,పట్టేంశెట్టి నాగమణి,టి నాగరాజు,సి. జటాధర్,ఇ.హరికృష్ణ రెడ్డి,కె. హర్ష సాయి, కోమరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కామేశ్వరరావు దివిసీమకు గర్వకారణం

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన కామేశ్వరరావుకు ఎమ్మెల్యే సత్కారం

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ



దివిసీమకు చెందిన కామేశ్వరరావు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించటం గర్వకారణం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కోడూరు మండలం మందపాకల గ్రామానికి చెందిన కరాటే రంగ ప్రముఖులు "సెన్సాయ్" పుడమి కామేశ్వరరావు సోమవారం అవనిగడ్డలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు.




2026 ఏప్రిల్ 26వ తేదీ హైదరాబాదులో విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, జేఆర్ ఇంటర్నేషనల్ తైక్వాండో అకాడమీ సంయుక్తముగా నిర్వహించిన లార్జెస్ట్ కరాటే ప్రదర్శన కార్యక్రమంలో కామేశ్వరరావుతో సహా 1,212 మంది పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. చెన్నై బుడోకాయ్ మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ స్కూల్ ఫౌండర్, వరల్డ్ ఛాంపియన్ 'రెన్షి' డాక్టర్ ఆర్టీవీ మణి ద్వారా ఈ ప్రదర్శనలో పాల్గొని తాజాగా కామేశ్వరరావు గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం అవనిగడ్డలో ఎమ్మెల్యేను కలిసి తాను సాధించిన విజయాన్ని వివరించారు. ఈ సందర్భంగా కామేశ్వరరావును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఘనంగా సత్కరించి అభినందించారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎన్.ఎస్.జీ బ్లాక్ క్యాట్ కమెండోగా విధులు నిర్వహించటమే కాకుండా, కార్గిల్ యుద్ధ విజయ వీరునిగా మాతృదేశానికి కామేశ్వరరావు చేసిన సేవ అపూర్వమన్నారు. కరాటేలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న కామేశ్వరరావు దివిసీమ వారు కావటం దివిసీమ ప్రజలకు గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు.

# ప్రమాద బాధితుల కుటుంబాలకు విక్కుర్తి భరోసా

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ





నాగాయలంక మండలం టీ. కొత్తపాలెం గ్రామానికి చెందిన లేబాక వెంకటేశ్వరరావు, దేవరకొండ రాధాకృష్ణ వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో గాయపడి చికిత్స అనంతరం ఇళ్ల వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న అవనిగడ్డ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాస రావు సోమవారం వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఇద్దరి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఇద్దరికీ ఆర్థిక సహాయం అందించారు. ప్రమాదాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి తన వంతు సహకారం అందిస్తూ అండగా ఉంటానని విక్కుర్తి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## అనారోగ్య బాధితులకు ఆర్థిక భరోసా

మచిలీపట్నం కానూరు, రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

కానూరు పంచాయతీ పరిధిలోని పెద్ద కానూరు గ్రామంలో సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పీత ఏడుకొండలు కుటుంబానికి రూ.61,550, బొమ్మిడి నాగేశ్వరమ్మకు రూ.51,942 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం అందించారు.ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం సంతోషకరమన్నారు. ఆపద సమయంలో పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా అర్హులైన పేదలకు ప్రభుత్వ, ఎంపిక చేసిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో వివిధ తీవ్రమైన వ్యాధులకు నగదు రహిత వైద్య సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వరప్రసాద్, వీఆర్వో సుబ్బయ్యదాస్, పీత రాము, బొమ్మిడి ఏడుకొండలు, గోకపై విజయ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి స్వీకరించిన అర్జీలకు
# తప్పనిసరిగా నిర్దేశిత గడువులోపు తగిన పరిష్కారం చూపాలి

### డి.ఆర్.ఒ వి సుబ్బారావు



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి, తక్షణ పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని, పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను తప్పనిసరిగా నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అధికారి వి. సుబ్బారావు అధికారులను ఆదేశించారు. సోమవారం డా.బీఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం అమలాపురం కలెక్టరేట్ గోదావరి భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్వో వి.సుబ్బారావు, అమలాపురం ఆర్. డి. ఒ. శరళా దేవి, ఎస్డీసీ అచ్చుతాకుమారి, డీఆర్డీఏ పీడీ డి.రాంబాబు, డ్వామా పీడీ జీఎస్.రామ్ గోపాల్, సమగ్ర శిక్ష ఏపీడీ మమ్మి, డీఎల్డీవో విజయ్ భాస్కర్ తదితరులతో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు, దరఖాస్తులు స్వీకరించారు. భూ రికార్డు ఆన్ లైన్ లో నమోదు, రీ సర్వే, భూ ఆక్రమణలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, పారిశుధ్యం, మురికి కాలువలకు పుడికతీత, ఇంటిస్థలం, గృహం, పింఛను, సదరం సర్టిఫికెట్, రోడ్లు మంజురు వంటి అంశాలపై మొత్తం 295 అర్జీలు అందాయి. ఈ అర్జీలను సంబంధిత అధికారులకు సూచిస్తూ సకాలంలో పరిష్కరించాలని డి. ఆర్. ఓ. ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా పీ.జీ.ఆర్.ఎస్. కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణ పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై వెంటనే స్పందించి, క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అర్జీదారుల సంతృప్తికరమైన పరిష్కారాలు అందించేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. పరిష్కరించిన అర్జీల నివేదికలను సక్రమంగా ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు.ప్రజలు తమ ఫిర్యాదుల కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్, మీకోసం ఆన్ లైన్ పోర్టల్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని, అలాగే అర్జీల పరిష్కార పురోగతిని నేరుగా తెలుసుకోవచ్చని డి. ఆర్. ఓ. తెలిపారు. ప్రజల తమ సమస్యలపై తమ పరిధిలోని డివిజన్, మండల, స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయంలో స్థాయిల లో అధికారులకు సమర్పించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సేవలను జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెం డెంట్లు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయం నందు సోమవారం నవయుగ వైతాళికుడు, మహాకవి గురజాడ వెంకట అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రాహుల్ మీనా హాజరై, గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. తెలుగు సామాజిక, సాహిత్య రంగాలకు గురజాడ అప్పారావు చేసిన అపారమైన సేవలను కొనియాడారు. "దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్" అని చాటి చెప్పిన గొప్ప మానవతావాది, సంఘ సంస్కర్త అని కితాబిచ్చారు. కన్యాశుల్కం వంటి గొప్ప రచనల ద్వారా సమాజంలో అప్పట్లో ఉన్న మూఢనమ్మకాలను, దురాచారాలను పారద్రోలడానికి ఆయన చేసిన కృషి, ఇచ్చిన సందేశం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ మహేంద్ర మత్తే,ఏఆర్ డీఎస్పీ సుబ్బరాజు , ఆర్.ఐ బ్రహ్మానందం , ఎస్బీ సీఐ పుల్లారావు , ఏఏవో బాలాజీ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని గురజాడ అప్పారావుకి ఘనంగా నివాళులు అర్పించారు.

## సిపిఎం సభ్యుడు జల్లి విజయ్‌కు ఘన నివాళులు



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

మండలంలోని కుంజవారిగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ సభ్యుడు జల్లి.విజయ్ అకస్మాత్తుగా మృతి చెందగా, సోమవారం విజయ్ పార్థివదేహం పై మండల సిపిఎం నాయకులు ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ జల్లి విజయ్ మృతి పార్టీకి తీరని లోటని, ఆయన కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సోయం చినబాబు, పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, కారం సుందరయ్య, పోడియం. శ్రీరామ్మూర్తి, జల్లి సత్యనారాయణ, శాఖ కార్యదర్శి మోసం.సత్యనారాయణ, కుంజ రాజయ్య, కళ్యాణ్, వినోద్, బొజ్జి, రాము, వెంకటయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్లలోపు పిల్లలకు దగ్గు మందు వాడకంపై సర్కారు కీలక చర్యలు.

**ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు.**




నాలుగేళ్లలోపు చిన్నారులకు దగ్గు మందు వాడకాన్ని తగ్గించేలా ఔషధ నియంత్రణ సంస్థ కీలక మార్పులకు త్వరలో సిద్ధమవుతోంది. దగ్గు మందు సీసాలపై 'నాలుగేళ్లలోపు చిన్నారుల ఆరోగ్యానికి ప్రమాదకరం' అంటూ ఎరుపు రంగులో హెచ్చరిక ముద్రించాలని ప్రతిపాదించింది. ప్యాకేజింగ్‌పై పాఠశాల వయస్సు పిల్లల చిత్రాన్ని కూడా ఉంచే అంశాన్ని పరిశీలిస్తోంది. ఈ ప్రతిపాదనను డ్రగ్స్ కన్సల్టేటివ్ కమిటీ పరిశీలనలో ఉంది. కాగా, ఈ ఏడాది జూన్‌లో కేంద్రం దగ్గు మందులు, సిరప్‌లను ఓటీసీ విభాగం నుంచి తొలగించి.. వైద్యుడి ప్రిస్క్రిప్షన్ తప్పనిసరి చేసింది. చిన్నపిల్లల తల్లిదండ్రులు పిల్లల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరము ఎంతైనా ఉంది.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలు.



**ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా**

మహాకవి శ్రీ గురజాడ వెంకట అప్పారావు జయంతి పురస్కరించుకొని ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ వై.ప్రసాద్ రావు ,స్వర్గీయ గురజాడ వెంకట అప్పారావు యొక్క చిత్రపటానికి పూలమాలను వేసి ఘన ముగా నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ వై, ప్రసాదరావు మాట్లాడుతూ తెలు గు సాహిత్యానికి, సమాజ సంస్కరణకు విశేష కృషి చేసిన మహాకవి శ్రీ గురజాడ వెంకట అప్పారావు జయంతి. 1862 సెప్టెంబర్ 21న జన్మించిన గురజాడ కవి, రచయిత మాత్రమే కాకుండా గొప్ప సంఘ సంస్కర్తగా పేర్కొన్నారు. మహాకవి శ్రీ గురజాడ వెంకట అప్పారావు సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పిద్దాం వారి యొక్క బాట నేటితరం యువతీ యువకులకు ఆదర్శప్రా యం అని అదనపు ఎస్పీ అడ్మిన్ తెలియ చేసినారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ జి ముని రాజా, ఏ ఆర్ ఆర్ ఐ సతీష్ కుమార్ , ఆర్ ఎస్ ఐ వెంకటేష్ , ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఏవో షేక్ మస్తాన్ , ఏ సెక్షన్ సూపరింటెండెంట్ సువర్చలా,పోలీస్ ప్రధాన కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూ వివాదంపై చంద్రబాబు, పవన్ క్షమాపణ చెప్పాలి: జగ్గిరెడ్డి

- జంతువుల కొవ్వు ఆరోపణలతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని విమర్శ.
- సిబిఐ దర్యాప్తు వివరాల నేపథ్యంలో వివరణ ఇవ్వాలని డిమాండ్.



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి మహాప్రసాదమైన లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ 2024లో చేసిన వ్యాఖ్యలతో కోట్లాది మంది హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆరోపించారు. సిబిఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో లడ్డూ తయారీకి ఉపయోగించిన నెయ్యిలో బీఫ్ టాలో లేదా లార్డ్ ఉన్నట్లు తేలలేదని పేర్కొన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ, నెయ్యి పేరుతో వెజిటబుల్ ఆయిల్స్, రసాయన పదార్థాలతో కల్తీ జరిగిన అంశాలు దర్యాప్తులో వెలుగుచూశాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి చేసే వ్యాఖ్యలను ప్రజలు అత్యంత విశ్వసనీయంగా పరిగణిస్తారని, అలాంటి వ్యాఖ్యలు తిరుమల వంటి పవిత్ర క్షేత్ర ప్రతిష్ఠపై ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతాయని అన్నారు. రాజకీయ విభేదాల కోసం తిరుమల వంటి పవిత్ర క్షేత్రాన్ని వివాదాల్లోకి లాగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అప్పట్లో చేసిన ఆరోపణలతో శాకాహారులు సహా అనేక మంది భక్తులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని చెప్పారు. "నిజం గడప దాటేలోపే అబద్ధం ఊరంతా చుట్టివస్తుంది" అనే సామెతను ప్రస్తావిస్తూ, ప్రజల్లో అనుమానాలు, భయాందోళనలు కలిగించే ప్రచారాలకు తావు ఇవ్వకుండా వాస్తవాలను స్పష్టంగా ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. సిబిఐ దర్యాప్తు వివరాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన గత వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని, భక్తుల మనోభావాలను గౌరవించేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జగ్గిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.**

ప్రధాని 25 ఏళ్లు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలలో భాగంగా డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో తోటపేటలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్యుల సూచనలు,మందులను అందించారు.ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కర్రి చిట్టిబాబు,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ శ్రీ నాగిరెడ్డి సతీష్ రావు,మండల బిజెపి అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ, బి.జె.వై.ఎం జిల్లా అధ్యక్షులు,వికసిత్ భారత్ జిల్లా కన్వీనర్ గానాల కల్యాణ్, ప్రధాన కార్యదర్శి,మండల సేవా సంకల్ప అభియాన్ కన్వీనర్ తోలేటి సూర్య గంగాధర్ తదితరులు వైద్య శిబిరాన్ని సందర్శించి అక్కడ నిర్వహించే వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.శిబిరంలో వైద్య సేవలు అందిస్తున్న డా రత్నసుధని బిజెపి నాయకులు దుషాలువతో సత్కరించారు. జిల్లా సేవా సంకల్ప అభియాన్ కన్వీనర్ సతీష్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,చిన్నపాటి ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా,సకాలంలో వైద్యులను సంప్రదించడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలు,వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఏం.ఎల్.ఎచ్.బి రేఖకా,ఏ.ఎన్.ఎం సుబ్బలక్ష్మి,హెల్త్ విజిటర్ వరలక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ శ్రీను ఈ వైద్య శిబిరంలో వైద్యులు,ఆరోగ్య, అంగన్వాడీ సిబ్బంది,గ్రామ పెద్దలు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్‌పై
# విశ్లేషణ చేసిన విద్యార్థి శ్రీ సాయిని అభినందించిన మంత్రి నిమ్మల



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పోలవరం ప్రాజెక్ట్ దేశంలోనే ముఖ్యమైన బహుళ ప్రయోజన సాగునీటి ప్రాజెక్టులలో ఒకటి.ఈ ప్రాజెక్ట్ యొక్క ఆర్థిక ప్రయోజనాలు మరియు సామాజిక ప్రభావాల ను బి టెక్ ఫైనల్ విద్యార్థి దోసా దీరజ్ శ్రీ సాయి అధ్యయనంలో పరిశీలించారు.ఈ మేరకు ఆ వివరాలను పోలవరం ప్రాజెక్టుపై ప్రాజెక్టు వర్క్ చేసి సభలో ప్రజెంట్ చేసిన భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ విద్యార్థి దోసా ధీరజ్ సాయి మంత్రి కి వివరించారు.ప్రాజెక్ట్ నిర్మాణ వ్యయం కాలక్రమేణా ఎలా పెరిగిందో విశ్లేషించి నట్లు తెలిపారు. సాగునీటి విస్తరణ మరియు వ్యవసాయ ఉత్పత్తి పెరుగుదలను అధ్యయనం చేసినట్లు తెలిపారు.జలవిద్యుత్ ఉత్పత్తి మరియు తాగునీటి సరఫరా ప్రయోజనాలను కూడా పరిశీలించామని తెలిపారు.అదే సమయంలో పునరావాసం, నిర్వాసితుల సమస్యలు మరియు పర్యావరణ ప్రభావాలను గుర్తించి నట్లు తెలిపారు.ఈ అంశాలను కాస్ట్-బెనిఫిట్ ఎనాలిసిస్ ద్వారా విశ్లేషించి నట్లు తెలిపారు. అదనంగా కాస్ట్ -ఎస్కేలేషన్ మల్టీప్లయర్ మరియు ఆప్పోర్చ్యూనిటీ కాస్ట్ అఫ్ కేపిటల్ పద్ధతులను ఉపయోగించామని తెలిపారు. కాలడోర్-హిక్స్ ఏఫిషి యన్సీ ద్వారా ఆర్థిక ప్రయోజనాలు మరియు సామాజిక వ్యయాలను పరిశీలించామని తెలిపారు.ఈ అధ్యయనం ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆర్థిక మరియు సామాజిక అంశాలను ఒకే వేదికపై అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంద ని మంత్రి నిమ్మలకు దీరజ్ శ్రీ సాయి వివరించారు. దీనికి స్పందించిన మంత్రి నిమ్మల విద్యార్థి దీరజ్ శ్రీ సాయి ని అభినందించారు.

## గృహాల పట్టాల పంపిణీతో రుద్రంకోటలో సందడి వాతావరణం

### సొంతింటి కల నెరవేరింది అన్న సంతోషంలో నిర్వాసిత ప్రజలు



**ప్రజాభూమి, ప్రతినిధి-వేలేరుపాడు.**

పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురి అగు గ్రామాలలో ఒకటైన రుద్రం కోట నిర్వాసితులకు సోమవారం రెవిన్యూ అధికారులు, కూటమి నాయకులు పునరావాస గృహాలకు సంబంధించిన పట్టాల పంపిణీని ప్రారంభించారు.రుద్రమకోట గ్రామ ప్రజలకు జంగారెడ్డిగూడెం మండలం చల్లవారిగూడెం లో ఆర్ అండ్ ఆర్ కాలనీ లకు సంబంధించిన ఇళ్ళ పట్టాలను రెవిన్యూ అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు రుద్రమకోట సచివాలయంలో పంపిణి చేశారు. పట్టాలు అందుకుంటున్న ప్రజలు తమకు ఎంతో సంతృప్తిగా ఉందని సొంత ఇంటి కల నెరవేరబోతుందన్న హర్షాలను వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ మండల అధ్యక్షులు అమరవరపు అశోక్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్, బీజేపీ ప్రధాన కార్యదర్శి సారె బాబ్జి ఆధ్వర్యంలో పట్టాల పంపిణి కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో నాయకులు బాబ్జి, అమరవరపు వెంకన్న, సుభాష్ చంద్రబోస్, టీడీపీ ఉపాధ్యక్షులు కురిమెళ్ల, కృష్ణ,కోటిపల్లి ముత్యాలరావు, చిట్టీపోతుల పోషిబాబు, సంతోష్, సలీమ్, జనసేన నాయకులు బద్దుల శివరామ్, సాయి, వంశీ, చంటి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే నిమ్మలకు సిపిఎం వినతి



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లు నియోజకవర్గంలోని పలు సమస్యలపై స్థానిక మంత్రివర్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు ని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఏ.రవి ఆధ్వర్యంలో దగ్గులూరి చించినాడా పోడూరు తదితర గ్రామాల ప్రజలతో పలు సమస్యలపై కలిసి మెమోరాండం సమర్పించారు. దగ్గులూరు లోని గత ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన 40 ఎకరాల భూమిని పూడ్చి లబ్ధిదారులకు ఇవ్వాలని, దగ్గులూరు లో స్మశానం ప్రక్కన యానాదులుకి ఇచ్చినటువంటి రేకు షెడ్లకు మంచినీరు బాత్రూములు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆ రేకు షెడ్లు స్థానే పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఎలమంచిలి మండలంలో పెనుమర్రు నార్నిమీరకా గ్రామాల్లో 2014 19 మధ్య కాలంలో టిడిపి ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇళ్ల స్థలాలకు రోడ్లు కరెంటు మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అదేవిధంగా నియోజకవర్గంలో గత ప్రభుత్వాములు ఇచ్చిన ఇళ్ల స్థలాలు పలు గ్రామాలలో నివాసయోగ్యంగా లేనందువల్ల గ్రామాలకు దూరంగా ఉండుట వలన ప్రజలు అక్కడ ఉండుటకు ఇష్టపడటం లేదు అటువంటి స్థలాలు గుర్తించి వాటిని రద్దుచేసి నివాసయోగ్యమైన స్థలాలు ఇవ్వాలని కోరారు పాలకొల్లులో ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి స్లాబ్ పై పెచ్చులు ఊడి పేషెంట్ల పై పడకముందే కొత్తగా నిర్మించిన ఆస్పత్రిలోనికి మార్పు చేయాలని, దగ్గులూరు గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికలు కాలేజీపనులు పూర్తి చేసి ప్రజలకు ఉపయోగకరంగా చేయాలని కోరారు ఎలమంచిలి మండలంలో పోడూరు మండలంలోని పలు గ్రామాల్లో మంచినీళ్లు పిల్టర్ చేయకుండా చెరువు నుండి నేరుగా ఇస్తున్నారు వాటిపై తగు చర్యలు తీసుకోవాలని, పాలకొల్లు వడల వాని పేటకు సంబంధించినటువంటి స్మశానం ఆక్రమణకు గురైంది స్మశానంలోకి వెళ్ళడానికి ఒంతిని నిర్మించి కంచ వేయించాలని, బ్రహ్మానంద రెడ్డి కాలనీలో పారిశుద్ధ్య కార్మికులు నివసించే ఏరియాలో రోడ్డుపల్లంగా ఉన్నది మెరక చేయవలసిందిగా ను, నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో దళితులకు స్మశానాలు లేవు జెస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులు మేరకు ప్రతి దళిత పేటకు రెండు ఎకరాల భూమి కొని ఇవ్వాలని డిమాండ్ చేశారు అరట్లకట్ల గ్రామము లో అన్ని కులాల వారికి స్మశానము లేక పక్క మండలంలో ఉన్నటువంటి రాయి కుదుర్రు గ్రామం పంచాయతీ ఏరియాలో ఖననం చేయుట జరుగుతుంది స్వతంత్రం వచ్చి ఇన్నినాళ్ళైనా ఒక గ్రామానికి స్మశానం లేకపోవుట దురదృష్టమని వెంటనే ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి స్మశానానికి కేటాయించాలని వినతిపత్రంలో కోరారు.

సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ: ఈవిషయాలపై మంత్రిగారు సానుకూలంగా స్పందించారు ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కారం చేయుటకు పూనుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో లిమండల కన్వీనర్ భాతిరెడ్డి జార్జి ఎలమంచిలి మండలకార్యదర్శి కానేటి బాలరాజు పోడూరు మండల నాయకులు పిల్లి ప్రసాదు పట్టణ,మండల నాయకులు చల్లా సోమేశ్వరరావు,తిరుమాని శ్రీను,గొల్ల ఏడుకొండల శ్రీనివాసు,గూడూరి నాగరాజు శలా వీరభద్రుడు బొప్పే శంకర మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయంగా ఆత్రేయపురం ఎంపీపీ చివరి సర్వసభ్య సమావేశం

**పదవీకాలం ముగింపు నేపథ్యంలో ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం.**



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**
ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ చివరి సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీపీ కుండా అన్నపూర్ణ అధ్యక్షతన ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి, వివిధ శాఖల పనితీరు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించారు. ఈ నెల 24తో ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో ఎంపీడీవో పి.వి.ఆర్.కె. రాజు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి. రామస్వరూప్ ఆధ్వర్యంలో ఎంపీపీ, ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కుండా అన్నపూర్ణ మాట్లాడుతూ, తన పదవీకాలంలో మండల అభివృద్ధికి చేపట్టిన వివిధ కార్యక్రమాలు, పూర్తిచేసిన అభివృద్ధి పనులను వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు అందించిన సహకారం వల్లే అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతమయ్యాయని పేర్కొంటూ, అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. చివరి సర్వసభ్య సమావేశం భావోద్వేగ వాతావరణంలో సాగింది.

సభ్యులు తమ పదవీకాలంలో ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకుంటూ పరస్పరం అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పెన్మెత్స బంగార్రాజు, జెడ్పీటీసీ సభ్యురాలు నిచ్చెనకోళ్ల రాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పల్లి మంగాదేవి, ఎంపీటీసీ సభ్యులు సరెళ్ల ధనలక్ష్మి, చిలువూరి నాగరామ సత్యనారాయణ రాజు, చిర్రా రత్నకుమారి, చల్లపూడి కుమారి, తూము రామకృష్ణ, చక్రధర కాశీ విశ్వనాథం, మెర్ల వీరబాబు, పాలా చిన వెంకటరమణ, కొవ్విలి లక్ష్మి, బందెల రాజేశ్వరి, కేతా వరలక్ష్మి, మట్టా లక్ష్మి, ఎపుగంటి వీరరాఘవులు, పల్లికొండ మాచరమ్మ, వేముల వెంకన్నబాబు, కో-ఆప్షన్ సభ్యులు పల్నాటి సామ్యుల్, రెడ్డి జయపాల్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ద్రాక్షారామంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం స్వాధీనంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.

- వైయస్సార్సీపి ఇన్‌చార్జ్ సూర్యప్రకాష్ డిమాండ్.
- జీవో వేరు ప్రొసీడింగ్ వేరు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.
- వాస్తవాలనుకు ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి





**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.**
ద్రాక్షారామంలో దక్షిణ కాశీగా విరాధిల్లుతున్న శ్రీ మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకున్న విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని రామచంద్రపురం నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన రామచంద్రపురం పట్టణంలో గల పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సూర్యప్రకాష్ మాట్లాడుతూ ఇటీవల రెండు పర్యాయాలు మంత్రి వాసంశెట్టి శుభాష్ విడుదల చేసిన వీడియోలు నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. అసలు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి ఎంత ఆదాయం ఉంది, ఇప్పటివరకు ఆలయ నిర్వహణ ఎలా కొనసాగింది, అనే పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాలని కోరారు. 2022లోనే అప్పటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఈ ఆలయానికి సంబంధించి దేవాదాయ శాఖకు అప్పగించే ప్రక్రియకు సంబంధించిన ప్రొసీడింగ్ మాత్రమే జారీ అయిందని తెలిపారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ చెపుతున్నట్లుగా ఇది జీవో కాదని, సంబంధిత దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం ద్వారా జారీ చేసిన ప్రొసీడింగ్ అని స్పష్టం చేశారు. అలాగే, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో సుమారు 65 దేవాలయాలకు సంబంధించి 2022లో ధూప దీప నైవేద్య పథకానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ మాత్రమే జారీ అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఆదాయం లేని లేదా తక్కువ ఆదాయం ఉన్న చిన్న దేవాలయాల్లో నిత్య పూజలు కొనసాగించేందుకు ఈ పథకం ఉద్దేశించబడిందని వివరించారు. జిఓకి ,ప్రొసీడింగ్ కి తేడా తెలియకుండా మంత్రి సుభాష్ నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఈసందర్భంగా ఆయన ఎద్దేవా చేశారు
ధూప దీప నైవేద్య పథకం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2007లో దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ప్రారంభమైందని, అనంతరం పలు ప్రభుత్వాల కాలంలో కొనసాగుతూ వచ్చిందని తెలిపారు. 2024లో అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని నెలకు 5, వేల రూపాయల నుంచి 10. వేల రూపాయలకు పెంచారని సూర్య ప్రకాష్ తెలిపారు. ఆలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకునే పరిపాలనా ప్రక్రియ ఒక అంశం కాగా, ధూప దీప నైవేద్య పథకం మరో అంశమని సూర్యప్రకాష్ స్పష్టం చేశారు. ఈ రెండు అంశాలను కలిపి ప్రజల్లో అపోహలు కలిగించే విధంగా ప్రచారం చేయడం సరికాదని అన్నారు. 2022లో జారీ చేసిన ప్రొసీడింగ్, ఆలయ ఆదాయం, ఆలయ నిర్వహణకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజల ముందుంచాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆలయాల విషయంలో భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని, వాస్తవాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని సూర్యప్రకాష్ కోరారు. వైఎస్ఆర్సిపి యువ నాయకులు పెమ్మిరెడ్డి మురళి ,తెలగాని సూర్య ప్రకాష్ తదితరులు ఈ ఆలయం విషయంలో జరుగుతున్న పరిణామాలుపై తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# అవగాహనతో అగ్ని ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చు

**అగ్ని మాపకశాక అధికారి వెంకటరెడ్డి**




**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**
అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండటం ద్వారా ప్రమాద తీవ్రతను, ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించవచ్చని రామచంద్రపురం అగ్నిమాపక శాఖ అధికారి కె. వెంకటరెడ్డి తెలిపారు. ఈమేరకు సోమవారం స్థానిక భాష్యం పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ, ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి విద్యార్థులకు అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఆందోళనకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గ్యాస్ సిలిండర్‌కు మంటలు అంటుకున్న సందర్భంలో వాటిని ఎలా అదుపు చేయాలో ఆయన ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించారు. అనంతరం విద్యార్థులతో ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌ను ఉపయోగించి మంటలను ఎలా అదుపు చేయాలో ప్రాక్టికల్‌గా చేయించారు. అగ్నిమాపక శాఖ కానిస్టేబుల్ ఐ.వి. సుబ్రహ్మణ్యం విద్యార్థులకు ప్రాథమిక రక్షణ చర్యలు, రెస్క్యూ పద్ధతులపై అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగినప్పుడు తమను తాము సురక్షితంగా కాపాడుకోవడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో ఇతరులను ఎలా సురక్షితంగా బయటకు తీసుకురావాలి, రెస్క్యూ బృందంగా ఎలా పనిచేయాలి అనే అంశాలను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పి. భాస్కర రావు అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ముందస్తు జాగ్రత్తలు, సరైన సమయంలో తీసుకునే చర్యల ద్వారా ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు. ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌ను ఎలా ఉపయోగించాలి, మంటలను ఎలా అదుపు చేయాలి అనే విషయాలను ఆసక్తిగా తెలుసుకున్నారు.

పలువురు విద్యార్థులు స్వయంగా ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌ను ఉపయోగించి ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు , సిబ్బంది పాల్గొన్నారు. అగ్ని ప్రమాదాల సమయంలో అప్రమత్తంగా వ్యవహరించడం, భద్రతా చర్యలను పాటించడం వంటి అంశాలపై విద్యార్థుల్లో ఈ కార్యక్రమం ద్వారా మంచి అవగాహన ఏర్పడింది.

## శ్రీ విజేత హైస్కూల్‌లో ఘనంగా గురజాడ జయంతి



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**
శ్రీ విజేత హైస్కూల్‌లో సోమవారం ప్రముఖ కవి గురజాడ వెంకట అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల డైరెక్టర్ డా. జె.వి. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ తెలుగు భాష ద్వారా సామాజిక దురాచారాలపై ఎలుగెత్తి, సమాజానికి దిశానిర్దేశం చేసిన గొప్ప కవి గురజాడ వెంకట అప్పారావు అని అన్నారు. ఆయన రచనలు సమాజంలో మార్పు కోసం ప్రజలను చైతన్యపరిచాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణ, విజయ్, సలోమి, తేజస్వి, గంగారత్నం, సాయి లత, రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గృహాల పట్టాల పంపిణీతో రుద్రంకోటలో సందడి వాతావరణం.

**సొంతింటి కల నెరవేరింది అన్న సంతోషంలో నిర్వాసిత ప్రజలు.**



**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు.**
పోలవరం ప్రాజెక్టు కారణంగా ముంపునకు గురి అగు గ్రామాలలో ఒకటైన రుద్రం కోట నిర్వాసితులకు సోమవారం రెవిన్యూ అధికారులు, కూటమి నాయకులు పునరావాస గృహాలకు సంబంధించిన పట్టాల పంపిణీని ప్రారంభించారు. రుద్రమకోట గ్రామ ప్రజలకు జంగారెడ్డిగూడెం మండలం చల్లవారిగూడెం లో ఆర్ అండ్ ఆర్ కాలనీ లకు సంబంధించిన ఇళ్ళ పట్టాలను రెవిన్యూ అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు రుద్రమకోట సచివాలయంలో పంపిణి చేశారు. పట్టాలు అందుకుంటున్న ప్రజలు తమకు ఎంతో సంతృప్తిగా ఉందని సొంత ఇంటి కల నెరవేరబోతుందన్న హర్షాలను వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ మండల అధ్యక్షులు అమరవరపు అశోక్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్, బీజేపీ ప్రధాన కార్యదర్శి సారె బాబ్జి ఆధ్వర్యంలో పట్టాల పంపిణి కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో నాయకులు బాబ్జి, అమరవరపు వెంకన్న, సుభాష్ చంద్రబోస్, టీడీపీ ఉపాధ్యక్షులు కురిమెళ్ల, కృష్ణ,కోటిపల్లి ముత్యాలరావు, చిట్టీపోతుల పోషిబాబు, సంతోష్, సలీమ్, జనసేన నాయకులు బద్దుల శివరామ్, సాయి, వంశీ, చంటి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి పారవశ్యంలో వినాయకుడి శోభాయాత్ర

**-భాజాభజంత్రీలు, మేళతాళాలు, డీజే విన్యాసాలతో సందడి.**



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**
వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా గత కొన్ని రోజులుగా భక్తుల విశేష పూజలు, అర్చనలు అందుకున్న శ్రీ విఘ్నేశ్వరస్వామి సోమవారం ఘనంగా నిమజ్జనానికి తరలివెళ్లారు. రావులపాలెం మార్కెట్ రోడ్డులో మేదర సంఘం యువకులు ఏర్పాటు చేసిన వినాయక మండపం నుంచి స్వామివారి శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భాజాభజంత్రీలు, మేళతాళాలు, డీజే విన్యాసాల నడుమ భక్తులు "జై గణేశ్" నినాదాలతో ఉత్సాహంగా శోభాయాత్రలో పాల్గొన్నారు. మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చి వీడ్కోలు పలికారు. ప్రధాన వీధుల గుండా సాగిన శోభాయాత్రతో రావులపాలెం పట్టణమంతా భక్తిమయ వాతావరణంలో మునిగిపోయింది. అనంతరం ప్రత్యేక వాహనంలో విఘ్నేశ్వరుడిని నిమజ్జన స్థలానికి తరలించి వేదమంత్రాల నడుమ భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేదర సంఘం సభ్యులు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిత్యాన్నదానం ట్రస్ట్ కు ఆలయ చైర్మన్ మీసాల రామచంద్ర రావుకి రూ. 1,01,116/-లు విరాళం అందజేత



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**
పాలకొల్లు పట్టణములో వేంచేసి ఉన్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సోమవారం పాలకొల్లు కటిక వెంకటేశ్వరరావు కుమారుడు కటికి రాఘవ నాయుడు పుట్టినరోజు సందర్భంగా శ్రీ స్వామివారి నిత్యాన్నదానం ట్రస్ట్ కు ఆలయ చైర్మన్ మీసాల రామచంద్ర రావు కి రూ. 1,01,116/-లు (చెక్ రూపేణా) అందజేసి నారు. వారిని శాలువాతో సత్కరించి ప్రసాద ములు అందజేసినారు. వీరిని ఆలయ ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ ఆశీర్వచ నం చేసి స్వామివారి అమ్మవార్ల కరుణాక టాక్షములు ఉండాలని దీవించినారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మీసాల రామచంద్రరావు, పినిశెట్టి శ్రీనివాసు ధర్మకర్త, ఆలయ సూపరింటెండెంట్ పి.వాసు, మరి యు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబు దృష్టంతా రైతుల సంక్షేమంపైనే...

- వైసీపీది వక్రబుద్ధి రాజకీయం.
- రైతు సమస్యల పరిష్కారమే కూటమి లక్ష్యం
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**
ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో సాగునీటి ఇబ్బందులు ఏర్పడుతున్న వేళ ప్రతి సమస్యను చంద్రబాబు నాయుడిపై నెట్టివేయడం వైసీపీ నేతల వక్రబుద్ధికి నిదర్శనమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘాటుగా విమర్శించారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడూ దూరదృష్టితో పాలన చేస్తారని, జగన్ మోహన్ రెడ్డి మాత్రం ప్రతి అంశాన్నీ రాజకీయ కోణంలో చూసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రావులపాలెంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**చంద్రబాబు ముందుచూపే నేడు రైతులకు అండ**

పట్టిసీమ, పురుషోత్తపట్నం, వెలిగొండ వంటి సాగునీటి ప్రాజెక్టులు చంద్రబాబు ముందుచూపుతోనే నిర్మించబడ్డాయని, నేడు అవే రైతులకు, ప్రజలకు రక్షణ కవచంగా నిలుస్తు న్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కరువు పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసి, ప్రభావిత మండలాలను గుర్తించి రైతులకు భరోసా కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.

**యూరియా కొరతపై ప్రతిపక్షాల ప్రచారం అవాస్తవం**

రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. రైతులు అవసరానికి అనుగుణంగా ఎరువులు వినియోగించేలా ప్రభుత్వం సూచనలు చేస్తోందని, ఎక్కడైనా సరఫరా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు అధికారులను అప్రమత్తం చేశామని చెప్పారు.

**కాలువలకు మళ్లీ జీవం**

గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో దెబ్బతిన్న కాలువల వ్యవస్థను కూటమి ప్రభుత్వం పునరుద్ధరిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఉచ్చిలి, వసంతవాడ, పేరవరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలతో పాటు కాలువల మరమ్మతులు వేగంగా జరుగుతున్నాయని, అమలాపురం పరిధిలో నిర్లక్ష్యం వహించిన అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు కూడా తీసుకున్నామని వెల్లడించారు.

**భూ రికార్డుల సవరణకు ప్రాధాన్యం**

గతంలో ఏర్పడిన భూ రికార్డుల సమస్యలను పరిష్కరించేందుకు రీసర్వే, రెవెన్యూ రికార్డుల సవరణ చేపడుతున్నామని చెప్పారు. క్యూఆర్ కోడ్, రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌బుక్స్‌ను అందజేస్తూ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

**ధాన్యం చెల్లింపుల్లో వేగం**

రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే చెల్లింపులు జరిగేలా వ్యవస్థను బలోపేతం చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో నెలల తరబడి రైతులు ఎదురుచూసే పరిస్థితులు ఉండేవని, ఇప్పుడు సమయానుకూలంగా చెల్లింపులు అందుతున్నాయని చెప్పారు.

**ఇసుకలో పారదర్శక విధానం**

ఇసుక సరఫరాలో పారదర్శక విధానాన్ని అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వంలో అధిక ధరలు చెల్లించాల్సిన పరిస్థితులు ఉండేవని ఆరోపించారు. ప్రస్తుతం రవాణా, జీఎస్టీ వంటి చట్టబద్ధ ఖర్చులు మినహా ప్రజలకు అందుబాటులో ఇసుక లభించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

**ధరల నియంత్రణకు చర్యలు**



ఎల్‌నినో, అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో కొన్ని నిత్యావసర వస్తువుల ధరల్లో మార్పులు వచ్చినా, బియ్యం, ఉల్లిపాయల వంటి వస్తువులను అందుబాటు ధరల్లో ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

**ఎంఆర్పీ మించి మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు**

ఎంఆర్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**గంజాయి, అక్రమాలపై ఉక్కుపాదం**

గంజాయి, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

**వాడపల్లి ఆలయానికి మరిన్ని సౌకర్యాలు**

వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యాల విస్తరణతో పాటు అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

**నాలుగు మండలాల్లో అభివృద్ధి పరుగులు**

కొత్తపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో రోడ్లు, సాగునీరు, రవాణా, దేవస్థానాల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. బౌద్ధం లిఫ్ట్ ఇరిగేషన్, రావులపాలెం--వాడపల్లి రహదారి, సర్వీస్ రోడ్లు వంటి కీలక పనులు ప్రాధాన్యంతో సాగుతున్నాయని వివరించారు.

**వైసీపీకి బండారు సవాల్**

"రాజకీయ విమర్శలతో కాలక్షేపం చేయకుండా ప్రజలకు ఉపయోగపడే సూచనలు చేయండి. నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కండి" అంటూ వైసీపీ నేతలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సవాల్ విసిరారు. గత ఐదేళ్ల పాలన, ప్రస్తుత ప్రభుత్వ పనితీరును ప్రజలే పోల్చి చూస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు, సీనియర్ టీడీపీ నాయకులు గుత్తుల పట్టాభిరామారావు, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్, మేడపాటి కాసురెడ్డి, ఐటీడీపీ అధ్యక్షుడు కునుమె సురేష్, రావులపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు కొవ్వూరు అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 22 సెప్టెంబరు 2026

# ఉరవకొండలో వైసీపీ ఎన్నికలకు సన్నద్ధం..కరువు పరిస్థితులపై పోరాడేందుకు దిశానిర్దేశం...

## ఉరవకొండ సమన్వయకర్త వై విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐడీ కార్డులు పంపిణీ

## ముఖ్య అతిథిగా హాజరైన ఉరవకొండ అబ్జర్వర్ మడకశిర గోవర్ధన్ రెడ్డి, రాయలసీమ ఫోరం కన్వీనర్ రమణ

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని వైసీపీ సమన్వయకర్త వై. విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై గల మెత్తారు. ఐడి కార్డులు పంపిణీ గురించి సమావేశం వై. విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్రెడ్డి హయాంలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయి అని అన్నారు. ఐదేళ్ల పాలనలో సంక్షేమ పథకాల ద్వారా రూ.2.80 లక్షల కోట్లనే నేరుగా ప్రజలకే అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్రెడ్డిది అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ దౌర్జన్యాలకు ఎవరూ భయపడొద్దు అన్నారు. వైసీపీ హయాంలో 65 లక్షల మందికి పింఛన్ అందేది. రెండేళ్లలో మూడున్నర లక్షల మందికి కోత పెట్టారు. ఎన్నికలు వస్తున్నాయని ఇప్పుడు కొత్త పింఛన్లు అంటున్నారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మన నియోజకవర్గంలో మెజార్టీ స్థానాలు గెలిచాం. త్వరలో జరిగే ఎన్నికల్లోనూ వైసీపీ సత్తా ఏంటో చూపుదాం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం. ఈ రోజు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం. రానున్న మన ప్రభుత్వంలో కార్యకర్తలకి పెద్దపీట వేస్తాం. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన






గురించి ప్రజలకు తెలియజేయండి. ఇంటింటికీ వెళ్లి వైఎస్ జగన్ హయాంలో జరిగిన మంచిని గుర్తు చేయండి. అధికార పార్టీ నేతలకు ప్రజా సంక్షేమం పట్టలేదు. మట్టి, ఇసుకను దోచుకుంటున్నారు. గ్రామగ్రామాన మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. తుంగభద్ర డ్యాంలో 83 టీఎంసీలు ఉన్నా మనకు నీళ్లు రావడం లేదు. శ్రీశైలంలోనూ అదే పరిస్థితి. 109 టీఎంసీలు ఉన్నా నీటిని తీసుకురాలేకపోతున్నారు. ఎన్నడూ లేని విధంగా హంద్రీనీవా ద్వారా 52 టీఎంసీలు తెచ్చామని ప్రచారం చేసుకుంటున్నారు. వచ్చిన నీళ్లన్నీ ఎక్కడికెళ్లాయి? ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలు అధికార కూటమికి చెందిన వాళ్లే. రైతుల కష్టాలు తెలిసిన వాళ్లు ఎమ్మెల్యేలుగా ఉన్నా ఈ రోజు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు. అసలు రైతుల గురించి ఆలోచించే తీరికే ప్రజాప్రతినిధులకు లేదు. ఈ రోజు ఏ నియోజకవర్గంకు వెళ్లినా పంటలు ఎండిపోయిన పరిస్థితి మనం చూస్తున్నాం. కూటమి ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి బుద్ధి చెప్పే టైం వచ్చింది. మనం అధికారం కోల్పోయినా రైతుల కోసం, ప్రజల కోసం పోరాటాలు చేస్తున్నాం. రానున్న స్థానిక ఎన్నికల్లో మీ అభ్యర్థులను మీరే సెలెక్ట్ చేసుకుని, వాళ్ళని.. సెలెక్ట్-ఎలెక్ట్ అంతా మీరే చేసుకోండి. రానున్న స్థానిక ఎన్నికల్లో మన పార్టీ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను ప్రతి ఒక్కరినీ గెలిపించుకోవాలి.

ఇప్పుడున్న కార్యకర్తలే రేపటి నాయకులు. అందరూ కలిసి ఒకరికొకరు అండగా నిలిస్తూ కూటమి అరాచకాలు ఎదుర్కొందాం. జిల్లా పరిషత్ మొదలు మండల, మున్సిపల్, గ్రామ పంచాయితీలు అన్నింటిలో మన పార్టీ జెండా ఎగరవేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా ప్రతి ఒక్కరూ పని చేయండి. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం. మీ కష్టానికి ఫలితం తప్పక ఉంటుంది. కూటమి కుట్రలకు ఏ ఒక్కరూ భయపడకుండా ఎన్నికల్లో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. మనమంతా ఐక్యమత్యంగా ఉంటే ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు. పార్టీ ఎవరిని పోటీలో నిలిపితే వాళ్ళ గెలుపు కోసం అందరూ పనిచేద్దాం. అలాగే ప్రతి మండల కేంద్రంలోనూ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి స్థానిక సంస్థలపై దినార్షాన్ని ధ్యాసం చేసి మన పార్టీ కమిటీలకు వచ్చిన ఐడి కార్డులు కూడా పంపిణీ చేయండి అని ఆయన తెలియజేశారు. అలాగే ఈనెల 28వ తేదీన రైతులు సమస్యలపై ధర్నా ఉంటుంది. అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాళ్ల ప్రతాప్ కుటుంబాన్ని పరామర్శించిన డా సాకే శైలజనాథ్



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండలం పరిధి లోలూరు గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా బ్యాళ్ల నాగలింగా రేణుకమ్మ ల,కుమారుడు బ్యాళ్ల ప్రతాప్ వినాయక మండపం లోనీ విద్యుత్ తీగల షాక్ వలన మృతి చెందడం జరిగినది. విషయం తెలుసుకున్న నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని నింపారు. ఆ కుటుంబాన్ని పరామర్శించి వారిలో బండి లలితా కళ్యాణి, వేణుగోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,మహబూబ్ శుభాన్, బండి శ్రీనివాసులు, పట్నం పనింద్ర, మంత్రి ఆంజనేయులు తదితరులు ఉన్నారు

# వర్షాభావంతో నష్టపోయిన రైతుల వివరాలు త్వరగా సిద్ధం చేయాలి

## -బీజేపీ నాయకులు తాసిల్దార్‌కి వినతిపత్రం



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండలంలో తగిన వర్షపాతం లేకపోవడంతో రైతులు ఇబ్బందులు,ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వర్షాభావం కారణంగా పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి వారి వివరాలతో కూడిన జాబితాను త్వరితగతిన సిద్ధం చేయాలని బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు.మండలం లోని వివిధ గ్రామాల్లో వర్షాభావ పరిస్థితులను పరిశీలించి, పంట నష్టపోయిన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి, పంట నష్టపరిహారానికి అర్హులైన రైతుల జాబితాను వీలైనంత త్వరగా సిద్ధం చేయాలని వినతిపత్రంలో కోరారు. అలాగే సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని నష్ట వివరాలను ప్రభుత్వానికి నివేదించి, అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందాల్సిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ మీడియా ప్యానల్ సభ్యులు వెంకటేశ్వర రెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షులు తోట సూర్యప్రకాశ్ రెడ్డి, బీజేపీ స్టేట్ మీడియా ఇన్‌చార్జ్ పి. రామాంజనేయ ప్రసాద్, బీజేపీ సింగనమల మండల అధ్యక్షుడు బొమ్మన ఓబిరెడ్డి, కిషన్ మోర్చా అధ్యక్షులు కప్పడం దామోదర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా జెసీ సి.విష్ణు చరణ్



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురము

అనంతపురము జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ కవి, రచయిత, సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. మలోల తదితర అధికారులతో కలిసి సోమవారం పాల్గొని గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గురజాడ అప్పారావు తెలుగు సాహిత్యానికి, సమాజ సంస్కరణకు అందించిన విశిష్ట సేవలను వారు స్మరించుకున్నారు. జేసి మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలు, సామాజిక దురాచారాలను తన రచనల ద్వారా ఎత్తిచూపి ప్రజల్లో చైతన్యం కల్పించిన గురజాడ అప్పారావు సాహితీ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.తెలుగు భాషను ప్రజలకు మరింత చేరువ చేస్తూ వ్యవహారిక భాషకు ప్రాధాన్యత కల్పించడంలో గురజాడ అప్పారావు కృషి విశేషమైనదని తెలిపారు. ఆయన రచనలు నేటికీ సమాజానికి స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి రమణ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ అలెగ్జాండర్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, రియాజ్, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కరువులోనూ గణపతికి నీరందించిన రైతు...!

## -రైతు సేవకు చౌళూరు గ్రామస్తుల అభినందనలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కరువు కాటుతో చెరువులు, కుంటలు ఎండిపోయాయి. పంటలకు నీరందక రైతులు అల్లాడుతున్నారు. చివరకు ఆదివారం గణపతి నిమజ్జనానికి కూడా నీరు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ దుస్థితిలో చౌళూరు గ్రామానికి చెందిన రైతు అగ్రంపల్లి రామకృష్ణప్ప మానవత్వంతో స్పందించారు. తన సొంత బావిలోకి బోరు బావి ద్వారా నీటిని వదిలి, ఆ నీటిని గణపతి నిమజ్జనానికి అందించి సహకరించారు. వర్షాలు లేక చౌళూరు గ్రామ పరిధిలోని చెరువులు, కుంటలు నీరు లేక వెలవెలబోతున్నాయి. దీంతో వినాయక విగ్రహాల నిమజ్జనానికి నీటి వనరు లేక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న రామకృష్ణప్ప తన బోరుబావి నుంచి సొంత బావిలోకి నీటిని వదిలి నిమజ్జనానికి అవసరమైన నీటిని అందుబాటులోకి తీసుకొచ్చారు. దీంతో ఆదివారం వినాయక నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగింది. కరువు సమయంలో ప్రతి చుక్క నీరు విలువైనదే అయినా.. గ్రామస్తుల ఇబ్బందిని అర్థం చేసుకుని నిమజ్జనానికి తన నీటిని అందించిన రామకృష్ణప్ప సేవ అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. కష్టకాలంలో అండగా నిలిచిన రైతుకు చౌలూరు గ్రామ ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# కరువు దీక్షలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జె. రాజారెడ్డి. సంఘీభావం తెలిపిన సిపిఎం మండల కార్యదర్శి ఎస్ ,సూరి, వైయస్ఆర్సీపీ మండల కన్వీనర్ పొన్నపాటి మహేశ్వర్ రెడ్డి

ప్రజాభూమి, పుట్లూరు.

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జె, రాజా రెడ్డి పుట్లూరు మండల కేంద్రంలో జరుగుతున్న కరువు దీక్షలు ప్రారంభించడం జరిగినది, కరువు దీక్షలకి పుట్లూరు మండల కార్యదర్శి డి పెద్దయ్య అధ్యక్షత వహించిగా, కరువు దీక్షలకు సంఘీభావంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మహేశ్వరి రెడ్డి పాల్గొనడం జరిగింది, అలాగే సిపిఎం మండల కార్యదర్శి ూ, సూరి పాల్గొనడం జరిగింది. కరువు దీక్షలో పాల్గొని కరువు దీక్షలు ఉద్దేశించి జిల్లా సహాయ కార్యదర్శి జె, రాజారెడ్డి మాట్లాడుతూ అరకొర వర్షానికి పంటలు సాగుచేసిన రైతులు రైతు కుటుంబాలు పంటలు పండక రోడ్డున పడడంజరిగినది. ప్రత్యామ్నాయంగా రైతులను ఆదుకోవాలి అదేవిదంగా విత్తన సౌకర్యం, రైతులకు పంట నష్టపరిహారం ఖర్చులు ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని కోరుచున్నాము. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపద సృష్టిస్తానని చెప్పి, రైతులకి కార్మికులకి డ్వాక్రా మహిళలకు సంపద సృష్టించి ఏమిచ్చారు. ఇదే కాకుండా రాజధాని డెవలప్ అయిన మాత్రాన పల్లెలు అభివృద్ధి చెందినట్లు కాదు. అనంతపురం జిల్లా పుట్లూరు మండలం లో వందలాది ఎకరాలలో వ్యవసాయం సాగు ఉంది. అందులో దానిమ్మ,చీని, అరటి ఇతర




పంటలు సాగు చేస్తున్నారు. ఇక్కడ రైతులు నీరు లేక టాంకర్ల ద్వారా తోలుతున్నారు, కొన్నిచోట్ల బిందెలతో పోస్తున్నారు ఇది మరీ దారుణస్థితి. సమస్యలు ఉన్న ప్రభుత్వానికి మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు కళ్ళు మూసుకొని ఉందా అని అడుగుతున్నాం. పాడిపశువులు మేతలేక కన్నీరు పెట్టుకుంటున్నారు. తాడిపత్రి, ప్రాంతాల నుండి అనంతపురం పశువుల సంతకి 90 వేలు చేసే పశువులు కేవలం30000 కి అమ్ముతున్నామని బాధపడడం జరిగింది. కరువు వచ్చాక బడి పిల్లల ఫీజులు మరియు నిత్యవసర వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోతున్నాయి. దేశంలో జై సాల్మీర్ తర్వాత అనంతపురం జిల్లా రెండవ స్థానంలో కరువు ప్రాంతంగా ఉంది. అదేవిధంగా ఉపాధి కూలీల పట్ల నిర్లక్ష్యత ప్రభుత్వం వహిస్తుంది. అందువలన అనంతరం జిల్లాను జాతీయ కరువు విపత్తుల ప్రాంతంగా ప్రకటించాలని కోరుతున్నాము. కరువు జాతీయ విపత్తుగా ప్రకటించాలి, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనంత పురం జిల్లా ను ఆదుకోవాలి, కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలి, గ్రామీణ ప్రాంతాల్లో అవసరం ఉన్న ప్రతి గ్రామం లోనూ మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలి, పశువుల పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి, కరువు ప్రాంత రైతులకు అన్ని రకాల బ్యాంకు రుణాలు రద్దు చేయాలి, గ్రామీణ ప్రాంతాలలో అవసరం ఉన్న ప్రతి గ్రామంలో కూలీలకు ఎలాంటి షరత్తులు లేకుండా ఉపాధి హామీ పనులు కల్పించాలి వలసలు ఆపాలి, గ్రామీణ ప్రాంతాల్లో చిన్న సన్నకారు రైతులకు కరువు పింఛన్ ఇవ్వాలి, పంట నష్టపరిహారం ఇవ్వడంతోపాటు పంటల బీమా అమలు చేయాలి, అన్ని చెరువులకు నీళ్లు ఇవ్వాలి డిమాండ్ చేయడం జరిగినది. అదేవిధంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మహే శ్వర్ రెడ్డి మాట్లాడుతూ జగన్ గారి ప్రభుత్వంలో రైతుల పంట ఇన్సూరెన్స్ లు ప్రభుత్వం కట్టింది. పంట నష్టం జరిగిన ప్రతి రైతుకి జగన్ గారి ప్రభుత్వం ఆదుకుంది. రైతులు ఇన్సూరెన్స్ కడుతున్న ఈ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదు. జగన్ గారు వైస్సార్ ప్రభుత్వంలో లక్షలు అప్పు చేసారని నేటి ప్రభుత్వం విమర్శలు చేయడం జరిగింది. ఆయన ఐదు సంవత్సరాల పరిపాలనలో కరోనా కష్టకాలంతో కలిపి చేసిన అప్పులు నేటి ప్రభుత్వం రెండు సంవత్సరాలలోనే చేసింది. సంపద సృష్టించడం అంటే ఇది ఏనా చంద్రబాబు అని విమర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బాలు, సిపిఎం, మండల నాయకులు, వైయస్సార్ సిపి మండల నాయకులు,డి హెచ్ పి ఎస్ మండల కార్యదర్శి రాఘవేంద్ర, రాజు, డ్రైవర్ ఓబులేసు, సుబ్బు,నడిపి నారాయణ, దేవరాజు, దావీద్, నారాయణ, బాలరాముడు, బాల కొండయ్య,బాలరంగప్ప, ఓబుళపతి, తదితరులు పాల్గొన్నారు.

# నార్పల సొసైటీలో నిధుల దారిమళ్లింపుపై ఆరోపణలు

## రూ.30 లక్షల వరకు అవకతవకలు జరిగినట్లు ప్రచారం..

## సొసైటీకి అధికారుల నోటీసులు




ప్రజాభూమినార్పల

మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం (ఎఫ్ఎస్‌సీఎస్)లో నిధుల దారిమళ్లింపుపై ఆరోపణలు వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది. రైతుల పంట రుణాలు, ఎరువుల పంపిణీ, ఇతర అవసరాల కోసం వినియోగించాల్సిన సంఘం నిధుల్లో సుమారు రూ.28 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఆర్థిక అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2013 తర్వాత సొసైటీకి ఎన్నికలు జరగకపోవడంతో పలు దశల్లో త్రిసభ్య కమిటీల ఆధ్వర్యంలో నిర్వహణ కొనసాగింది. ఏడాది క్రితం నియమితులైన నాన్-ఆఫీషియల్ చైర్మన్ మహేష్ నాయుడు, సొసైటీ సీఈవోపై నిధుల లావాదేవీలకు సంబంధించి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ ఆరోపణలు విచారణలో తేలాల్సి ఉంది. ఇటీవల సొసైటీకి సంబంధించిన ఆన్‌లైన్ ఆర్థిక లావాదేవీలను అధికారులు పరిశీలించగా కొన్ని అనుమానాస్పద లావాదేవీలు గుర్తించినట్లు సమాచారం. దీంతో సొసైటీకి అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. దారిమళ్లినట్లు గుర్తించిన నిధులను తిరిగి సంఘం ఖాతాలో జమ చేయాలని ఆదేశించినట్లు సమాచారం.

విచారణపై ఆసక్తి- నిధుల వ్యవహారంలో వాస్తవంగా ఎంత మొత్తం లావాదేవీలు జరిగాయి? నిధులు ఏ అవసరాలకు మళ్లాయి? ఈ వ్యవహారంలో ఎవరి పాత్ర ఎంతవరకు ఉంది? అనే అంశాలపై పూర్తి స్థాయి విచారణ జరగాల్సి ఉంది. అధికారుల తుది నివేదిక వెలువడితేనే వాస్తవాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది. మరోవైపు జిల్లాలోని ఇతర రైతు సేవా సహకార సంఘాల్లోనూ ఆర్థిక లావాదేవీలను పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. నార్పల సొసైటీ వ్యవహారంపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని వారు కోరుతున్నారు.

# శ్రీ సత్య సాయి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

## -విన్నవించిన సిపిఐ నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

శ్రీ సత్యసాయి జిల్లా లోని 32 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ నాయకులు ఈ మేరకు రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిల్లా లోని 32 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి కరువు నివారణ చర్యలను జిల్లాలో చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎలినో ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు పంటలు ఎండిపోయి, పంటలే వేయకుండా విత్తనం వేయడానికి వర్షం రాక నష్టపోయారని నష్టం పోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.25 వేల పరిహారం చెల్లించాలని కోరారు. అలాగే పాడి రైతులు పశుగ్రాసం, నీరు లేక పశువులు అమ్ముకుం టున్నారని వెంటనే ప్రభుత్వం గడ్డి కేంద్రాలు ఏర్పాటు చేసి పశుగ్రాసాన్ని రైతులకు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ ఎలినో ప్రభావంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టపోయిందని, జిల్లాలో వలసలు పెరిగాయని వలసలు నివారణ చర్యలు చేపట్టాలని, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాలకు వలసలు పోతున్న వ్యవసాయ కూలీలుకు ఉపాధి హామీ ద్వారా పని కల్పించి రోజు కూలీ రూ.700 ఇచ్చి వలసలు అరికట్టాలని డిమాండ్ చేశారు. రైతులు బ్యాంకులు నుండి తీసుకున్న అన్ని రకాల అప్పులును మాఫీ చేయాలని, విద్యార్థుల ఫీజులు మాఫీ చేయాలని, ఉపాధి లేని చేతి వృత్తుల వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, సీనియర్ నాయకులు బాబు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, రైతు సంఘం మండల అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, సిపిఐ కార్యవర్గ సభ్యులు నౌషాద్, సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రథమ ప్రాధాన్యం జిల్లా ఎస్పీ పి.జగదీష్

- ‘జిల్లా పోలీస్ పిజిఆర్ఎస్’లో 129 అర్జీల స్వీకరణ
- బాధితులకు చట్టపరిధిలో త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులకు ఆదేశం

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

ప్రజాసమస్యల పరిష్కారానికే పోలీసు యంత్రాంగం తొలిప్రాధాన్యం ఇస్తుందని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ‘పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెస్సల్ సిస్టం’ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం 129 అర్జీలు నమోదయ్యాయి. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదునూ చట్టపరిధిలో సమగ్రంగా విచారించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బాధితులకు వేగంగా, పారదర్శకంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కుటుంబ తగాదాలు, తదితర పిటీషన్లకు సంబంధించిన అర్జీలపై వెంటనే స్పందించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు అనంతపురం అర్బన్ డీఎస్పీ ఎం.చంద్రశేఖర్ పిటీషన్లు స్వీకరించారు. ఇస్కాన్ సంస్థ ద్వారా పిజిఆర్ఎస్ కు విచ్చేసిన పిటీషనర్లు, వారి సహాయకులకు ఉచితంగా భోజనం అందించారు.



# పులివెందుల కంచుకోట అంటారు, ప్రజలకు చేసింది శూన్యం - జనసేన భరత్ రెడ్డి

- రూ.290 కోట్లతో పులివెందులలో తాగునీటి ట్యాంకులు
- డిప్యూటీ సీఎం పవన్ ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్
-లింగాల మండలంలో కూటమి ప్రభుత్వ ఘనత
- చెరువులు నింపి, సాగునీరు అందించాం: భరత్ రెడ్డి

ప్రజాభూమి, లింగాల



వైసీపీ కంచుకోట అంటూ చెప్పుకునే పులివెందులలో గత ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యమని జనసేన నాయకులు భరత్ రెడ్డి విమర్శించారు. లింగాల మండలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్నపల్లె కుడి కాలువ ద్వారా లోపట్నూతల, రామట్లపల్లె చెరువులను నింపామన్నారు. కరువు పరిస్థితులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. గుణకనపల్లెలో నీటి కొరతను గుర్తించి కొత్త బోర్లు వేసి పంపింగ్ ద్వారా నీరు అందించామని, పెద్దకుడాల, చిన్నకుడాల, అంకాలమ్మగూడూరు తదితర ప్రతి గ్రామానికి ముందుచూపుతో సాగునీరు అందించామన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రూ.290 కోట్లతో పులివెందుల నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తాగునీటి ట్యాంకులు నిర్మించి శుద్ధి చేసిన నీటిని పంపిణీ చేస్తున్నామని, త్వరలో పవన్ చేతుల మీదుగా జల్ జీవన్ మిషన్ పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుణగనపల్లెకు చెందిన అమర్నాథ్ యాదవ్ పై దాడి చేసి ఓటు వేయకుండా అడ్డుకున్నారని గుర్తుచేశారు. బీటెక్ రవి రౌడీ రాజకీయాలకు దూరంగా ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నారని కొనియాడారు. రానున్న మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, పంచాయతీ ఎన్నికల్లో కూటమిని ఆదరించాలని కోరారు.

# స్వర్గీయ రమేష్ చంద్రారెడ్డి వర్ధంతి - దివ్యాంగులకు చేయూత

ప్రజాభూమి, పులివెందుల



స్వర్గీయ బాపతి వెంకట రమేష్ చంద్రారెడ్డి 20వ వర్ధంతి సందర్భంగా దివ్యాంగులకు ఆర్థిక చేయూత అందించారు. పులివెందుల పాత బస్టాండ్ వెంకటేశ్వర స్వామి గుడి పక్కన ప్రముఖ టెంకాయల వ్యాపారి దివంగత బాపతి వెంకటరామిరెడ్డి కుమారుడు రమేష్ చంద్రారెడ్డి 20వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన మాతృమూర్తి నరసమ్మ దివ్యాంగుల టైలరింగ్ శిక్షణ కేంద్రానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డా. ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ, 1988లో జన్మించిన రమేష్ చంద్రారెడ్డి 2006 సెప్టెంబర్ 21న 18 ఏళ్ల చిన్న వయసులోనే మృతి చెందారని తెలిపారు. ఆయన స్మారకార్థం ప్రతి వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసిన స్ఫూర్తితో నరసమ్మ సహాయం అందించడం అభినందనీయమ న్నారుఅనంతరం రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి, దివ్యాంగులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.

# 83 కుటుంబాలకు సీఎం సహాయ నిధి భరోసా - రూ.40 లక్షల చెక్కుల పంపిణీ

బాధితులకు చెక్కులు అందజేసిన మారెడ్డి లతారెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలిచిందని జెడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో పులివెందుల నియోజకవర్గానికి చెందిన 83 మంది బాధితులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.40,16,350 విలువైన చెక్కులను ఆమె పంపిణీ చేశారు. వైద్య చికిత్సతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవిని కలిసి సమస్యలు చెప్పుకోగా, వారికి సహాయం మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తున్నామని లతారెడ్డి అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం చంద్రబాబు, బీటెక్ రవికి కృతజ్ఞతలు తెలిపారు.

# గురజాడ నవయుగ వైతాళికుడు

- ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



గురజాడ అప్పారావు అభ్యుదయ కవితా పితామహుడు, నవయుగ వైతాళికుడు అని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి కొనియాడారు. సోమవారం స్థానిక పట్టణంలో గురజాడ అప్పారావు 164వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ.. దేశమంటే మట్టికాదయ్.. దేశమంటే మనుషులోయ్ అంటూ సమాజానికి గొప్ప సందేశాన్ని అందించిన దేశభక్తుడు, సంఘసంస్కర్త గురజాడ అని అన్నారు. బాల్యవివాహాలు, కన్యాశుల్కం తదితర సామాజిక దురాచారాల నిర్మూలనకు తన సాహిత్యం, వాడుక భాషను ఆయుధంగా మలిచారని తెలిపారు. పుత్తడిబొమ్మ, పూర్ణమ్మ, ముత్యాల సరాలు, సుభద్ర, నీలగిరి కోటలు వంటి రచనలు గురజాడ ప్రతిభకు నిదర్శనమన్నారు. గురజాడ అడుగుజాడలు సమాజ ప్రగతికి మైలురాళ్లని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి సతీమణి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్రమణ్యం, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, బద్రీ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాసన పోటీల్లో ఆర్జీయూకేటీ -ఆర్కే వ్యాలీ విద్యార్థుల ప్రతిభ

- 31 బంగారు, 10 వెండి, 3 కాంస్య పతకాలు సాధించిన విద్యార్థులు

ప్రజాభూమి, వేంపల్లె



కడప జిల్లా స్థాయి యోగాసన పోటీల్లో ఆర్జీయూకేటీ--ఆర్కే వ్యాలీ విద్యార్థులు ఘన విజయం సాధించారని డైరెక్టర్ విజయ ప్రకాష్ తెలిపారు. సెప్టెంబరు 19న కడప డీఎస్ఏ స్టేడియంలో నిర్వహించిన 7వ జిల్లా స్థాయి యోగాసన భారత్--కడప 2026 పోటీల్లో యోగా అండ్ వెల్‌నెస్ విభాగానికి చెందిన 41 మంది విద్యార్థులు, ముగ్గురు వాలంటీర్లు పాల్గొన్నారు. విద్యార్థులు 31 బంగారు, 10 వెండి, 3 కాంస్య పతకాలు సాధించడంతోపాటు 35 మంది రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. నిరంతర సాధన, క్రమశిక్షణ, అంకితభావం, నిపుణుల మార్గదర్శకత్వం విజయానికి దోహదపడ్డాయని డైరెక్టర్ తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను, యోగా అండ్ వెల్‌నెస్ విభాగం అధ్యాపకులను డైరెక్టర్ విజయ ప్రకాష్, ఏఓ రవి కుమార్, డీన్ డి. రమేష్, ఎఫ్ఓ జి. రమేష్ అభినందించారు.

# మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు

- ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన పరమశివుడు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని గుంతబజార్ సమీపంలోని పురాతన ప్రసిద్ధ శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు రుద్ర స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండి స్వామివారికి పంచామృతాభిషేకం, భస్మాభిషేకం, సహస్రనామ అష్టోత్తరం, బిల్వాభిషేకం, లింగాష్టకం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం మిట్టమల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజూ ఆలయంలో ధూప, దీప, నైవేద్యాలు ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. సోమవారం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# టిడిపి, వైసిపి దొందు దొందే

కాంగ్రెస్ పార్టీ పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



వైసిపి కూటమి ప్రభుత్వం దొందు దొందే అని కాంగ్రెస్ పార్టీ పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వ మీద పోరాటం చేయవలసిన ప్రతిపక్ష పార్టీ వైసిపి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి వ్యక్తిగత విమర్శలముకే పరిమితమైందన్నారు అలాగే అధికారంలోకి రెండు సంవత్సరాల అవుతున్న కూటమి ప్రభుత్వం కూడా ప్రజా సమస్యల పట్ల కాకుండా విమర్శలకే పరిమితం అయిందన్నారు పులివెందులలో డ్రైనేజీ సమస్య రోడ్ల మరమ్మతులు గాని పట్టించుకోవడంలేదని పులివెందుల అభివృద్ధిని గాలికి వదిలేసారన్నారు నిరుద్యోగ యువతకు పరిశ్రమలు తీసుకొచ్చి ఉపాధి కల్పించిన ఆలోచన ఇరు పార్టీలకు లేదన్నారు ఇప్పటికైనా ఇరు పార్టీలు వ్యక్తిగత విమర్శలు మాని ప్రజా సమస్యల పట్ల దృష్టి పెట్టాలని శ్రీనివాస్ రెడ్డి హితవు పలికారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి,పులివెందుల

నేడు మండలంలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని విద్యుత్ రూరల్ ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రోడ్డు విస్తరణ పనులు ఉన్నందువలన కనంపల్లి, మోట్నూతలపల్లె గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని,కావున దయచేసి విద్యుత్తు వినియోగ దారులు రైతులందరూ విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# అనుమతులు లేని మట్టి తవ్వకాలు నిలుపుదల చేస్తాం



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని పెద్దపల్లి రెవెన్యూ పరిధిలో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు. పెద్దపల్లి రెవెన్యూ సర్వే నంబర్ 1040లో గ్రీన్‌ఫీల్డ్ హైవే పనుల కోసం మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు అందినట్లు ఆయన పేర్కొన్నారు. హైవే రోడ్డు పనులకు మట్టి తవ్వకాల కోసం సర్వే నంబర్లు 1163, 1165లో మాత్రమే అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. అనుమతులు లేని ప్రాంతాల్లో జరుగుతున్న మట్టి తవ్వకాలను పరిశీలించి నిలుపుదల చర్యలు చేపడతామని తహసీల్దార్ స్పష్టం చేశారు.

# మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



ప్రజాభూమి, ఒంటిమిట్ట: మెగా డీఎస్సీపై పదేపదే తప్పుడు ఆరోపణలు చేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులపై, స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన ఉపాధ్యాయులపై దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మాజీ డైరెక్టర్, ఒంటిమిట్ట మండల టీడీపీ సీనియర్ నాయకుడు కొమర వెంకట నరసయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన ఉపాధ్యాయులు అర్హత కలిగిన క్రీడా ధ్రువపత్రాలతోనే మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. తమ సర్టిఫికెట్లను బహిరంగంగా ప్రదర్శిస్తూ నిరసన చేపడుతున్న వారిపై దాడులు చేయించడం సరికాదన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు వైఎస్సార్‌సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నారని పేర్కొన్నారు. స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన ఉపాధ్యాయులకు ప్రభుత్వం భరోసా కల్పించడాన్ని ఆయన స్వాగతించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన 14 డీఎస్సీలలో తొమ్మిది డీఎస్సీల ద్వారా టీడీపీ ప్రభుత్వాలు సుమారు రెండు లక్షల మంది అర్హులైన నిరుద్యోగులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించాయని తెలిపారు. గత ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలులో విఫలమైందని విమర్శించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# దివ్యాంగ చిన్నారులకు సహాయ పరికరాలు, మెటీరియల్స్ పంపిణీ

- వీటిని సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా ఐఈ కోఆర్డినేటర్ వెంకట సుబ్బయ్య

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని భవిత దివ్యాంగ కేంద్రంలోని చిన్నారులకు అలింకో సంస్థ ఆధ్వర్యంలో సహాయ పరికరాలు, టీచింగ్--లెర్నింగ్ మెటీరియల్స్ కిట్లను సోమవారం పంపిణీ చేశారు. జిల్లా ఐఈ కోఆర్డినేటర్ వెంకట సుబ్బయ్య, స్థానిక ఎంఈఓ వెంకట్రామి రెడ్డి పాల్గొని చిన్నారులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల చిన్నారులను దృష్టిలో ఉంచుకుని వారికి అవసరమైన టీచింగ్--లెర్నింగ్ మెటీరియల్స్‌తో పాటు సహాయ పరికరాలను అందజేసినట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకుని విద్యాభ్యాసం, నైపుణ్యాభివృద్ధి, సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ప్రోత్సహించారు. గతేడాది నవంబరు 22న నిర్వహించిన వైద్య పరీక్షల శిబిరంలో భవిత కేంద్రం విద్యార్థులు పాల్గొన్నారని కేంద్రం ఐఈఆర్టీ యశోద తెలిపారు. వైద్యులు విద్యార్థులను పరీక్షించి అవసరాలను గుర్తించి ఎంఆర్ కిట్ల



కోసం సిఫారసు చేయగా, వారి సూచనల మేరకు అందుబాటులోకి వచ్చిన కిట్లను ప్రస్తుతం పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ స్టాలిన్ ఐజాక్, ఉర్దూ పాఠశాల హెచ్ఎం ప్రసాద్, ఐఈఆర్టీలు సుజాత, సీజీవీ సుజాత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తాగునీటికి అవస్థలు పడుతున్న ఎస్సీ కాలనీ వాసులు

- చేతిపంపు బోరు మరమ్మత్తు చేపించాలని విజ్ఞప్తి



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని చలమారెడ్డి కొట్టాల గ్రామంలో చేతిపంపు బోరు పనిచేయక ఎస్సీ కాలనీ వాసులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు సోమవారం మాట్లాడుతూ, తమ కాలనీలో నివాసం ఉంటున్న 30 కుటుంబాలకు గత 2 నెలలుగా చేతిపంపు బోరు చెడిపోవడంతో తాగునీటి కోసం అవస్థలు పడుతున్నామని వాపోయారు. వెంటనే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకుని మరమ్మతులు చేయాలని కోరారు. ఈ విషయమై సిద్ధవటం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గురుప్రసాద్ వివరణ కోరగా, చలమారెడ్డి కొట్టాల గ్రామంలో చేతిపంపు బోరు చెడిపోయినట్లు తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని, త్వరలోనే ఆ ప్రాంతాన్ని పరిశీలించి మరమ్మతులు చేపడతామని తెలిపారు.

# 15 రోజులుగా తాగునీటికి తిప్పలు

-ఖాళీ బిందెలతో మహిళల నిరసన



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని చలమారెడ్డిపల్లె కొట్టాలు గ్రామం బీసీ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 65 కుటుంబాలు నివసిస్తున్న ఈ ప్రాంతంలో గత 15 రోజులుగా తాగునీరు సరఫరా కాకపోవడంతో సోమవారం మహిళలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ కొండ ప్రాంతంలో నివసిస్తున్న తమకు తాగునీరు అందక, సమీపంలోని మరో గ్రామానికి వెళ్లి పొలాల్లో నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోందని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ విషయంపై డిప్యూటీ ఎంపీడీవో మెహతాబ్ యాస్మిన్‌ను వివరణ కోరగా, చలమారెడ్డిపల్లె కొట్టాలు గ్రామానికి వెళ్లే తాగునీటి పైపులైన్ దెబ్బతినడంతో సమస్య ఏర్పడిందన్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మాధవరం-1లో ఘనంగా వినాయకుని ఊరేగింపు

- ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలి: సీఐ వెంకటేశ్వర్లు



ప్రజాభూమి, సిద్ధవటం: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మాధవరం-1 గ్రామంలో ఏడవ రోజు ఆదివారం గణనాథుని ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు, సిద్ధవటం ఎస్ఐ హారిక కార్యక్రమానికి హాజరై గణనాథుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు అధికారులకు స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేసి, స్వామివారి కండువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా యువత సంయమనం పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఊరేగింపు నిర్వహించుకోవాలని సూచించారు. భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాథుని ఊరేగింపులో యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టారు.

# చెస్‌లో వరుస విజయాలు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థిని తనుశ్రీ

- అండర్--16 బాలికల విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ, మూడో ర్యాంకులు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్న తలారి తనుశ్రీ చెస్ పోటీల్లో వరుస విజయాలు సాధించి రాష్ట్రస్థాయిలో సత్తా చాటిందని పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి తెలిపారు. సెప్టెంబరు 12న నంద్యాలలో జరిగిన 6వ ఏపీ స్టేట్ ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్‌లో అండర్--16 బాలికల విభాగంలో ప్రథమ ర్యాంకు, సెప్టెంబరు 13న నెల్లూరులో జరిగిన 8వ ఏపీ స్టేట్ ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్‌లో మూడో ర్యాంకు సాధించిందన్నారు. చిన్న వయస్సులోనే చెస్‌పై ఆసక్తి పెంచుకుని నిరంతర సాధనతో రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. పాఠశాల డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి తనుశ్రీని అభినందించి భవిష్యత్తులో జాతీయస్థాయిలోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఘనంగా గురజాడ అప్పారావు జయంతి వేడుకలు

ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని గ్రంథాలయంలోమహాకవి, సామాజిక సంస్కర్త శ్రీ గురజాడ అప్పారావు జయంతి వేడుకలను సోమవారం గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి ఆధర్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గురజాడ అప్పారావు తెలుగు సాహిత్యానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ హెల్పర్ లక్ష్మీ, నరసమ్మ, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.



## రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ కు సాధారస్వాగతం లభించింది



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నందు రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ కి కోల ఆనంద తో కలిసి రేణిగుంట మండల అధ్యక్షుడు పూజారి ప్రేమ్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట బిజెపి పార్టీ నాయకులు జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్, మండల యువమోర్చా అధ్యక్షుడు బొమ్మి శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షుడు అశోక్, వెంకటేష్ యాదవ్,కార్తీక్రెడ్డి, నికేల్ రెడ్డి, మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో గూడూరులో బాలికలకు ఉచిత బ్లడ్ గ్రూప్ పరీక్షలు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ మరియు తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బి. శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృత్వంతో గూడూరులోని మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాల నందు బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా ఆర్ఎంఓ డాక్టర్ ప్రసూన మేడం , బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ డాక్టర్ ప్రజ్ఞ మరియు బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సహకారంతో సుమారు 180 మంది బాలికలకు బ్లడ్ గ్రూప్ టెస్టింగ్ చేసి వారి బ్లడ్ గ్రూపులను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అంజనమ్మ మాట్లాడుతూ, పిల్లలందరికీ ఉచితంగా బ్లడ్ గ్రూప్ టెస్టులు చేయించిన దాత డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ కి, అలాగే సహకరించిన ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా కి, ఆర్ ఎం ఓ ప్రసూన కి, బ్లడ్ బ్యాంక్ ఇంచార్జ్ ప్రజ్ఞ కి మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ – “ఏదైనా అత్యవసర సమయంలో మీకు రక్తం అవసరమైనప్పుడు, అలాగే మీకు 18 సంవత్సరాలు దాటిన తర్వాత మీరు వేరే వాళ్లకు రక్తం ఇచ్చే సందర్భంలో మీ బ్లడ్ గ్రూప్ తెలిసి ఉంటే వెంటనే రక్తాన్ని అందించడానికి అవకాశం ఉంటుంది. బ్లడ్ గ్రూప్ తెలియకపోతే ముందు చెక్ చేసి ఆ తర్వాతే ఇవ్వాల్సి వస్తుంది. అందుకే ఈరోజు మీ అందరికీ బ్లడ్ గ్రూప్ టెస్టింగ్ చేసి తెలియజేయడం జరిగింది” అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అంజనమ్మ, బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్లు మౌలాలి, బాబురావు, దిలీప్, ఆదిశేషయ్య, ఉపాధ్యాయునులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్‌ను నీరుగార్చే అధికారులపై చర్యలు తీసుకోవాలి

### మున్సిపల్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా




ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పీజీఆర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ)ను కొందరు అధికారులు నీరుగారుస్తున్నారని సీపీఐ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం గూడూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు సీవీఆర్. కుమార్, జీ. శశికుమార్, మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పీజీఆర్ఎస్‌లో అందజేస్తున్న అర్జీల ఫొటోలను ఎండార్స్‌మెంట్ కోసం ఉపయోగించడం సరికాదన్నారు. ప్రజల ఫిర్యాదులను నిబంధనల ప్రకారం పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజా ఫిర్యాదుల వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారి (టీపీఓ)ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయం ఎదుట అధికారుల తీరుకు నిరసనగా నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. వాస్తవాలను వివరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ, ఏఐటీయూసీ, బీకేఎంయూ నాయకులు షేక్ జమాలుల్లా, వై. సునీల్, నారాయణ, శ్రీనివాసమూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ అప్పారావు జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలిచర్ల వారి పాలెం నందు నవయుగ వైతాళికుడు, మహాకవి, గురజాడ అప్పారావు 164వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పుష్ప అలంకరణ కావించి ఆధునిక వ్యవహార తెలుగు సాహిత్య దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి అనసూయ గారు మాట్లాడుతూ కన్యాశుల్కం నాటకం, దేశభక్తి గీతం, పుత్తడిబొమ్మ పూర్ణమ్మ, కన్యక వంటి రచనలతో తెలుగు సాహిత్యానికనలేని సేవ చేసిన మహనీయుడు గురజాడ అప్పారావు గారు అని, రాష్ట్ర ప్రభుత్వం ఆయన గుర్తించి ఆయన జయంతిని రాష్ట్ర పండుగ చేయడం చాలా సంతోషమని తెలిపారు. తెలుగు భాషా ఉపాధ్యాయులు దేశిరెడ్డి ప్రజేంద్ర రెడ్డి మాట్లాడుతూ ముత్యాల సరాలు చందస్సులో అందరికీ సులభంగా అర్థమయ్యే వ్యవహారిక భాషలో రచనలు చేశారని, కన్యాశుల్కం బాల్య వివాహాల నిరసన, చారిత్రక పరిశోధన,, దిద్దుబాటు,సంస్కర్త హృదయం, పిల్లల కోసం మిను గురులు, లవణ రాజు కల, తెలుగులో ప్రసిద్ధి చెందిన సంఘసంస్కరణకు కన్యాశుల్కం నాటకం రాసిన సుప్రసిద్ధుడు ఈ మహనీయుని స్మరించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, వెలుగు జాడ మన గురుజాడ అని చెప్పాడు. పిల్ల చే పుత్తడిబొమ్మ పూర్ణమ్మ గేయాన్ని, దేశభక్తి గీతాన్ని, చిత్రలేఖన పోటీని నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ చంద్రశేఖర్, తెలుగు ఉపాధ్యాయుని నాగభూషణమ్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# శతాబ్దాల చరిత్రకు సజీవ సాక్ష్యం

### ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీక మల్లాం స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి క్షేత్రం

### ప్రాచీన శిల్పకళా నిలయం..భక్తుల కొంగు బంగారం

(ఇసక పల్లి శివ ప్రసాద్ శర్మ)

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



తిరుపతి జిల్లా,చిట్టమూరు మండలం మల్లాం లోని శ్రీ వల్లీ,దేవసేనా సమేత స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పుణ్యక్షేత్రం శతాబ్దాల చరిత్రకు సజీవ సాక్ష్యంగా,ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా వెలుగొందుతోంది. సుబ్రహ్మణ్యేశ్వర పుణ్యక్షేత్రాలలోనే సుమారు ఆరడుగుల ఎత్తైన మూల విరాట్ కలిగి,సంతాన ప్రాప్తిని కలిగించే స్వయంభువుడిగా భక్తుల విశ్వాసాన్ని పొందిన ఈ క్షేత్రం పరమపావన పుణ్య క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఆధ్యాత్మిక, చారిత్రక,సాంస్కృతిక వైభవానికి చిరునామాగా ప్రసిద్ధి చెందింది. అపురూపమైన శిల్పకళకు నిలయంగా, భక్తుల కొంగు బంగారమై పురాతన ఆలయ నిర్మాణం,శాసనాలు,రాతి శిల్పాలు,మండపాలు, రథాకార నిర్మాణాలతో అలరారుతోంది. ఈ ఆలయాన్ని పాండ్య భూపతిరాజు క్రీ.శ. 630 ప్రాంతంలో నిర్మించినట్లు, అనంతరం 10,11వ శతాబ్దాల్లో చోళుల పాలనలో ఆలయ పునరుద్ధరణతో పాటు ధూప,దీప,నైవేద్యాలకు మాన్యాలు అందించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ఈ ఆలయం దక్షిణ భారతదేశంలోని ప్రాచీన దేవాలయ నిర్మాణ సంప్రదాయాలకు ముఖ్యమైన వారసత్వ కట్టడంగా గుర్తింపుపొందింది. మల్లాసుర రాక్షస సంహారం అనంతరం స్వామి వారు లోకకళ్యాణం కోసం ఇక్కడ తపస్సు నిర్వహించగా,చుట్టూ ఏపుగా పొదలతో కూడిన పుట్టలు ఏర్పడ్డాయి. పాండ్య భూపతి రాజు వేటకు వచ్చిన సమయంలో పుట్టపై పెరిగిన వెదురు కర్రలను గమనించి వాటితో పల్లకీ తయారు చేయాలని సేవకులను ఆదేశించగా, పుట్టలోనే సుబ్రహ్మణ్యస్వామి తపస్సుచేస్తున్న విషయం తెలియక సేవకులు వెదురు కర్రలను తొలగించే క్రమంలో స్వామి వారి చేతులు నరికివేశారని,దీంతో రాజు చూపు కోల్పోయాడని, అనంతరం స్వామివారు రాజుకు స్వప్నంలో దర్శనమిచ్చి ఆలయ నిర్మాణానికి ఆదేశించినట్లు స్థలపురాణం పేర్కొంటోంది. తెగిపడ్డ చేతుల లేని స్వామి స్వయంభువుగా నేటికీ గర్భగుడిలో భక్తులకు దర్శన మిస్తున్నారు. ఆలయ నిర్మాణంలో కనిపించే శిల్పకళ మల్లాం క్షేత్రానికి మరో ప్రధాన ఆకర్షణ. ముఖ్యంగా శతుస్థంభ మండపం రథాకార నిర్మాణం అపురూపమైన శిల్పకళా ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. రెండు గుర్రాలు లాగే రథాన్ని పోలిన రాతి నిర్మాణం, దాని చుట్టూ చెక్కిన శిల్పాలు నాటి శిల్పుల కళానైపుణ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఆలయస్తంభాలపై రామాయణం, మహాభారతం, భాగవతం,శివపురాణానికి సంబంధించిన వివిధ ఘట్టాలను ప్రతిబింబించే శిల్పాలు నేటికీ చూపరులను ఆకట్టుకుంటున్నాయి. శతుస్థంభ కళ్యాణ మండపంలోని స్తంభాలు, అధిష్ఠాన భాగాల్లో శివుని వివిధ రూపాలు,పురాణ ఘట్టాలు, రామాయణ దృశ్యాలు,నృత్యకారులు, సంగీత కళాకారులు,దేవతామూర్తులు, ఋషులు,ప్రాచీన శిల్పాలు ఆనాటి సామాజిక,సాంస్కృతిక జీవనశైలికి, కళాత్మక ప్రతిభకు సజీవ సాక్ష్యాలుగా దర్శనమిస్తున్నాయి. ఆలయ నిర్మాణంలో గర్భగుడి, అంతరాళం,అర్ధ మండపం,మహామండపం వంటి ఆలయ వాస్తుఅంశాలు కనిపిస్తాయి. విమాన నిర్మాణం,శిలాస్తంభాలు, ప్రాకారాలు,ఉపాలయాలు,పురాతన శిల్ప సంపద కలసి ఈ ఆలయానికి ప్రత్యేకమైన వాస్తురూపాన్ని అందించాయి. ఆలయ ప్రాంగణంలో కనిపించే పురాతన వీరశిలలు,శాసన అవశేషాలు ఈ ప్రాంత గత చరిత్ర, వారసత్వసంపదకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఆలయానికి ఎదురుగా ఉన్న పురాతన జలాశయం,దాని మధ్యలోని కోనేరు క్షేత్రం నిర్మాణంలో అంతర్భాగంగా కనిపిస్తోంది. అయితే ప్రస్తుతం నూతన కోనేరు అభివృద్ధి, నిర్మాణ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. ఎన్నో ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న కోనేరు నిర్మాణాన్ని పూర్తి చేసి, దాని చారిత్రక స్వరూపాన్ని కాపాడుతూ సుందరీకరణ చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

**ప్రధాన ప్రవేశ రాజగోపురం నిర్మాణంతో మరింత ప్రత్యేకత**

మల్లాం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి ప్రధాన ప్రవేశ రాజగోపురం నిర్మాణం చేపడితే క్షేత్రానికి మరింత ప్రత్యేకత,ఆధ్యాత్మిక శోభ,ఆకర్షణ పెరుగుతుందని భక్తులు అభిప్రాయపడుతున్నారు. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయానికి తగిన రీతిలో సంప్రదాయ శిల్పకళను ప్రతిబింబించే రాజగోపురాన్ని నిర్మిస్తే, ఆలయానికి ప్రత్యేక గుర్తింపుతో పాటు దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, పర్యాటకులను ఆకర్షించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు. ఆలయ ప్రాచీన నిర్మాణ శైలికి అనుగుణంగా రాజగోపురం రూపకల్పన చేసి నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. స్వయంభువు స్వామివారి క్షేత్రంగా భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ఈ ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు పరిసర ప్రాంతాల నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివస్తుంటారు. శతాబ్దాల చరిత్ర, స్థలపురాణ విశ్వాసం,ప్రాచీన శిల్ప సంపద,ఆలయ వాస్తు ప్రత్యేకతలు కలసి మల్లాంను సాధారణ గ్రామీణ దేవాలయంగా కాకుండా విశిష్టమైన పుణ్యక్షేత్రంగా నిలబెడుతున్నాయి. ఇంతటి చారిత్రక,ఆధ్యాత్మిక ప్రాశస్త్యం ఉన్న మల్లాం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర క్షేత్రానికి తగిన స్థాయిలో మౌలిక వసతులు,పర్యాటక సౌకర్యాలు, పరిరక్షణ చర్యలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది. అసంపూర్తిగా ఉన్న కోనేరు నిర్మాణాన్ని పూర్తిచేసి,దాని చారిత్రక స్వరూపాన్ని కాపాడుతూ సుందరీకరణతో పాటు కోనేరు చుట్టూ పరిశుభ్రత,పచ్చదనం, భక్తులకు విశ్రాంతి వసతులు,నడక మార్గాలు,తగిన వెలుగుల ఏర్పాటు వంటి సౌకర్యాలను కల్పించాలి. అదేవిధంగా ఆలయ శిల్పాలు, శాసనాలు, పురాతన నిర్మాణ భాగాలను శాస్త్రీయ పద్ధతుల్లో సంరక్షించడంతో పాటు వాటి చరిత్రను తెలియజేసే సమాచార ఫలకాలను ఏర్పాటు చేయాలి. మల్లాం ఆలయ చరిత్ర,శిల్పకళ,స్థలపురాణం,నిర్మాణ విశేషాలను వివరించే సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే విద్యార్థులు, చరిత్ర పరిశోధకులు, పురావస్తు ఆసక్తి ఉన్నవారు,పర్యాటకులకు ఉపయోగకరంగా ఉంటుంది. మల్లాం క్షేత్రాన్ని సమీపంలోని ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలతో అనుసంధానం చేస్తూ ప్రత్యేక ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్‌లో భాగం చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. మల్లాం క్షేత్రాన్ని కేవలం ఒక ఆలయంగా కాకుండా చరిత్ర,శిల్ప కళ,ఆధ్యాత్మికత,పర్యాటకం కలిసిన కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం, దేవదాయ శాఖ,పురావస్తు శాఖ,స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం కూడా ఉంది. ఆలయానికి రహదారి, పారిశుధ్యం,తాగునీరు,వాహనాల పార్కింగ్,భక్తుల విశ్రాంతి వసతులు, సమాచార కేంద్రం వంటి మౌలిక సదుపాయాలను మరింత పెంపొందించడంతో పాటు రాజగోపురం నిర్మాణానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని భక్తులు కోరుతున్నారు. ప్రధాన రాజ గోపురం,కోనేరు సుందరీకరణ,ఆలయ పరిసరాల అభివృద్ధి పూర్తయితే మల్లాం క్షేత్రానికి మరింత ఆధ్యాత్మిక శోభతో పాటు పర్యాటక ఆకర్షణ పెరిగే అవకాశం ఉంది. చరిత్రను తనలో దాచుకున్న రాతి శిల్పాలు,శతాబ్దాల ఆధ్యాత్మిక సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన స్వయంభువు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి క్షేత్రానికి పాలకులు, ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందడుగు వేస్తే తిరుపతి జిల్లాలో ప్రముఖ ఆధ్యాత్మిక,చారిత్రక, పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. అసంపూర్తి పనులను పూర్తి చేసి,మల్లాం ప్రాచీన వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని భక్తులు,స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా అమరా ఆస్పత్రిలో 'న్యూరో మస్క్యులర్ క్లినిక్'



పజాభూమి ప్రతినిధి రేణిగుంట.

అధునాతన పరీక్షలు, నిపుణుల వైద్యం, పునరావాస సేవలు ఒకేచోట అమర హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయని వైద్యులు తెలిపారు. నాడీ--కండరాల సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారికి సమగ్ర వైద్య సేవలు అందించేందుకు అమరా ఆస్పత్రిలో 'న్యూరో మస్క్యులర్ క్లినిక్'ను సోమవారం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా ఈ తరహా ప్రత్యేక క్లినిక్‌ను ఏర్పాటు చేసినట్లు అమరఆస్పత్రి వర్గాలు తెలిపారు. నాడీ, కండరాల వ్యాధులను తొలిదశలోనే గుర్తించి ఆధునిక వైద్య విధానాలతో చికిత్స అందించడమే క్లినిక్ ప్రధాన ఉద్దేశమని చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ వీరీష మాధురి వివరించారు. క్లినిక్‌లో న్యూరో మస్క్యులర్ నిపుణుల వైద్య పరీక్షలతో పాటు అతి తక్కువ ఖర్చు తో అధునాతన నిర్ధారణ పరీక్షలు, వ్యక్తిగతీకరించిన పునరావాస సేవలు, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ వంటి సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.

**ముందస్తు గుర్తింపుపై దృష్టి రిత్య**

న్యూరో మస్క్యులర్ స్క్రీనింగ్ ప్యాకేజీతో పాటు సమగ్ర సంరక్షణ ప్యాకేజీలను కూడా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి. వ్యాధులను ముందుగానే గుర్తించడం, మెరుగ్గా నిర్వహించడం, అవసరమైన పునరావాస సేవలు అందించడం ద్వారా రోగుల్లో స్వయం ఆధారిత జీవనాన్ని పెంపొందించడమే క్లినిక్ లక్ష్యమన్నారు. నాడీ సంబంధిత కొన్ని వ్యాధులు జన్యుపరమైన కారణాలతో కూడా వచ్చే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.

**సీఏ చదివి.. నెలకు రూ.లక్ష సంపాదిస్తున్న పద్మాకర్ అన్న యువకుడు**

న్యూరో మస్క్యులర్ సమస్యతో బాధపడుతున్నప్పటికీ పద్మాకర్ సీఏ (చార్టర్డ్ అకౌంటెన్సీ) విద్యను పూర్తిచేసి ప్రస్తుతం ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తూ నెలకు సుమారు రూ.లక్ష ఆదాయం పొందుతున్న విషయాన్ని ఆస్పత్రి వర్గాలు ప్రస్తావించాయి. ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ ఆత్మవిశ్వాసంతో విద్య, ఉద్యోగ రంగాల్లో రాణిస్తున్న పద్మాకర్‌ను వారు అభినందించారు. నాడీ--కండరాల సమస్యలతో బాధపడుతున్న వారు అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆస్పత్రి యాజమాన్యం సూచించాయి. ఈ కార్యక్రమంలో కార్డియాలజీ నిపుణుడు డాక్టర్ వెంకట శివకృష్ణ, పల్మనరీ--క్రిటికల్ కేర్ నిపుణుడు డాక్టర్ అరుణ్ రాజా, డాక్టర్ రీనా, డాక్టర్ పెంచాల సుధీర్, సీబీఓ వేణుగోపాల్, పీఆర్వో మునినాదం, భరత్ ఎండీ ఫౌండేషన్ ప్రతినిధులు రమాలక్ష్మి, రోగులు, అమరా ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తానని కానిస్టేబుల్ మోసం



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

చిల్లకూరు మండలం తిక్కవరం గ్రామానికి చెందిన వెంకటరమణయ్య కుమారులకు హోంగార్డు ఉద్యోగాలు ఇప్పిస్తానని కానిస్టేబుల్ మస్తానయ్య 12 లక్షల రూపాయలు డబ్బు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేశారని గూడూరు సిపిఐ నాయకులు శశి వెల్లడించారు. గూడూరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు శశి మాట్లాడుతూ చిల్లకూరు మండలం తిక్కవరం గ్రామంలో వెంకటరమణయ్య జీవనం సాగిస్తున్నాడని పక్క ఇంటిలో నివాసం ఉంటున్న కానిస్టేబుల్ మస్తానయ్య వెంకటరమణయ్య కు మీ కుమారులకు హోంగార్డు ఉద్యోగం ఇప్పిస్తానని కొంత డబ్బు పెట్టుకోవాలని కోరగా వెంకటరమణయ్య అప్పుచేసి 12 లక్షల రూపాయలు మస్తాన్ య్యకు ఇచ్చాడని తెలిపారు డబ్బులు తీసుకుని సంవత్సరకాలం గడిచిన ఉద్యోగం ఇవ్వకపోగా డబ్బులు అడిగితే సమాధానం చెప్పడం లేదని ఆధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఉన్నతాధికారులు స్పందించి బాధితుడికి న్యాయం చేయాలని కోరారు ఈ సమావేశంలో సునీల్, వెంకటరమణయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా ముత్యాల పేటలో వినాయక చవితి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు పట్టణంలోని ముత్యాల పేటలో వినాయక చవితి వేడుకలు వైభవంగా సాగుతున్నాయి ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ స్వామివారిని దర్శించి పూజలు నిర్వహించారు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గూడూరు పట్టణంలోని ముత్యాల పేటలో స్థానికుల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు వైభవంగా సాగుతున్నాయి విజయదుర్గా ఉపపీఠం నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మహాగణపతి హోమం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ స్వామివారిని దర్శించి పూజలు నిర్వహించారు స్థానికులు ఆయనకి ఘన స్వాగతం పలికి సన్మానించారు ఎమ్మెల్యే అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు భక్తులు భారీగా తరలివచ్చి అన్నప్రసాదాలు స్వీకరించారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ముత్యాల పేటలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో పెటేటి చంద్ర నిల్ ,మున గిరీష్, నయుం, పులిమి శ్రీనివాసులు, దయాకర్, వైయస్సార్, బాలు ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపరచాలి -- బోల్లి కాయల విజయ భాస్కర్.



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

తిరుపతి జిల్లా నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటైన కేంద్రాలను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడంతో పాటు, నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బి.విజయ భాస్కర్ కోరారు. నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుతున్నప్పటికీ, పలు విభాగాల్లో వైద్య సిబ్బంది కొరత, మౌలిక వసతుల సమస్యలు ఉన్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఆసుపత్రిలోని కొన్ని సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో పేద, సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియమించడంతో పాటు, అవసరమైన పరికరాలు మరియు మౌలిక వసతులు కల్పించాలని ఆయన కోరారు. అలాగే ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ గారికి వినతిపత్రం అందజేసి, నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

## బెరివారి మండపం మట్టి వినాయకుని నిమజ్జనం

**గణేష్ నిమజ్జన ఊరేగింపులో భక్తీశ్రద్ధలతో పాల్గొనండి... కోలా ఆనంద్ పిలుపు**



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి స్థానిక బెరివారి మండపం నందు వెలసిన శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి నిమజ్జనం మరియు ఊరేగింపును 22.09.2026 మంగళవారం సాయంత్రం 5.00 గంటల నుంచి అంగరంగ వైభవంగా నిర్వహించబడును. కావున కార్యక్రమంలో పట్టణ పురప్రజలు, గణేశా భక్తులు భక్తీ శ్రద్దలతో పాల్గొనాలని దేవస్థానం మాజీ అధ్యక్షులు కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. మన ఇంట్లో, మన ప్రాంతాలలో, మన దేశంలో వినాయకుడు మన కష్టాలను, ప్రతికూల శక్తులను తనలో లీనం చేసుకుని నిమజ్జనం రూపంలో వాటిని మన నుంచి తొలగిస్తాడని గణనాధుని వేడుకుంటూ... నిమజ్జనం మరియు ఊరేగింపులో భారీ సంఖ్యలో పాల్గొనలాని కోలా ఆనంద్ కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 437 అర్జీలు

### ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్





ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను జిల్లా కలెక్టర్ సావధానంగా వింటూ అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీల ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్ తదితర సౌకర్యాలను కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని అధికారులను ఆదేశించారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా, అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలన్నారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివ శంకర్ నాయక్, భరత్ నాయక్, రామాంజనమ్మ, సంబంధిత శాఖల అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల వినతులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సిబ్బంది రసీదులను అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవిన్యూ -252, సెర్ప్- 5, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ -6, హోంశాఖ -- 17, పంచాయితీ రాజ్-42, ఎన్టిఆర్ వైద్య సేవ -1, రిజిస్ట్రేషన్ శాఖ-2, సర్వే శాఖ-17, భూగర్భ గనుల శాఖ -1, రూరల్ డెవలప్ మెంట్- 10, స్వర్ణ వర్డు స్వర్ణ గ్రామం- 16, విద్యుత్ శాఖ-3, ఆర్టిసి -1, సివిల్ సప్లైస్ -5, తుడా -3, కుటుంబ సంక్షేమం-15, పాఠశాల విద్యా శాఖ -4, ఇరిగేషన్ శాఖ -6, అటవీ శాఖ- 2, రవాణా శాఖ -1, ఎక్సైజ్ శాఖ -1 , ఉద్యాన శాఖ- 2, దేవాదాయ శాఖ- 2, ఎస్ వి యూనివర్సిటీ -2, పశు సంవర్ధక శాఖ -1 , సెకండరీ హెల్త్ -4,ఎంప్లాయ్ మెంట్-1, ఎపిఐఐసి- 2, వ్యవసాయ శాఖ -5, టిడ్కో- 3, ఎస్ సి కార్పొరేషన్ -2, హౌసింగ్- 1, ఆర్ డబ్ల్యు ఎస్- 1, ఎస్ వి పాలిటెక్నిక్ -1 మొత్తం 437అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు.

# సామాజిక దురాచారాలను అరికట్టండి



ప్రజా భూమి ప్రతినిధి
తొట్టంబేడు
పల్లెల్లో వేళ్లూనుకుపోయిన సామాజిక దురాచారాలను అరికట్టాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తికి సోమవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 80 ఏళ్ళు దాటినా పల్లెల్లో ఇంకా కుల వివక్ష, అంటరానితానం రాజ్యమేలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులను ఇప్పటికీ అంటరానివారుగా, బానిసలుగా చూస్తున్నారని వాపోయారు. ఆలయాల్లో, జాతర్లలో దళితులకు ప్రవేశం లేదని తొట్టంబేడు మండలంలోని చియ్యవరం ఘటనను ఈ సందర్భంగా ఉదహరించారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో సామాజిక అంతరాలు వివిధ రూపాల్లో దర్శనమిస్తూనే ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పల్లెల్లో సామాజిక దురాచారాలను అరికట్టేందుకు విరివిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అట్రాసిటీలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఈ నెల 24న జరిగే చియ్యవరం పోలేరమ్మ జాతరలో దళితులు పూజలు చేసుకునే వీలు కల్పించాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మించల శివకుమార్, ఐఎఫ్టీయూ నాయకులు జాకీర్, సురేష్, సమీర్, యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందమామల కోటయ్య, కేవీపీఎస్ నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ బాబు యూనివర్సిటీతో 'ఫిజిక్స్ వాలా' చారిత్రాత్మక ఒప్పందం..!

### దక్షిణ భారతదేశంలో విద్యా విప్లవం సృష్టిస్తాం..అలఖ్ పాండే




ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
మోహన్ బాబు యూనివర్సిటీ ప్రాంగణం సోమవారం ఒక చారిత్రాత్మక ఘట్టానికి వేదికగా నిలిచింది. దేశంలోనే ప్రముఖ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్ 'ఫిజిక్స్ వాలా' , మోహన్ బాబు యూనివర్సిటీల మధ్య ఒక కీలక అవగాహన ఒప్పందం కుదిరింది. ప్రో చాన్సలర్ మంచు విష్ణు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఛాన్సలర్, పద్మశ్రీ డాక్టర్ మంచు మోహన్ బాబు, ఫిజిక్స్ వాలా వ్యవస్థాపకుడు అలఖ్ పాండే, డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, వైస్ ఛాన్సలర్ పి.వి. రమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు పోటీ పరీక్షలకు మెరుగైన శిక్షణను అందించడమే లక్ష్యంగా ఇరు సంస్థలు హర్షం వ్యక్తం చేస్తూ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ మోహన్ బాబు మాట్లాడుతూ, నేటి తరం విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందనే విషయాన్ని గుర్తుచేశారు. ఒక సాధారణ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌గా ప్రారంభమైన తన జీవిత ప్రయాణం విలన్, కమెడియన్, హీరోగా సాగి, నిర్మాతగా, రాజ్యసభ సభ్యుడిగా, చివరికి ఒక విశ్వవిద్యాలయ స్థాపకుడిగా రూపాంతరం చెందడం వెనుక నిరంతర శ్రమ, అపారమైన క్రమశిక్షణ ఉన్నాయని తన అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులు ప్రేమ వ్యవహారాలు, సోషల్ మీడియా వంటి అనవసర విషయాలపై సమయం వృధా చేయకుండా, చదువుపై పూర్తి దృష్టి సారించి తల్లిదండ్రుల త్యాగాలను సార్థకం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయానికి వచ్చే ప్రతి విద్యార్థిని తన సొంత బిడ్డగా భావిస్తానని, వారు సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదిగినప్పుడే తనకు నిజమైన గర్వం, సంతృప్తి లభిస్తాయని ఆకాంక్షించారు. అలాగే, మారుతున్న కాలానికి అనుగుణంగా మోహన్ బాబు యూనివర్సిటీలో ప్రతి ఏటా సరికొత్త సాంకేతికతను, డిజైన్లను అందుబాటులోకి తెస్తూ దేశంలోనే మొదటిసారిగా వినూత్న విద్యా విధానాలను అమలు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. అనంతరం ఫిజిక్స్ వాలా వ్యవస్థాపకుడు అలఖ్ పాండే మాట్లాడుతూ తానూ ఒకప్పుడు యూపీలోని ప్రయాగ్‌రాజ్ నుంచి వచ్చి కోచింగ్ ఫీజులు భరించలేక, హైదరాబాద్, కోటి వంటి ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక ఎన్నో ఇబ్బందులు పడ్డానని గుర్తు చేసుకున్నారు. పేదరికం కారణంగా ఏ ఒక్క విద్యార్థీ విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ఉచితంగా యూట్యూబ్‌లో బోధన ప్రారంభించి, నేడు అత్యంత తక్కువ రుసుముతో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందిస్తున్నట్లు చెప్పారు. యూట్యూబ్‌లో 6.5 కోట్లకు పైగా, యాప్‌లో 60 లక్షల మందికి పైగా విద్యార్థులకు 54 రకాల పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తూ ప్రపంచస్థాయి గుర్తింపు సాధించామని తెలిపారు. గడిచిన కొన్నేళ్లుగా దక్షిణాదిలో ఆశించిన స్థాయిలో మార్పు తీసుకురాలేకపోయామని, ఇకపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అలఖ్ పాండే స్పష్టం చేశారు. రాబోయే మూడు నాలుగు నెలల కాలాన్ని దక్షిణాది విద్యార్థుల కోసమే కేటాయించి, గ్రామ స్థాయి వరకు నాణ్యమైన విద్యతో పాటు పోటీ పరీక్షల శిక్షణ, స్కిల్ కోర్సులను అందుబాటులోకి తెచ్చి విద్యా విప్లవం సృష్టిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు తమ కలలను ఎప్పుడూ పెద్దగా కనాలని, ఎదురయ్యే ఓటములకు కృంగిపోకుండా అబ్దుల్ కలాం గారిలాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సారథి, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్యానికి మార్గదర్శి గురజాడ





ప్రజా భూమి ప్రతినిధి
శ్రీ కాళహస్తి టౌన్
సామాన్య ప్రజల అభివృద్ధి లక్ష్యంగా గురజాడ అప్పారావు రచనలు చేశారని, ఆధునిక తెలుగు సాహిత్యానికి గొప్ప మార్గదర్శకంగా నిలిచారని ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గంగారాం తెలిపారు. సోమవారం మహాకవి గురజాడ అప్పారావు జయంతి ఉత్సవాన్ని ఎస్ వి ఏ ప్రభుత్వ కళాశాల శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గంగారాం మాట్లాడుతూ పండిత భాషకు బదులుగా వ్యవహారిక భాషలో గురజాడ రచనలను చేశారని, వీరు రచించిన కన్యాశుల్కం నాటకం చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు.. తెలుగు ఆధ్యాపకులు డాక్టర్ కే. సుబ్బారావు మాట్లాడుతూ గురజాడ రచించిన ప్రసిద్ధమైన దేశభక్తి గేయం తెలుగు ప్రజలలో దేశభక్తి, సామాజిక బాధ్యత, మానవతా భావాలను పెంపొందించిందని అన్నారు. గురజాడ జయంతిని రాష్ట్ర పండుగ గా ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. స్త్రీలపై జరుగుతున్న అన్యాయాలను గురజాడ ప్రశ్నించారని ఇతర వక్తలు తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు కలసి సామూహికంగా దేశభక్తి గేయాన్ని గానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. సుబ్బారావు, టి.నరసింహులు, డాక్టర్ కే. సాయి వెంకటేష్, డాక్టర్ సి. బాపనయ్య తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కైలాస ధామ నిర్మాణానికి కదిలొచ్చిన దాతలు: ఆదర్శంగా నిలిచిన తుంగరాంపల్లి వాసులు..!

- గ్రామ పెద్ద సి. వెంకటముని రెడ్డి స్ఫూర్తితో ముందుకు వచ్చిన పుణ్యమూర్తులు..
- దివంగత జీవిత భాగస్వాముల పవిత్ర జ్ఞాపకార్థం రూ.లక్షకు పైగా విరాళాలు సమర్పణ..
- కమిటీ చైర్మన్ వీరంగారి రమేష్ రెడ్డికి విరాళాల నగదు అందజేత..





ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:
జీవిత చరమాంకంలో ప్రతి జీవికీ ప్రశాంతతను, గౌరవప్రదమైన వీడ్కోలును అందించే పవిత్రమైన కైలాస ధామ నిర్మాణానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. నరసింగాపురం గ్రామానికి చెందిన సి. వెంకటముని రెడ్డి కైలాస ధామం యొక్క ప్రాశస్త్యాన్ని, ఆ సేవలోని విశిష్టతను పలువురికి వివరించి, మహోన్నత ఆశయానికి స్ఫూర్తిగా నిలిచారు. ఆయన ఇచ్చిన పిలుపు ఎందరో హృదయాలను కదిలించింది.

**ఆత్మీయుల జ్ఞాపకార్థం చేయూత:**
ఈ స్ఫూర్తితో చంద్రగిరి మండలం, తుంగరాంపల్లి గ్రామానికి చెందిన దాతలు తమను వీడివెళ్లిన ఆత్మీయుల స్మృతులను సజీవంగా ఉంచేందుకు పవిత్ర సంకల్పంతో ముందుకొచ్చారు. తుంగరాంపల్లికి చెందిన టి.ఎం. రామ్మూర్తి నాయుడు తన దివంగత సతీమణి టి. తులసమ్మ పవిత్ర జ్ఞాపకార్థం రూ. 50,116/-లను కైలాస ధామ నిర్మాణానికి అందించారు. అదే గ్రామానికి చెందిన టి.ఎం. శ్రీదేవి తన దివంగత భర్త, ప్రముఖ న్యాయవాది టి.ఎం. ఛాయాపతి ఆత్మశాంతిని కాంక్షిస్తూ వారి జ్ఞాపకార్థం రూ. 50,000/-లను విరాళంగా సమర్పించారు. ఈ మొత్తాన్ని కైలాస ధామం కమిటీ చైర్మన్ వీరంగారి రమేష్ రెడ్డి కి దాతలు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ వీరంగారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. "మానవ జన్మలో చేసిన పుణ్యకార్యాలే శాశ్వతంగా నిలుస్తాయి. పరలోకంలో ఉన్న తమ ప్రియమైన వారి పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని, పదిమందికి ఉపయోగపడే ఈ అంతిమ సంస్కార వేదిక నిర్మాణానికి ఇంతటి ఉదార మనస్సుతో చేయూతనివ్వడం అత్యంత శ్లాఘనీయం" అని కొనియాడారు. తోటివారిలో సేవాభావాన్ని మేల్కొల్పి దాతలను ప్రోత్సహించిన సి. వెంకటముని రెడ్డి కి, పెద్దమనసుతో సహకరించిన దాతల కుటుంబాలకు కమిటీ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కైలాస ధామం కమిటీ ప్రతినిధులు నాగరాజ నాయుడు, భూపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా స్వర్ణ చంద్రగిరి...

**చంద్రగిరి - తిరుపతి ప్రధాన రహదారిపై మురుగు నరకం..!!**
**తొండవాడ సమీపంలో రోడ్డుపై నిల్వ ఉన్న ప్రమాదకర రంగు నీరు..**
**తీవ్ర దుర్వాసన..**
**వాహనాల రాకపోకలతో బాటసారులపై చిందుతున్న మురుగు నీరు..**
**నిత్యం రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు..**





ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
చంద్రగిరి - తిరుపతి ప్రధాన రహదారిలో తొండవాడ పంచాయతీ పరిధిలోని రోడ్డు పరిస్థితి ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. శ్రీ ఉగ్ర ప్రత్యంగిరా దేవి ఆలయం మరియు ఓంకార్ కాంప్లెక్స్ మధ్య ప్రధాన రహదారిపై ఉన్న భారీ గుంతలో వర్షపు, వ్యర్థపు నీరు చేరి ప్రమాదకరమైన ఆకుపచ్చ రంగులోకి మారి నిల్వ ఉంటోంది. రోజుల తరబడి నీరు నిల్వ ఉండటంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. రద్దీగా ఉండే ఈ మార్గంలో వేగంగా వెళ్లే వాహనాలు ఆ గుంతలో పడినప్పుడు, ఆ కలుషిత నీరు రోడ్డు పక్కన నడిచి వెళ్లే పాదచారులు, ఆలయానికి వచ్చే భక్తులు, ద్విచక్ర వాహనదారులపై చిమ్ముతుండటంతో తీవ్ర అసహనానికి గురవుతున్నారు. దీనికితోడు పరిసరాల్లోని వీధి కుక్కలు ఆ మురికి గుంతలోనే పడుకుని, లేచి ఒంటిని విదిలించుకుంటుండటంతో ఆ దుర్గంధపు నీటి తుంపర్లు రోడ్డున వెళ్లే వారిపై పడుతున్నాయని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గం గుండా నిత్యం అధికారులు, ప్రజాప్రతినిధులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, ఇంతటి ఇబ్బందికర పరిస్థితిని కనీసం పట్టించుకోకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వీడి, తక్షణమే ఆ గుంతను పూడ్చి రోడ్డుపై నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సంకల్పం దేశం కోసం..యాగం ధర్మం కోసం..

# లక్ష్యం విశ్వగురువు గా భారత్: దండి నరేంద్ర

### - డా. కొండూరు అశోక్ రాజు ఆధ్వర్యంలో సిద్దార్ధ కళాశాల, పుత్తూరులో మహాయాగం

### -ప్రత్యేక పూజలో పాల్గొన్న జనసేన నాయకులు దండి రాఘవయ్య, నరేంద్ర





ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
భారత్ విశ్వగురువుగా వెలగాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పం సాకారం కావాలని ఆకాంక్షిస్తూ, పుత్తూరులోని శ్రీ సిద్ధార్థ్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ శ్రీ కొండూరు అశోక్ రాజు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న భారత్ విశ్వగురు సంకల్ప సిద్ధి మహాయాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న ఈ మహాయాగంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 300 మందికి పైగా వేద పండితులు, 108 హోమగుండాలు, అద్భుతమైన యాగశాల నిర్మాణం, దేవతామూర్తుల ప్రతిష్ఠ, భక్తులకు వసతి-భోజన సౌకర్యాలు, పరిశుభ్రత, క్రమబద్ధమైన నిర్వహణ వంటి ఏర్పాట్లు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఇంతటి వైభవంతో, సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న శ్రీ సిద్ధార్థ్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్, బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. అశోక్ రాజు ఇందిర వేణి మరియు కుటుంబ సభ్యులను అభినందించడం జరిగింది. వారి నిరాడంబరత, ఆత్మీయత, ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల అంకితభావం ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి, స్వామి వారి ఆశీస్సులు కూడా ఈ మహాకార్యానికి తోడై నరేంద్ర మోదీ సంకల్పం సిద్ధించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నాము. నా తండ్రి, శ్రీకాళహస్తీశ్వర ఆలయ బోర్డు సభ్యులు దండి రాఘవయ్య జనసేన నాయకులు బొక్కిసం వెంకట రామయ్య, రాజశేఖర్, స్వప్న, పెద్ద సంఖ్యలో పిల్లలు, భక్తులతో కలిసి ఈ మహాయాగంలో పాల్గొనడం ఆనందంగా ఉంది.

# చంద్రగిరిలో ఆర్.ఎఫ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

### పోటాపోటీగా లడ్డూల వేలంపాట..

**రూ.46,116లకు పెద్ద లడ్డు దక్కించుకున్న పుల్లూరు రవితేజ రెడ్డి..**
**రూ.15,116లకు చిన్న లడ్డు కైవసం చేసుకున్న జంబుల దిలీప్..**
**భక్తులు, స్థానికుల సమక్షంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం..**



ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:
చంద్రగిరి పట్టణంలో ఆర్.ఎఫ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా గణనాథుని సన్నిధిలో ఏర్పాటు చేసిన లడ్డూల వేలంపాట అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటాపోటీగా వేలంలో పాల్గొన్నారు. మండపంలో రెండు లడ్డూలను వేలం వేయగా.. భక్తుల తీవ్ర పోటీ నడుమ పెద్ద లడ్డును పుల్లూరు రవితేజ రెడ్డి రూ. 46,116/-లకు దక్కించుకున్నారు. అలాగే చిన్న లడ్డును జంబుల దిలీప్ రూ. 15,116/-లకు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజీఆర్ గార్డెన్ కళ్యాణ మండపం అధినేత బుచ్చిరెడ్డి ప్రసాద్ రెడ్డి (చందు) వేలంపాటలో లడ్డూలను దక్కించుకున్న రవితేజ రెడ్డి, దిలీప్‌లకు శాలువాలు కప్పి, ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సత్కరించారు. స్వామివారి ప్రసాదం పొందిన వారికి సకల శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం ఆర్.ఎఫ్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎఫ్ యూత్ కమిటీ ప్రతినిధులు, సభ్యులు, స్థానిక యువత, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ





ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
వాకాడు మండల పరిధిలోని దుగ్గరాజపట్నం గ్రామంలో గత వారం ఎస్సీ, బీసీ వర్గాల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు సోమవారం దుగ్గరాజపట్నం గ్రామాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ఘటనకు సంబంధించిన వివరాలను స్థానికులు, సంబంధిత వ్యక్తులను అడిగి తెలుసుకున్న డీఎస్పీ.. ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించినట్లు సమాచారం. కేసు దర్యాప్తు పురోగతిపై పోలీసు అధికారులతో చర్చించారు. డీఎస్పీ వెంట సీఐ హుస్సేన్ బాషా, ఎస్సై నిఖిల్ బాబు తదితర పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 10

మంగళవారం 22 సెప్టెంబరు 2026


# ఉపాధ్యాయులపై దాడులు జగన్ ప్రేరేపితమే!

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
కులమతాలకు అతీతంగా, వర్గ వైషమ్యాలకు దూరంగా, రాజకీయాలకు సంబంధం లేకుండా, ఐకమత్యమే స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర మరియు దేశ కీర్తిప్రతిష్ఠలు పెంచడం కోసం మైదానంలో తమ రక్తాన్ని చెమట బిందువులుగా చిందించే క్రీడాకారులపై సోమవారం విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద జరిగిన దాడులు వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రేరేపితమే అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.

**ఉపాధ్యాయుల పైకి జగన్ సైకోల దాడి.**

క్రీడా కోటాలో ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు విజయవాడలోని శాప్ కార్యాలయానికి చేరుకున్న విషయం తెలుసుకున్న వైసిపి సైకో బృందం సభ్యుడు దేవినేని అవినాష్ మరియు వారి బృందం రాళ్ళు, రాడ్లు, కోడిగుడ్లతో ఉపాధ్యాయుల పైకి విసిరి, అసభ్యకరమైన భాషను వాడుతూ వారిని బయటకు రమ్మని రెచ్చగొట్టి రభస చేసిన సంఘటన జగన్ రెడ్డి ప్రోద్బలంతో జరిగిందని, ఇటువంటి ఆటవిక చర్యలు జగన్ రెడ్డికి అలవాటే అని, ఇవి సమాజానికి మంచిది కాదని హెచ్చరించారు.దేశ ఖ్యాతిని విశ్వవ్యాపితం చేయడానికి తమ జీవితాలను త్యాగం చేసే క్రీడాకారుల శ్రమను అవమానిస్తూ, వారి ప్రతిభను మరియు వారి లోని క్రీడాస్ఫూర్తిని తక్కువ చేసి మాట్లాడుతూ జగన్ రెడ్డి నీచ రాజకీయాలకు ప్రతినిధిగా నిలబడుతున్నాడని ఆరోపించారు. ఉపాధ్యాయులకు జగన్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



**క్రీడాకారులకు డియస్సీలో 3% రిజర్వేషన్ వ్యతిరేకి జగన్ రెడ్డి.**

క్రీడలను, క్రీడాకారులను మరియు క్రీడా మైదానాలను కనీసం పట్టించుకోకుండా, తీవ్రమైన నిర్లక్ష్యం చేసిన జగన్ రెడ్డి పాపాలను కడిగేస్తూ, ఎన్డీయే కూటమి ప్రభుత్వం డియస్సీ నియామకాలలో 3% రిజర్వేషన్ ఇచ్చి, క్రీడాకారుల కష్టాలను గుర్తించి వారికి తగిన రీతిలో గౌరవించడాన్ని చూసి తట్టుకోలేక, ఓర్వలేని తనంతో క్రీడాకారుల ప్రతిభను కించపరిచే విధంగా తన వైసిపి సైకో బృందాల చేత తప్పుడు ఆరోపణలు చేయిస్తున్న జగన్ రెడ్డికి క్రీడా లోకం తగిన విధంగా బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

**మహిళలంటే చిన్నచూపు ఎందుకు జగన్**

పేదరికాన్ని కూడా లెక్క చేయకుండా సంవత్సరాల తరబడి మైదానంలో తమ రక్తాన్ని చెమట చుక్కలుగా చిందించి, కఠోర సాధన ద్వారా అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించి పొందిన పతకాలను, సర్టిఫికేట్లను ఫేక్ అని ఆరోపణలు చేస్తూ మహిళా క్రీడాకారిణులను చిన్నచూపు చూస్తున్న జగన్ రెడ్డి మొదటి నుంచి కూడా స్త్రీ ద్వేషి అని, అందుకే జిమ్నాస్టిక్స్ విభాగంలో కనీస ప్రాతినిధ్యం కూడా లేని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ఒక మహిళా క్రీడాకారిణి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని జిమ్నాస్టిక్స్ లో బంగారు పతకం సాధించిన విషయంలో కూడా చౌకబారు ఆరోపణలు చేస్తున్న జగన్ రెడ్డి వక్ర బుద్ధి మార్చుకోవాలని హెచ్చరించారు.

**దేశానికి గర్వకారణమైన క్రీడా ప్రతిభను తక్కువ చేయవద్దు జగన్ రెడ్డి**

ఎన్నో సంవత్సరాల కఠోర శ్రమ మరియు పోరాటాల ఫలితంగా పతకాలను సాధించి పెట్టిన, దేశానికి గర్వకారణమైన క్రీడా ప్రతిభను అవమానించొద్దని, క్రీడాకారుల పోరాటాలను గౌరవించడం సామాజిక బాధ్యతగా భావించమని జగన్ రెడ్డికి హితవు పలికారు. గతేడాది నిర్వహించిన మెగా డియస్సీ -2025 లో క్రీడల కోటా కింద పారదర్శకంగా నియామకం పొందిన క్రీడాకారుల ప్రతిభను సమాజం గుర్తించినా, జగన్ రెడ్డి గుర్తించక పోవడమే కాక, కడుపుమంటతో వారి పైనే నోరు పారేసుకుంటూ దిగజారి ప్రవర్తిస్తున్నారని, జగన్ రెడ్డి తీరు మార్చుకోకపోతే క్రీడాకారులంతా ఏకమై మీకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

**ఒక సర్టిఫికేట్ వెనుక...త్యాగం, కన్నీరు మరియు పోరాటం నిక్షిప్తమై ఉంటాయి**

సంవత్సరాల తరబడి చేసిన సాధన తరువాత ప్రతిభ ఆధారంగా పొందిన ఒక సర్టిఫికేట్ వెనుక సదరు క్రీడాకారుడు చేసిన త్యాగం, అతని కన్నీరు మరియు అతని కఠినమైన పోరాటం ఉంటుందని, క్రీడలన్నా, క్రీడాకారులన్నా పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికి కనీస విలువ లేదని, ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్ సౌకర్యాన్ని వినియోగించుకొని, అర్హతా పరీక్షలలో అత్యుత్తమమైన ప్రతిభను కనబరిచి ఉద్యోగాలు పొందిన క్రీడాకారుల విలువను గుర్తించి, ఇకనైనా తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోమని హెచ్చరించారు.అలాగే ఒక కుటుంబానికి ఒక ఉద్యోగమే అనే నిబంధన ఎక్కడా లేదని, తమకున్న రాజ్యాంగపరమైన హక్కులను వినియోగించుకొని,ప్రతిభ ఆధారంగా కుటుంబంలోని వారందరూ కూడా ఉద్యోగాలు పొందవచ్చును.కానీ, తమకున్న ప్రతిభతో ఒకే కుటుంబానికి చెందిన ఇరువురు డియస్సీలో ఎంపికై ఉద్యోగాలు పొందితే, జగన్ రెడ్డి యొక్క సైకో బృందాలు వారిపై అసత్య ఆరోపణలు చేస్తూ, వికృతంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి,తిరుపతి పార్లమెంటు నాయకులు పూల శేఖర్, శంకరయ్య, గంగనపల్లి రమేష్, సులేమాన్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనూరు కృష్ణయ్య భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన దండి నరేంద్ర

### - కష్టకాలంలో జనసైనిక కుటుంబాలకు అండగా దండి నరేంద్ర



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్
మండలంలోని రాచగున్నేరి గ్రామానికి చెందిన నిజాయితీగల, నిబద్ధత కలిగిన జనసైనికుడు దిలీప్ తండ్రి కోనూరు కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందడం తీవ్ర విచారం కలిగించింది. విషయం తెలుసుకొని రాచగున్నేరి గ్రామంలోని దిలీప్ నివాసానికి వెళ్లి కొనూరు కృష్ణయ్య భౌతికకాయానికి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించాను. అనంతరం దిలీప్ మరియు వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశాను. జనసైనిక కుటుంబాలు సంతోషంలోనే కాదు... కష్టకాలంలోనూ వారి బాధలో భాగస్వామిగా నిలిచి, వారికి అండగా ఉండటం ఎల్లవేళలా నా బాధ్యతగా భావిస్తాను. ఈ కార్యక్రమంలో నా తండ్రి, శ్రీకాళహస్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు, శ్రీకాళహస్తీశ్వర ఆలయ బోర్డు సభ్యులు దండి రాఘవయ్య జనసేన నాయకులు బొక్కిసం వెంకట్రామయ్య, రాజశేఖర్, సురేష్, సుజాత తదితర జనసైనికులు, బంధువులు, గ్రామస్థులు పాల్గొని కొనూరు కృష్ణయ్య కి ఘన నివాళులర్పించారు.

# ఆర్టీసీ బస్సు తీరుపై ప్రయాణికుల ఆగ్రహం - రోడ్డుపై బైఠాయించి నిరసన

### ఎంపీటీసీ, ఎస్ఐ జోక్యంతో సద్దుమణిగిన ఆందోళన



ప్రజాభూమి, పులివెందుల
నిర్ణీత బస్టాప్ ఉన్నా తమ గ్రామం వద్ద ఆర్టీసీ బస్సులు నిలపడం లేదంటూ పులివెందుల మండలం రచ్చుమర్రిపల్లె గ్రామస్తులు సోమవారం ఆందోళనకు దిగారు.రెండు నెలలుగా గ్రామం వద్ద బస్సులు నిలపడం లేదని ఆరోపిస్తూ ఉదయం ఆర్టీసీ బస్సును అడ్డుకుని రోడ్డుపై బైఠాయించారు. డ్రైవర్, కండక్టర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్టాప్ వద్ద బస్సులు ఆపకపోతే ఎలా ప్రయాణించాలని ప్రశ్నించారు. సమాచారం అందుకున్న ఎంపీటీసీ విశ్వనాథ్‌రెడ్డి, ఎస్ఐ తిమోతి ఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు. ఆర్టీసీ డీఎంతో ఫోన్లో మాట్లాడి సమస్య వివరించారు. ప్రతిరోజూ రచ్చుమర్రిపల్లె వద్ద బస్సు నిలిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

**పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపణ**

రచ్చుమర్రిపల్లె వద్ద బస్సులు నిలపడం లేదని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని ఎంపీటీసీ విశ్వనాథ్‌రెడ్డి ఆరోపించారు. డీఎం చర్యలు తీసుకుంటామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అన్ని బస్సులు నిలిచేలా డ్రైవర్లు, కండక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని గ్రామస్తులు కోరారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఆశ వర్కర్ల నియామక నోటిఫికేషన్

ప్రజా భూమి, కడప సిటీ :
వైస్సార్ కడప జిల్లా, వైద్య ఆరోగ్యశాఖకమ్యూనిటీప్రాసెస్, పథకంలో బాగంగా జిల్లా లో గ్రామీణ ప్రాంతాల్లో 27, పట్టణ ప్రాంతాల్లో 11ఆశ కార్యకర్తలనియామకంకోరకు ప్రకటన విడుదల చేయ డం జరిగింది.అర్హులైన మ హిళా అభ్యర్తులు పూర్తీ చే సిన తమ దరఖాస్తులు తేదీ: 23.09.2026 నుండి26.09 2026 వరకు సంబందిత ప్రా థమిక ఆరోగ్యకేంద్రము,పట్టణఆరోగ్యకేంద్రాలలోస్వర్ణ గ్రామ సచివాలయం లలో అందచేయవలెను. ఆశ కార్యకర్తలనియామకంగ్రామీణ ప్రాంతాల్లో అయితే గ్రామ ఆరోగ్య,పారిశుధ్య,పోషకాహార కమిటీ,పట్టణ ప్రాంతా లో ఆరోగ్యపారిశుధ్య, పోష కాహార కమిటీ ద్వారా ఆమదం పొందిన ప్రతిభ గల ము గ్గురు అభ్యర్తుల దరఖాస్తుల ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ధికారి కార్యాలయం కడప కు పంపవలెను. అందులో డిస్ట్రిక్ట్ హెల్త్ సొసైటీ వారి ద్వారా ఒక పోస్ట్ కు ఒక ఆశ కార్యకర్తను సెలెక్ట్ చేయబడ తుంది అని జిల్లా వైద్య ఆరో గ్య శాఖాధికారి డాక్టర్ యు గంధర్ తెలియచేయడం జరిగింది.అప్లికేషన్స్, కాళీల వివరాల కొరకు మీ ప్రాంత ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో మెడికల్ ఆఫీసర్ని సంప్రదిం చవలెననిఆయనఅన్నారు . పైనకనపరిచినఉద్యోగమునకు సంబందించిన పూర్తి వివరములు,ధరఖాస్తు కో రకు హెచ్టిటిపియస్:/ వెబ్సైట్ నందు చూసుకొని అప్లై చేయగలరు అని డాక్టర్ యుగేందర్తెలియపరిచారు.

# దుర్గం రిజర్వ్ ఫారెస్ట్ సరిహద్దుల్లో 10 వేల తాటి విత్తనాల ను నాటిన ఫారెస్ట్ అధికారులు

అనంతపురం, సెప్టెంబర్ 21:
అంతరించిపోతున్న తాటి చెట్లను సంరక్షించాలనే ఉద్దేశంతో ఉమ్మడి అనంతపురం మరియు సత్యసాయి జిల్లాల్లోని రిజర్వ్ ఫారెస్ట్‌ల సరిహద్దుల్లో ప్రతి మూడు మీటర్లకు ఒక తాటి విత్తనం చొప్పున నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. శ్రీ డీఎఫ్ఓ టి. చక్రపాణి గారి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా అనంతపురం రేంజ్ పరిధిలోని దుర్గం బీట్‌లో రిజర్వ్ ఫారెస్ట్ సరిహద్దుల వెంబడి 10 వేల తాటి విత్తనాలను కూలీల సహాయంతో నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ జి. శివరాం, ఎఫ్‌బీఓ మారెప్ప, వన సంరక్షణ సమితి చైర్మన్ కె. ఓబులయ్య, అటవీ సిబ్బంది, కూలీలు, గ్రామస్తులు పాల్గొని తాటి విత్తనాలను నాటారు. తాటి చెట్లు పర్యావరణ పరిరక్షణలో ఎంతో ముఖ్యమైనవని, భవిష్యత్ తరాలకు తాటి వనరులను అందుబాటులో ఉంచేందుకు వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. అంతరించిపోతున్న తాటి చెట్లను కాపాడేందుకు ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న డీఎఫ్ఓ టి. చక్రపాణి గారికి అటవీ శాఖ సిబ్బంది, వన సంరక్షణ సమితి సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.దుర్గం బీట్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అడవులను, ముఖ్యంగా తాటి చెట్లను సంరక్షించాలని, అడవుల్లోని చెట్లను నరికివేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అటవీ శాఖ అధికారులు కోరారు. “అడవిని కాపాడుదాం -- తాటి చెట్లను రక్షిద్దాం -- భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందిద్దాం” అని పిలుపునిచ్చ



# ఆర్టీసీ ప్రయాణికులకు బస్ స్టాప్ సమస్యలను నివారించండి తలపా దామోదరం రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్
శ్రీకాళహస్తి నుండి తిరుపతి వైపు వెళ్లే ఏపీఎస్ఆర్టీసీ బస్సులను శ్రీకాళహస్తి పట్టణ పరిధి అయినటువంటి మిట్టకండ్రిగ వరకు బస్సులను ఆపాలని కాంగ్రెస్ పార్టీ తరఫున శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఆర్టీసీ ప్రయాణికులకు బస్ స్టాప్ సమస్యలను నివారించండి తలపా దామోదరం రెడ్డి. శ్రీకాళహస్తి నుండి తిరుపతి వైపు వెళ్లే ఏపీఎస్ఆర్టీసీ బస్సులను శ్రీకాళహస్తి పట్టణ పరిధి అయినటువంటి మిట్టకండ్రిగ వరకు బస్సులను ఆపాలని కాంగ్రెస్ పార్టీ తరఫున శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో మేనేజర్ రేవతి కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నేతలు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రమునకు దేశం నలువైపుల నుంచి వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనార్థం విచ్చేస్తూ మరల తిరుగు ప్రయాణం సమయంలో శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్



వద్ద బస్సు దిగి రైలు ఎక్కే ప్రయాణికులు మరియు తిరుపతి కి వృతి,వైద్యం,విద్య కొరకు వెళ్ళే ప్రయాణికులు రైల్వే స్టేషన్, హౌసింగ్ బోర్డు,మిట్ట కండ్రిగ వద్ద బస్సులు ఆపకపోవడంతో నిత్యం వేలాది మంది ప్రయాణికులు భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం తోపాటు సమయానికి వారి ప్రయాణ గమ్యాన్ని చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కావున వెనువెంటనే సమస్యను పరిష్కరించి రైల్వే స్టేషన్, మిట్ట కండ్రిగ వద్ద ఆర్టీసీ బస్సులను ఆపి ప్రయాణికులకు సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరగా డిపో మేనేజర్ రేవతి సానుకూలంగా స్పందించి సమస్యను పై అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగూరఅయ్యా, ముని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ రేవతి కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నేతలు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రమునకు దేశం నలువైపుల నుంచి వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనార్థం విచ్చేస్తూ మరల తిరుగు ప్రయాణం సమయంలో శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ వద్ద బస్సు దిగి రైలు ఎక్కే ప్రయాణికులు మరియు తిరుపతి కి వృతి,వైద్యం,విద్య కొరకు వెళ్ళే ప్రయాణికులు రైల్వే స్టేషన్, హౌసింగ్ బోర్డు,మిట్ట కండ్రిగ వద్ద బస్సులు ఆపకపోవడంతో నిత్యం వేలాది మంది ప్రయాణికులు భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం తోపాటు సమయానికి వారి ప్రయాణ గమ్యాన్ని చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కావున వెనువెంటనే సమస్యను పరిష్కరించి రైల్వే స్టేషన్, మిట్ట కండ్రిగ వద్ద ఆర్టీసీ బస్సులను ఆపి ప్రయాణికులకు సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరగా డిపో మేనేజర్ రేవతి గారు సానుకూలంగా స్పందించి సమస్యను పై అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగూరఅయ్యా, ముని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలో ముదిరిన విభేదాలు

## ప్రశ్నిస్తే బహిష్కరణేనా..? టీడీపీలో వేణునాయుడు ధ్వజం

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
వాకాడు మండల టీడీపీలో బహిష్కరణ వ్యవహారం రాజకీయ వేడిని రాజేసింది.తనపై బహిష్కరణ తీర్మానం చేయడాన్ని టీడీపీ సీనియర్ నేత మన్నేపల్లి వేణునాయుడు తీవ్రంగా తప్పుబట్టారు. పార్టీ, ప్రజా సమస్యలపై ప్రశ్నించినందుకే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.“ నన్ను బహిష్కరించడానికి నాకేం పదవి ఉంది..? పార్టీ సభ్యత్వం తప్ప. నా సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం మీకెక్కడిది..? నేను నికార్సైన టీడీపీ కార్యకర్తను. చచ్చేంత వరకు టీడీపీతోనే ఉంటా’’ అని వేణునాయుడు స్పష్టం చేశారు.

**పదవులన్నీ కొందరికేనా..?**

మండలంలో పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు కాకుండా, గతంలో వైసీపీతో ఉన్న కొందరికి ప్రాధాన్యం కల్పిస్తున్నారని వేణునాయుడు ఆరోపించారు. కొండాపురం ఆయకట్టు అధ్యక్ష పదవిని వైసీపీ నేతకు కట్టబెట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు. మండల అధ్యక్షుడిగా ఉంటూనే ఒకే వ్యక్తి మరో నాలుగు కీలక పదవులు అనుభవిస్తున్నారని, ఇలా పదవుల పంపకం ఎలా జరుగుతోందని నిలదీశారు. 2019 ఎన్నికల సమయంలో టీడీపీకి దూరమై వైసీపీలోకి వెళ్లిన కొందరిని తిరిగి పార్టీలోకి తీసుకొచ్చి కీలక బాధ్యతలు అప్పగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం పార్టీలో కీలక స్థానాల్లో కొనసాగుతున్న మెజారిటీ నేతలు గతంలో ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

**బిల్లుల వ్యవహారంపైనా ఆరోపణలు**

కొండాపురం పంచాయతీలో కాలువ పనులు పూర్తికాకుండానే ప్రభుత్వ నిధులకు సంబంధించిన బిల్లులు చేయించుకున్నారంటూ వేణునాయుడు ఆరోపించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయని, దీనిపై హైకోర్టును ఆశ్రయించానని తెలిపారు. అదేవిధంగా పర్సంటేజీల వ్యవహారాలకు పాల్పడి గత వైసీపీ



ప్రభుత్వ హయాంలో వైసీపీ నాయకులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు ఇప్పించారని ఆయన ఆరోపించారు. “తప్పులు చేస్తున్నది ఎవరు..? వైసీపీ నేతలకు వంత పాడుతున్నది ఎవరు..?” అంటూ తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. ప్రజా సమస్యలను ప్రశ్నిస్తే పార్టీ వ్యతిరేకమా..? మూలపడవ పంచాయతీలో నిరుపేదల ఇళ్ల కూల్చివేతలు, సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై తాను ప్రశ్నిస్తే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు ముద్ర వేయడం ఏమిటని వేణునాయుడు ప్రశ్నించారు.

“ప్రజా సమస్యలను ప్రస్తావించడం పార్టీ వ్యతిరేక కార్యకలాపం ఎలా అవుతుంది..? తప్పులు జరుగుతున్నాయని ప్రశ్నించినందుకే నాపై బహిష్కరణ తీర్మానం చేయడం హాస్యాస్పదం” అని అన్నారు. గత మూడు సంవత్సరాల్లో మండల టీడీపీలో కీలక నేతలుగా చెప్పుకుంటున్న వారు చేసిన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు, అక్రమాలను ఆధారాలతో నిరూపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. తనపై చేస్తున్న ఆరోపణలను కూడా ఆధారాలతో నిరూపించాలని డిమాండ్ చేశారు. వాకాడు మండల టీడీపీలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై పార్టీ అధిష్ఠానం సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వేణునాయుడు కోరారు.

# ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

ప్రజా భూమి ప్రతినిధి
గూడూరు,
గూడూరు నియోజకవర్గం అభివృద్ధికి, పేద ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న ఎమ్మెల్యే సునీల్ అన్న పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని చిల్లకూరు మండల తెలుగుదేశం



పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి హెచ్చరించారు. చిల్లకూరు మండలం వల్లిపేడులో జరిగిన వైయస్సార్సీపి నాయకుల సమావేశంలో ఆ పార్టీ సమన్వయకర్త బూదూరు గురవయ్య ఎమ్మెల్యే పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ వారు మండల నాయకులతో కలిసి చిల్లకూరులోని జ్యోతి వే బ్రిడ్జి వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక వైఎస్ఆర్సిపి నాయకులు పార్టీపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని, అభివృద్ధి ఏ ప్రభుత్వంలో జరుగుతుందో ప్రజలకు బాగా తెలుసునని,పెన్షన్ల నమోదులో ప్రజలకు అన్యాయం జరుగుతుందని మాట్లాడారని, ఏ గ్రామంలో అన్యాయం జరిగిందో నిరూపిస్తే సంతోషిస్తామని, కూటమి ప్రభుత్వంలో పేదలకు న్యాయం తప్ప అన్యాయం జరిగే ప్రసక్తే లేదని, అన్యాయాలు, వెన్నుపోట్లు మీ ప్రభుత్వంలోనే జరిగాయని, ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే పద్ధతిని మానుకోవాలని, ఎమ్మెల్యే సునీల్ అన్న మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని మరొక సారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నెలటూరు చిరంజీవి, పెనుబోలు జానకిరామిరెడ్డి, లైవ్ స్టాక్ డైరెక్టర్ గుండాల లీలావతి, గూడూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రావుల వెంకటేశ్వర్లు గౌడ్,కమ్మ వారిపాలెం మాజీ సర్పంచ్ చిట్టేటి నారాయణ, పెజ్జాయి ప్రవీణ్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,కీరవాణి, త్రివిక్రమ్, వెంకటేశ్వర్లు నాయుడు, వెంకట కృష్ణయ్య,గుండాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# శింగనమల కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల సిబ్బందిపై ఫిర్యాదు

### విద్యార్థినీలను ప్రియదర్శిని మాధవిని వేధిస్తున్నారని తండ్రి ఆరోపణ..

### కలెక్టర్‌కు వినతి



ప్రజా భూమి శింగనమల
శింగనమల మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న మాధవి ప్రియదర్శిని విద్యార్థులను పాఠశాల సిబ్బంది వేధింపులకు గురిచేస్తున్నారని ఆమె తండ్రి రామాంజనేయులు ఆరోపించారు. ఈ విషయంపై తన కుమార్తెకు న్యాయం చేయాలని కోరుతూ అనంతపురం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పోతరాజు కాలువ గ్రామానికి చెందిన రామాంజనేయులు తన ఫిర్యాదులో.. పాఠశాలలో తన కూతుర్లను ఇద్దరినీ ప్రియదర్శిని మాధవిని సిబ్బంది మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థినికి ఎదురవుతున్న ఇబ్బందులపై సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని కోరారు. తన కుమార్తెకు న్యాయం చేయడంతో పాటు, ఆరోపణలు నిజమని విచారణలో తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను రామాంజనేయులు కోరారు. విద్యార్థినుల భద్రత, సంక్షేమంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

# అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాల్సిందే

## నష్టపోయిన రైతులను కూలీలను తక్షణమే ఆదుకోవాలి - మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్

## ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్

ప్రజా భూమి శింగనమల

భారత కమ్యూనిస్టు పార్టీ అద్వర్యంలో కరువు దీక్షలు మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం దగ్గర సోమవారం సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్ అధ్యక్షతన ప్రారంభ మయ్యాయి దీక్షలకు మద్దతుగా వైస్సార్ సీపీ శింగనమల సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ వైస్సార్ సిపి రాష్ట రైతు విబాగం రాష్ట్ర అద్యక్షులు తరిమెల వంశీ గోకుల్ రెడ్డి ,వైస్సార్ సిపి రాష్ట రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బోమ్మన శ్రీరామ్ రెడ్డి,సీపీఐ రైతు సంఘము జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్పయాదవ్ ముఖ్య అథితులుగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా వ్యాప్తంగా రైతు పరిస్థితులపై ఎండిపో తున్న పంట పోలాలను బోరు బావులను ప్రత్యక్షంగా చూశాం, రైతులందరు కన్నిటి పర్యం తమవుతున్నారు.వేసిన పంటలు చేతికోచ్చే పరిస్థితి లేదు.పండ్ల తోటలు కాయగూరల పంటలు కూడ అనావృష్టికి గురై బోరుబావుల్లో నీరు అడుగంటి పోవడంతో రైతులను అదుకోవాలనే తపన అరాటం తప్ప వేరే అలోచనేలేదు. తక్షణమే శింగనమలని యోజక వర్గం లోని అన్ని మండలాలతో పాటు జిల్లాలోని 31మండలాలను కరువు,మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరువును జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనంతపురం జిల్లా రైతంగాన్ని, ప్రజలను ఆదుకోవాలి.కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలి గ్రామీణ ప్రాంతాల్లో అవసరం ఉన్న ప్రతి గ్రామం లోనూ ఉచిత తాగునీటి సౌకర్యం కల్పించాలి. పశువులకు పశుగ్రాసం అందించేందుకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలి కరువు రైతులకు అన్ని రకాల బ్యాంకు రుణాలను రద్దు చేయాలి గ్రామీణ ప్రాంత కూలీలకు ఎలాంటి షరతులు లేకుండా ఉపాధి హామీ పనులను కల్పించాలి గ్రామీణ ప్రాంతాల్లో చిన్న సన్నగా రైతులకు కూలీలకు కరువు పెన్షన్లు ఇవ్వాలి పంట నష్టపరిహారం ఇవ్వడంతో పాటు పంటల బీమాను అమలు చేయాలి అన్ని చెరువులకు నీళ్లు ఇవ్వాలి రైతులను అన్ని వర్గాల వారిని ఆదుకోవాలి. ఈ కార్యక్రమములో సీపీఐమండల సహాయ కార్యదర్శి,చికెన్ బాషా, నారప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులుముని స్వామి, రామసుబ్బారెడ్డి, వైస్సార్ సిపినాయకులు, బండ్లపల్లిప్రతాప్, మధురెడ్డి, ఎన్.వి,నారాయణ, చక్రపాణిరెడ్డి, దాసరి వెంకటరమణ, బాస్కర్ రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, వెంకటనారాయణ, గోపాల్ ,రామక్రిష్ణానాయక్, వెంకటరాముడు తదితరులుపాల్గొన్నారు.




# వీఆర్ఏల న్యాయపోరాటానికి యూటీయూసీ మద్దతు-పే స్కేల్ అమలు చేయాలి

## -వన్‌టైం సెటిల్‌మెంట్‌తో పదోన్నతులు కల్పించాలి -యూటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఏ.శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పదేళ్లుగా వేతనాల పెంపు లేక పదోన్నతులు, పే స్కేల్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (యూటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి ఏ.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం హిందూపురం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేపట్టిన ఆందోళనకు యూటీయూసీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 19,359 మంది గ్రామ రెవెన్యూ సహాయకులు ప్రజలతో నిత్యం మమేకమై గ్రామాల్లో ఉంటూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని తెలిపారు. భూ రికార్డుల నిర్వహణ, సాగు లెక్కల సేకరణతోపాటు వరదలు, తుపాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు సహాయం చేయడంలో వీఆర్ఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల గడపగడపకు తీసుకెళ్లడం లోనూ వారు నిరంతరం సేవలందిస్తున్నారని పేర్కొ న్నారు. పేరుకు పార్ట్‌టైం ఉద్యోగులుగా పేర్కొం టున్నప్పటికీ 24 గంటలూ గ్రామాలు, మండల కేంద్రాల పరిధిలో విధులు నిర్వహించాల్సి వస్తోందన్నారు. అయితే గత పదేళ్లుగా వేతనాలను పెంచకపోవడం దారుణమన్నారు. 2018లో పెంచిన వేతనాలే ఇప్పటికీ కొనసాగుతున్నాయని, నెలకు కేవలం రూ.10,500తో కుటుంబాలను ఎలా పోషించు కోవాలని ప్రశ్నించారు. వీఆర్ఏలకు తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని, అర్హత ఉన్న వారికి వన్‌టైం సెటిల్‌మెంట్ ద్వారా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి తండ్రుల స్థానంలో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులను గుర్తించి వీఆర్ఏలుగా నియమించాలని కోరారు. నైట్ వాచ్ లు లేకుండా వీఆర్ఏలతో రాత్రి వేళల్లో విధులు నిర్వహించించడం చట్టవిరుద్ధమని, ఈ విధానాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రం తెలంగాణలో వీఆర్ఏలకు పే స్కేల్ తదితర ప్రయోజనాలు అమలు చేస్తున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం వారి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. వీఆర్ఏలు చేస్తున్న న్యాయపోరాటానికి యూటీయూసీ అండగా ఉంటుందని, వారి డిమాండ్లు నెరవేరే వరకు పోరాటానికి సంపూర్ణ మద్దతు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు.




# బైబై..గణేశ..వెళ్లొస్తా.. -గణపయ్యకు ఘన వీడ్కోలు

- గుడ్డం కోనేరుకు పోటెత్తిన భక్తజనం -హెలికాప్టర్ నుంచి గరిడి గణేష్‌పై పుష్పవర్షం
- కులమతాలకు అతీతంగా పాల్గొన్న భక్తులు
- భారీ బందోబస్తు మధ్య రెండు రోజుల పాటు ప్రశాంతంగా నిమజ్జనం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఏడు రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథులకు హిందూపురం పట్టణ ప్రజలు ఆది, సోమవారాల్లో ఘనంగా వీడ్కోలు పలికారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కొలువుదీరిన వందలాది వినాయక ప్రతిమలు భక్తుల జేజేల మధ్య శోభాయాత్రగా గుడ్డం కోనేరుకు చేరుకున్నాయి. డప్పులు, వాయిద్యాలు, నృత్యాలతో శోభాయాత్ర సాగగా.. గణపయ్య నామస్మరణతో ప్రధాన రహదారులు హోరెత్తాయి. అశేష జనవాహిని నడుమ విగ్రహాలను గుడ్డం కోనేరులో నిమజ్జనం చేశారు. గత లోటుకు ఈ ఏడాది కూడా తెరపడని పరిస్థితి. గతంలో సాయంత్రం సమయానికే పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలు శోభాయాత్రలో పాల్గొనేవి. అయితే గత మూడేళ్లుగా సాయంత్రం ఆరు గంటలు దాటినా అనేక ప్రాంతాల నుంచి విగ్రహాలు శోభాయాత్రకు చేరుకోకపోవడంతో వేడుకల సందడి తగ్గిపోయేది. ఈ ఏడాది సాయంత్రం సమయానికే అన్ని ప్రాంతాల నుంచి ప్రతిమలు శోభాయాత్రలో పాల్గొనేలా జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. అయితే క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయం, పర్యవేక్షణలో లోపాల కారణంగా ఆశించిన స్థాయిలో కార్యరూపం దాల్చలేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

హెలికాప్టర్ నుంచి పుష్పవర్షం

రైల్వే రోడ్డులో ఏర్పాటు చేసిన 50 అడుగుల ఎత్తైన గరిడి గణేష్ విగ్రహం శోభాయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గరిడి గణేష్ కమిటీ ఏర్పాటై 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. బెంగళూరు నుంచి హెలికాప్టర్‌ను తెప్పించి గణపతి విగ్రహంపై పుష్పాభిషేకం చేశారు. ఆకాశం నుంచి పూలవర్షం కురుస్తుండగా ఆ దృశ్యాలను చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో రైల్వే రోడ్డు పరిసరాలు జనసందోహంతో సందడిగా మారాయి. గణనాథుడికి జేజేలు పలుకుతూ భక్తులు ఉత్సాహంగా శోభాయాత్రలో పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కమిటీ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**భక్తులకు మున్సిపల్ సౌకర్యాలు**

గుడ్డం కోనేరు వద్ద నిమజ్జనానికి వచ్చే భక్తులకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో అవసరమైన సౌకర్యాలు కల్పించారు. మున్సిపల్ కమిషనర్ వి.మల్లికార్జున ఆధ్వర్యంలో అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్, మున్సిపల్ ఇంజినీర్లు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. కోనేరు వద్ద ప్రత్యేక క్రేన్లను ఏర్పాటు చేసి విగ్రహాలను సురక్షితంగా నిమజ్జనం చేసేలా చర్యలు చేపట్టారు. భక్తుల కోసం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు, మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్‌కుమార్, కమిషనర్ మల్లికార్జున, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది నిమజ్జన ఏర్పాట్లలో పాల్గొన్నారు. టీడీపీ, వైసీపీ నాయకులతో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు కోనేరు వద్ద నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.



**కులమతాలకు అతీతంగా..**

వినాయక నిమజ్జన కార్యక్రమం కులమతాలకు అతీతంగా సోదరభావాన్ని చాటింది. మైనార్టీ నాయకులు, వివిధ మసీదుల ముతవల్లీలు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. మైనార్టీ నాయకుడు ఉమర్ ఫారూఖ్‌ఖాన్ ఆధ్వర్యంలో భక్తులకు పండ్లు, మంచినీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు. క్రైస్తవ సంఘం నాయకులు మింటు, ఉదయ్ ఆధ్వర్యంలో సి అండ్ ఐజి చర్చిలో బందోబస్తు విధుల కోసం వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి అల్పాహారం అందించారు. పట్టణంలోని పలుచోట్ల భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

**భారీ బందోబస్తు మధ్య..**

నిమజ్జనాన్ని పురస్కరించుకుని జిల్లాలో సమస్యాత్మక ప్రాంతంగా ఉన్న హిందూపురంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, అదనపు ఎస్పీ కేవీ మహేష్, హిందూపురం, పెనుకొండ డీఎస్పీల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. గుడ్డం కోనేరు వద్ద ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు. బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. రహమత్‌పురం, సీపీఐ కాలనీ, హసనాబాద్, ఆర్టీసీ కాలనీ, చిన్నమార్కెట్, ముక్కడిపేట, కట్టకింద, ఆర్ఫీజీటీ రోడ్డు తదితర ప్రాంతాల్లో ఎస్పీ స్వయంగా పర్యటించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ కేవీ మహేష్, సీఐలు ప్రసాద్‌బాబు, ఆంజనేయులు, అబ్దుల్ కరీం, జనార్దన్ తదితరులు, పలువురు సీఐలు, ఎస్ఐలు, భారీ సంఖ్యలో పోలీసు సిబ్బంది, రెండు వజ్ర వాహనాలతో బందోబస్తు నిర్వహించారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

# తుది ఓటర్ల జాబితా విడుదల

## -52 వార్డుల్లో 1,31,427 మంది ఓటర్లు

## -ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల వివరాలు పొందుపరిచిన అధికారులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పురపాలక సంఘం ఎన్నికల ప్రక్రియలో మరో కీలక ఘట్టం పూర్తయింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల వివరాలతో కూడిన తుది ఓటర్ల జాబితాను సోమవారం అధికారులు విడుదల చేశారు. 52 వార్డులతో కూడిన హిందూపురం పురపాలక సంఘంలో మొత్తం 1,31,427 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు, జిల్లా కలెక్టర్ ఆమోదంతో తుది జాబితాను సంబంధిత అన్ని కార్యాలయాల్లో ప్రజల పరిశీలనార్థం ప్రదర్శించారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం టౌన్ ప్లానింగ్ అధికారి అబ్దుల్ సత్తార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నిజాముద్దీన్ తుది ఓటర్ల జాబితాను విడుదల చేశారు. ఇప్పటికే ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా చేసుకుని రిజర్వేషన్లకు సంబంధించిన వివరాలను సేకరించిన విషయం తెలిసిందే. హిందూపురం పురపాలక సంఘంలో వార్డుల సంఖ్య 38 నుంచి 52కు పెరిగిన నేపథ్యంలో ఓటర్ల జాబితా, వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియకు ప్రాధాన్యత ఏర్పడింది. తుది ఓటర్ల జాబితా ప్రచురణతో పురపాలక ఎన్నికల ప్రక్రియలో మరో దశ పూర్తయినట్లయింది. జాబితాలో తమ పేరు, ఓటరు వివరాలతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా వర్గాలకు సంబంధించిన వివరాలను ప్రజలు సంబంధిత కార్యాలయాల్లో పరిశీలించుకోవచ్చని అధికారులు తెలిపారు.



# రెండు గ్రామాలకు ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్త పోస్టులకు దరఖాస్తు చేసుకోండి



వైద్యాధికారి విష్ణుమూర్తి. ప్రజాభూమి, పుట్లూరు. పుట్లూరు మండలంలోని జంగం రెడ్డిపల్లి మరియు మడ్డిపల్లి గ్రామాలకు ఖాళీగా ఉన్న రెండు ఆశా కార్యకర్త పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసినదిగా పుట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి విష్ణుమూర్తి తెలిపారు. అప్లికేషన్ల కొరకు పుట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సంప్రదించాలని అప్లికేషన్లను ఈనెల 21వ తారీకు నుంచి 24 వ తారీకు సాయంత్రం నాలుగు గంటల వరకు సేకరిస్తున్నట్లు వైద్యాధికారి తెలిపారు.

# నింకంపల్లిలో పోషణ మహోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపల్ పరిధిలోని నింకంపల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ సుధా వరలక్ష్మి మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన పిల్లలే సమాజానికి పునాది అన్నారు. చిన్నారుల పౌష్టికాహారం ఎంతో కీలకమని ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు సమతుల్యమైన ఆహారం అందించాలని తెలిపారు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే బాలామృతం, పాలు, గుడ్లు ప్రతిరోజు పిల్లలకు అందేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలను క్రమం తప్పకుండా అంగనవాడికేంద్రాలకు పంపించాలని, అక్కడ అందించే మధ్యాహ్న భోజనం పాలు, గుడ్లు వంటి పౌష్టికాహారాన్ని పిల్లలు సక్రమంగా తీసుకునేలా చూడాలన్నారు. పిల్లలు ఆరోగ్యవంతులుగా ఎదగడానికి తల్లిదండ్రులు, అంగన్వాడీ కార్యకర్తలు, సమాజంలోప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నేటి సరైన పోషణ రేపటి ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శాంతి, అంగన్వాడి కార్యకర్తలు శైలజ, అనిత, వాణి, లక్ష్మి రత్నకుమారి, నిర్మల, భారతి, అంగన్వాడివిద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# 77వ కేంద్ర సిల్క్ బోర్డు వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతపురం ఎంపీ అంబికా

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

కర్ణాటక రాజధాని బెంగళూరులోని డా. బాబు రాజేంద్ర ప్రసాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం నిర్వహించిన కేంద్ర సిల్క్ బోర్డు 77వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో కేంద్ర సిల్క్ బోర్డు సభ్యులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్, కేంద్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు (మీఎస్‌ఎంఈ), కార్మిక ఉపాధి శాఖ సహాయ మంత్రి శ్రీమతి శోభా కరంద్లాజే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలో పట్టుగూళ్ల ఉత్పత్తిని విస్తృతస్థాయిలో పెంచి, ప్రపంచంలోనే మన దేశాన్ని పట్టు ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పట్టు రైతుల సమస్యలను తెలుసుకుని, వారికి అవసరమైన సహాయం అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. పట్టు పరిశ్రమ అభివృద్ధితో రైతులకు మెరుగైన ఆదాయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.






# పోషణతోనే తల్లి.. బిడ్డల భవిష్యత్

## నాగులగుడ్డం తండాలో పోషణ్ మాసం అవగాహన

## -ఐసీడీఎస్ సీడీపీఓ లలితమ్మ



ప్రజా భూమి శింగనమల

పోషకాహారంతోనే తల్లి, బిడ్డల ఆరోగ్యకరమైన భవిష్యత్ సాధ్యమని ఐసీడీఎస్ సీడీపీఓ లలితమ్మ తెలిపారు. నాగులగుడ్డం తండాలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మాసం--2026 అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు, కిశోర బాలికలకు పోషకాహారం, సమతుల్య ఆహారం, బాలల ఎదుగుదలపై అవగాహన కల్పించారు. వైవిధ్యభరిత పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేసి, ఆహారంలో ప్రోటీన్లు, పోషక విలువల ప్రాధాన్యతను వివరించారు.'అంగన్‌వాడీ--మన బాధ్యత' నినాదంతో తల్లి, బిడ్డల ఆరోగ్యం, బాలల వికాసంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీడీపీఓ తెలిపారు. ఐసీడీఎస్ సీడీపీఓ లలితమ్మ ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఫక్రుద్దీన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్పనా అంగన్వాడి టీచర్లు జయలక్ష్మి లక్ష్మీదేవి రోగెమ్మ, నాయకులు సుదర్శన్ నాయక్ లక్ష్మణ్ నాయక్, ప్రధాన ఉపాధ్యాయురాలు మహేంద్ర మణి , హెల్త్ ఎడ్యుకేటర్ రామాంజనేయులు తాండ కాలనీవాసులు,ఐ సి డి ఎస్ లబ్ధిదారులు పాల్గొనటం జరిగింది

# డీజే ఆపేశారని గణపతిని రోడ్డుపైనే వదిలేశారు..!!

## -విగ్రహాన్ని ఎంజిఎం మైదానంలో కరిగించిన అగ్నిమాపక సిబ్బంది-వాహనాన్ని సీజ్ చేసిన వన్‌టౌన్ పోలీసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

వినాయక నిమజ్జన శోభాయాత్రలో డీజేను పోలీసులు ఆపేయడంతో ఆగ్రహానికి గురైన నిర్వాహకులు ఏకంగా గణపతి విగ్రహాన్ని నిమజ్జనం చేయకుండా వాహనంతో సహా రోడ్డుపైనే వదిలేసి వెళ్లిపోయిన ఘటన హిందూపురంలో ఆదివారం రాత్రి కలకలం రేపింది. శ్రీకంఠపురం ప్రాంతానికి చెందిన వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకొచ్చిన నిర్వాహకులు రాత్రి 11 గంటల సమయంలో పోలీసుల ఆంక్షల మేరకు డీజేను నిలిపివేశారు. అనంతరం డీజే ఆపేయడంపై ఆగ్రహంతో విగ్రహాన్ని నిమజ్జనం చేయకుండా వాహనంతో సహా రోడ్డుపైనే వదిలేసి వెళ్లిపోయారు. విగ్రహంతో ఉన్న వాహనం రోడ్డుపైనే ఉండిపోవడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు వాహనం గురించి ఆరా తీశారు. ఎవరు ఆచూకీ చెప్పకపోవడంతో జిల్లా ఎస్పీ సూచనల మేరకు స్థానిక పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా వాహనాన్ని ఎంజీఎం మైదానంలోకి తరలించారు. సోమవారం ఉదయం అగ్నిమాపక సిబ్బంది సహాయంతో ఆ విగ్రహాన్ని అగ్నిమాపక యంత్రం ద్వారా కరిగించారు. అనంతరం విగ్రహాన్ని వదిలేసి వెళ్లిన వాహనాన్ని వన్‌టౌన్ పోలీసులు సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు ముందస్తుగా పలు ఆంక్షలు విధించారు. ఇందులో భాగంగా రాత్రి 11 గంటల తర్వాత డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ డీజే ఆపేయడంపై నిర్వాహకులు ఈ విధంగా వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది.



# పెరవలి నుంచి బీజేపీలోకి చేరికలు

## పి. రామాంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్సీ కుటుంబాలు పార్టీలో చేరిక

ప్రజా భూమి శింగనమల

శింగనమల మండలం పెరవలి గ్రామానికి చెందిన సుమారు 20 ఎస్సీ కుటుంబాలు సోమవారం బీజేపీలో చేరాయి. శింగనమల ఆత్మా రామాలయంలో జరిగిన కార్యక్రమంలో ఏపీ బీజేపీ ఎస్సీ మోర్చా స్టేట్ మీడియా ఇన్‌చార్జి పి. రామాంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకుని వారు బీజేపీలో చేరారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహనతో పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఎస్సీ వర్గాల విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి సంబంధించిన పథకాలను అర్హులకు చేరేలా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దకుంట వెంకటేష్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోట సూర్యప్రకాశ్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ఇన్‌చార్జి ఏనుముల రామకృష్ణ, ఎస్సీ మోర్చా స్టేట్ సోషల్ మీడియా కో-కన్వీనర్ జయరాం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు దామోదర్, శింగనమల మండల అధ్యక్షుడు బొమ్మన ఓబిరెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల శ్రీనివాసులు, బుక్కరాయసముద్రం మాజీ సర్పంచ్ అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ నేతలపై మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం

### డీఎస్సీ నియామకాలు పారదర్శకంగా నిర్వహించాం



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైఎస్సార్‌సీపీ నేతలు చేస్తున్న విమర్శలను మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నియామక ప్రక్రియను నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు. డీఎస్సీ నియామకాలపై వైఎస్సార్‌సీపీ చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన ఉద్రిక్తతకు దారితీసింది.ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని మంత్రి ఆరోపించారు. ఉపాధ్యాయులపై రాళ్లు, రాడ్లు, వాటర్ బాటిళ్లతో దాడులకు పాల్పడటం సరికాదని అన్నారు. శాప్ కార్యాలయంపై వైసీపీ నాయకులు దాడికి యత్నించడం అత్యంత హేయమైన చర్యగా అభివర్ణించారు.రాష్ట్రంలో క్రీడాకారులు, ఉద్యోగులను అవమానించడం వైసీపీ ప్రభుత్వ హయాంలో అలవాటుగా మారిందని మంత్రి విమర్శించారు. ఐదేళ్లపాటు ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ చేపట్టని వారు ప్రస్తుతం డీఎస్సీ నియామకాలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు.డీఎస్సీ నియామకాల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని ప్రభుత్వం చెబుతుండగా, స్పోర్ట్స్ కోటా నియామకాలపై వైఎస్సార్‌సీపీ పలు ఆరోపణలు చేస్తోంది. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని ఆ పార్టీ డిమాండ్ చేస్తోంది. మరోవైపు స్పోర్ట్స్ కోటా ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు తమ నియామకాలు మెరిట్ ఆధారంగానే జరిగాయని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జగన్‌రెడ్డిపై కూడా మంత్రి తీవ్ర విమర్శలు చేశారు. పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ ఆరోపణలు చేశారు. అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత వాస్తవాలు, అధికారిక ఆధారాలు వెల్లడికావాల్సి ఉందన్నారు. వైసీపీ నేతలు శాప్ కార్యాలయం వద్దకు వెళ్లి నిరసన చేపట్టడం అనాగరికమని మంత్రి విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలను పరిష్కరించుకోవాలని, ప్రభుత్వ నియామక ప్రక్రియపై ఆరోపణలు ఉంటే ఆధారాలతో చర్చకు రావాలని ఆయన సూచించారు.



# ప్రజల ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో మంత్రి కొల్లు రవీంద్ర

### డ్రైనేజీ సమస్యను పరిశీలించి.. పార పట్టి మురుగు తొలగించిన మంత్రి

మచిలీపట్నం: ప్రజాభూమి ప్రతినిధి

ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపేందుకు మంత్రి కొల్లు రవీంద్ర స్వయంగా రంగంలోకి దిగారు. మచిలీపట్నంలోని తోటవారితుళ్ల సెంటర్‌లో డ్రైనేజీ సమస్యపై స్థానికులు మంత్రి దృష్టికి ఫిర్యాదు చేయడంతో ఆయన అక్కడికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న విషయాన్ని స్థానికులు మంత్రికి వివరించారు. దీంతో సమస్య



తీవ్రతను పరిశీలించిన మంత్రి.. మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులను స్వయంగా పర్యవేక్షించారు. ఈ క్రమంలో పార పట్టి చెత్తను తొలగిస్తూ పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు.ప్రజలు పదేపదే ఫిర్యాదు చేస్తున్నప్పటికీ సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం వహించడంపై సంబంధిత అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన పారిశుధ్య సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ప్రజల ఫిర్యాదులను కార్యాలయాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం ద్వారా అధికార యంత్రాంగం ప్రజలకు మరింత చేరువగా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు.

# తెలుగు వారి గుండె చప్పుడు గురజాడ

### ఆధునిక తెలుగు సాహిత్యానికి దిక్సూచి: డా. బి. ధన్వంతరి ఆచార్య



మచిలీపట్నం: ప్రజాభూమి ప్రతినిధి

ఆధునిక తెలుగు సాహిత్యానికి గురజాడ అప్పారావు దిక్సూచి వంటివారని సాహితీవేత్త డా. బి. ధన్వంతరి ఆచార్య అన్నారు. సోమవారం స్థానిక బుట్టాయిపేట వివేకానంద మందిరంలో బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మహాకవి గురజాడ అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.తొలుత గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో డా. బి. ధన్వంతరి ఆచార్య మాట్లాడుతూ గురజాడ సాహిత్య విశిష్టతను, సమాజంపై ఆయన రచనల ప్రభావాన్ని వివరించారు. తెలుగు సాహిత్యానికి గురజాడ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ సామాన్య ప్రజలు మాట్లాడే భాషలోనే సాహిత్యం ఉండాలని చాటి చెప్పి, తన రచనల ద్వారా ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని కలిగించిన యుగకర్త గురజాడ అప్పారావు అని అన్నారు. 'కన్యాశుల్కం', 'దిద్దుబాటు', 'ముత్యాల సరాలు', 'పూర్ణమ్మ' వంటి ఆయన రచనలు నేటికీ తెలుగు ప్రజల మదిలో చెరగని ముద్ర వేశాయని తెలిపారు.రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ విజయవాడ బ్రాంచ్ మేనేజర్ గొర్తి శ్రీనివాసరావుతో పాటు బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు మోపర్తి సుబ్రమణ్యం, పి.ఎస్.ఎస్.ఆర్. శర్మ, కె.ఆర్.కె.ఎం. భవిష్య, సింగరాజు గోవర్ధన్, దూళిపాళ శ్రీరామచంద్రమూర్తి, ఎం.వి.ఎస్.ఆర్.కె. మూర్తి, రఘు తదితరులు పాల్గొన్నారు.

# కప్తాను పాలెం లో వైభవంగా గణనాథని నిమజ్జనోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి అవనిగడ్డ

మోపిదేవి మండలం పెదప్రోలు పంచాయతీ శివారు కప్తాను పాలెం అంబేద్కర్ నగర్లో వినాయక చవితి మహోత్సవాలలో భాగంగా శ్రీ స్వామివారి నిమజనం కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. అధిక సంఖ్యలో విచ్చేసిన భక్తులు జై గణేశా అనునీనాధాలతో స్వామివారి ఊరేగింపు పురవీధులలో కొనసాగింది. తీన్మార్ వాయిద్యాలు నడుమ స్వామివారు ఊరేగింపుగా వస్తుండగా గ్రామస్తులు కొబ్బరికాయలు పసుపు కుంకుమలు సమర్పించారు సమీపంలోని మోపిదేవి వార్పు వద్ద ఉన్న కృష్ణా నదిలో గణనాథ నిమజ్జనోత్సవ కార్యక్రమంలో శాస్త్రవేత్తంగా నిర్వహించారు ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు . ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు కమిటీ కుర్రోళ్ళు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.





# సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### 'మీకోసం' కార్యక్రమంలో ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్న కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం: ప్రజాభూమి ప్రతినిధి

ప్రజల నుంచి అందుతున్న అర్జీలు, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం చూపే లక్ష్యంతో సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్, డీఆర్వో కే. శ్రీధర్‌రెడ్డి, కేఆర్ఆర్‌సీ ఎస్‌డీసీ పి. నీలకంఠేశ్వరరెడ్డి, డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావుతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అర్జీని స్వయంగా స్వీకరించిన కలెక్టర్, సమస్యకు సంబంధించిన వివరాలను అర్జీదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అక్కడికక్కడే సూచనలు చేశారు.అర్జీలను స్వీకరించడంతోనే బాధ్యత ముగిసినట్లు భావించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదుపై నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం అవసరమైతే సంబంధిత అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పంచాయతీ భూమిని పరిరక్షించాలిమొవ్వ మండలం భట్లపెనుమర్రు గ్రామ పంచాయతీకి దాతలు గతంలో దానంగా ఇచ్చిన 2.44 ఎకరాల భూమిని పంచాయతీ ఆధీనంలోకి తీసుకుని గ్రామాభివృద్ధికి వినియోగించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ మాజీ సర్పంచ్ కొడాలి దయాకర్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. భూమిని పంచాయతీ అధికారికంగా స్వాధీనం చేసుకుని సాగుకు వినియోగిస్తే ఏటా సుమారు రూ.80 వేల నుంచి రూ.90 వేల వరకు ఆదాయం సమకూరే అవకాశం ఉందని తెలిపారు. గ్రామ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులకు తగిన




ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ప్రభుత్వ భూమి ఆక్రమణ తొలగించాలిపమిడిముక్కల మండలం గురజాడ గ్రామానికి చెందిన అయూబ్‌ఖాన్ తాడంకి పరిధిలోని ఆర్.ఎస్. నంబర్ 30లో ఉన్న ప్రభుత్వ పంట కాలువ పోరంబోకు భూమిలో జరిగిన ఆక్రమణను తొలగించాలని కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. తాడంకికి చెందిన ఓ వ్యక్తి సుమారు 68 గజాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి రేకుల షెడ్డును నిర్మించారని పేర్కొన్నారు.మండల తహశీల్దార్ సర్వే నిర్వహించి, సదరు భూమి ప్రభుత్వ పంట కాలువ పోరంబోకు భూమిగా నిర్ధారించి, ఆక్రమణ తొలగింపునకు నీటిపారుదల శాఖకు నివేదిక పంపినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని అర్జీదారు తెలిపారు. ప్రభుత్వ పంట కాలువ భూమిలోని ఆక్రమణతో పాటు రేకుల షెడ్డును తొలగించి ప్రభుత్వ భూమిని పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్‌కుమార్, ఆర్‌అండ్‌బీ ఈఈ లోకేశ్వరరావు, మెప్మా పీడీ సాయిబాబు, ఎల్‌డీఎం సి. రవీంద్రారెడ్డి, మత్స్యశాఖ అధికారి అయ్యా నాగరాజా, ఐసీడీఎస్ పీడీ ఐ. విమల, వ్యవసాయశాఖ జేడీ జ్యోతిరమణి, డీపీఓ ఎం. ధనలక్ష్మి, సర్వే ఏడీ లక్ష్మణరావు, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్‌బాబు, స్వర్ణ గ్రామ–స్వర్ణ వార్డు సచివాలయాల నోడల్ అధికారి పద్మ, గిరిజన సంక్షేమశాఖ అధికారి ఫణి ధూర్జటి, హౌసింగ్ పీడీ వెంకట్రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# మహాగణపతికి 630 కిలోల మహా లడ్డూ

### మల్లయ్య స్వీట్స్ నుంచి మంగినపూడి సాగరతీరానికి వైభవంగా శోభాయాత్రవినాయక నామస్మరణలతో మార్మోగిన బందరు పురవీధులు





మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

మంగినపూడి సాగరతీరంలో కొలువుదీరిన 63 అడుగుల మహా మట్టి విజయగణపతికి భక్తులు అపూర్వ కానుక సమర్పించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 630 కిలోల భారీ మహా లడ్డూను ఆదివారం భక్తిశ్రద్ధలతో శోభాయాత్రగా మంగినపూడి సాగరతీరానికి తరలించారు. మహాగణపతికి నైవేద్యంగా సమర్పించేందుకు మల్లయ్య స్వీట్స్ అధినేత గౌర వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా ఈ భారీ లడ్డూను తయారు చేయించారు.రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాగణపతి ఉత్సవాల్లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మల్లయ్య స్వీట్స్ కార్ఖానా వద్ద మహా లడ్డూకు మంత్రి కొల్లు రవీంద్ర, సాగరతీర మహాగణపతి ఉత్సవ సేవా సమితి అధ్యక్షుడు చలమలశెట్టి నరసింహారావు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు.నామస్మరణల మధ్య శోభా యా త్రమహా లడ్డూను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచి శోభాయాత్రగా తరలించారు. మేళతాళాలు, భక్తిగీతాలు, వినాయక నామస్మరణలతో బందరు పురవీధులు మార్మోగాయి. శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయజయధ్వానాలు చేశారు. మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొనగా, మార్గమధ్యంలో పలుచోట్ల ప్రజలు శోభాయాత్రను ఆసక్తిగా తిలకించారు.జడ్పీ సెంటర్‌లో లడ్డూ అందజేతశోభా యాత్ర జడ్పీ సెంటర్‌కు చేరుకున్న అనంతరం సాగరతీర మహాగణపతి ఉత్సవ సేవా సమితి కోశాధికారి కొమరగిరి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు తాడేపల్లి మెహర్‌బాబుకు మల్లయ్య స్వీట్స్ అధినేత గౌర వెంకటేశ్వరరావు మహా లడ్డూను అందజేశారు. అనంతరం ప్రత్యేక వాహనంలో మంగినపూడి సాగరతీరంలోని మహాగణపతి వద్దకు లడ్డూను తరలించారు.భక్తులకు ప్రత్యేక ఆకర్షణ630 కిలోల మహా లడ్డూ మహాగణపతి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గణనాథునికి నైవేద్యంగా సమర్పించనున్న భారీ లడ్డూను చూసేందుకు జడ్పీ సెంటర్ వద్ద ప్రజలు ఆసక్తి కనబరిచారు. గణపతికి ప్రీతిపాత్రమైన మోదకాన్ని భారీ లడ్డూ రూపంలో సమర్పించడం పట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.మంగినపూడి సాగరతీరంలో ప్రతిష్ఠించిన 63 అడుగుల మహా మట్టి విజయగణపతి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. గణనాథుని సన్నిధి, సముద్రపు అలల సవ్వడి, భక్తుల గణపతి నామస్మరణలతో సాగరతీరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవా సమితి సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, మచిలీపట్నం మరింత అభివృద్ధి చెందాలని భక్తులు ప్రార్థించారు. భక్తి, సేవ, ఆధ్యాత్మికతల సమ్మేళనంగా మహాగణపతి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.



# సేవే పరమ ధ్యేయం

### విద్యార్థుల సేవా స్ఫూర్తికి అభినందనలు11 సేవా సంస్థలకు రూ.2.75 లక్షల ఆర్థిక సహాయం

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

విద్యతో పాటు విద్యార్థుల్లో సేవాభావం, మానవతా విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. స్టార్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులు సేకరించిన విరాళాల నుంచి 11 సేవా సంస్థలకు రూ.2,75,223 ఆర్థిక సహాయాన్ని అందించారు.ప్రతి ఏటా నిర్వహిస్తున్న 'సహాయపడుతున్న సేవా సంస్థలకు చేయూత' కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది కూడా స్టార్ విద్యా సంస్థలు, సికాన్స్, స్టార్ కళాశాల విద్యా ర్థులు సమష్టిగా విరాళాలు సేకరించారు. సేకరించిన మొత్తాన్ని సమాజ సంక్షేమం, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న 11 సంస్థలకు ఆర్థిక సహాయంగా అందించారు. ఒక్కో సంస్థకు రూ.25 వేల చొప్పున చెక్కులను అందజేశారు.కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతుల మీదుగా సేవా సంస్థల ప్రతినిధులకు చెక్కులను అందజేశారు.

# మేకవారిపాలెంలో విషసర్పం కలకలం



మచిలీపట్నం: ప్రజాభూమి ప్రతినిధి బందరు మండల పరిధిలోని మేకవారి పాలెం గ్రామంలో ఆదివారం విషసర్పం కలకలం రేపింది. గ్రామంలోని ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా ఉన్న నివాస ప్రాంతాల్లో పాము కనిపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.వెంటనే స్థానికులు మచిలీ పట్నం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సీహెచ్. సుజాత కు సమాచారం అందించారు. ఆమె వెంటనే స్పందించి ప్రజలకు ధైర్యం చెప్పడంతో పాటు విషయాన్ని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎం. రంజిత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. అధికారుల సూచనల మేరకు కృష్ణాజిల్లా కంకి పాడు మండలం జగన్నాథపురానికి చెందిన స్నేక్ క్యాచర్ ప్రభాకర్‌రావుకు సమాచారం అందిం చా రు.సమాచారం అందుకున్న ప్రభాకర్ రావు కంకిపాడు నుంచి ద్విచక్ర వాహనంపై మచిలీపట్నం చేరుకుని, మేకవారిపాలెంలో కనిపించిన విషసర్పాన్ని చాకచక్యంగా పట్టుకున్నారు. ఇది అత్యంత ప్రమాదకరమైన విషసర్పమని, స్థానికంగా 'రక్తపింజరి'గా పిలుస్తారని ఆయన తెలిపారు.అధికారుల ఆదేశాల మేరకు సర్పాన్ని కొండపల్లి సమీపంలోని మూలపాడు రిజర్వ్ ఫారెస్ట్‌లో సురక్షితంగా విడిచిపెట్టనున్నట్లు ప్రభాకర్ రావు తెలిపారు. ఎక్కడైనా విషసర్పాలు కనిపిస్తే వాటిని కొట్టకుండా వెంటనే తనకు 9177687948 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. పాము కాటుకు గురైన వారు భయాందోళనకు గురికాకుండా తక్షణమే 108కు సమాచారం అందించి వైద్య సహాయం పొందాలని సూచించారు.




# గురజాడకు ఘన నివాళులు

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

మహాకవి గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకుని కృష్ణా విశ్వవిద్యాలయంలో సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో గురజాడ అప్పారావు చిత్రపటానికి ఉపకులపతి ఆచార్య కె. రాంజీ, రెక్టర్ ఆచార్య ఎం.వి. బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం. కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డా. ఎం. శ్రావణి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కె. రాంజీ మాట్లాడుతూ తెలుగు సాహిత్యానికి గురజాడ అప్పారావు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. సమాజంలో చైతన్యం తీసుకురావడంలో ఆయన రచనలు కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. గురజాడ అప్పారావు సాహితీ సేవలకు గుర్తింపుగా విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టడం హర్షణీయమని అన్నారు.కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని మహాకవి గురజాడ అప్పారావుకు ఘన నివాళులు అర్పించారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

# గ్రామాల వారీగా అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి

- అధికారులతో మంత్రి సుభాష్ సమగ్ర సమీక్ష .
- నియోజకవర్గంలో 270 కోట్లతో అభివృద్ధి పనులు.
- సమీక్షలో మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు.




**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.**
నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా కాజులూరు మండలంలో అధికారులు, కూటమి పార్టీ నాయకులతో మంత్రి సుభాష్ సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామంలో పూర్తయిన అభివృద్ధి పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు. ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలపై పూర్తి స్థాయి నివేదికలు సిద్ధం చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సుభాష్ ఆదేశించారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు రూ. 270 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులతో పాటు సీఎస్ఆర్ నిధులను సమీకరించి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి ఒక నిరంతర ప్రక్రియ అని, ప్రతి గ్రామం అభివృద్ధి చెందే వరకు తమ కృషి కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి, మహిళా సాధికారత, దివ్యాంగుల సంక్షేమం వంటి రంగాల్లో విస్తృత స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందిస్తోందని తెలిపారు. అమరావతి నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.

**అర్హులందరికీ సంక్షేమ ఫలాలు**

పెన్షన్ల కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులు అందుతున్నాయని, పరిశీలన పూర్తయిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మంజూరు చేస్తామని మంత్రి ఈసందర్భంగా హామీ ఇచ్చారు. అలాగే అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు.

ప్రజల ఆశ యాలకు అనుగుణంగా పనిచేస్తూ సువర్ణ రామచంద్రపురం నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీ వో జె. రాంబాబు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ , చవ్వాకుల నారాయణమూర్తి, జనసేన మండలాధ్యక్షులు బొండా వెంకన్న, సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, యాళ్ల వెంకటరమణ, వెలుగుబంట్ల శ్రీరామచంద్రమూర్తి, సలాది నానాజీ, వివిధ శాఖల అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ అప్పారావు జయంతి .



**ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి.**
మండలంలోని తుమ్మ గూడెంఎంపీపీ ఎస్ ఉర్దూ స్కూల్లో గురజాడ అప్పారావు జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంపా వెంకటరావు మాట్లాడుతూ గురజాడ అప్పారావు 1862 సెప్టెంబర్ 21 నా జన్మించినారని దేశమంటే మట్టికాదోయ్ ....దేశమంటే మనుషులోయ్ గురుజాడ పలికిన ఈ మాట శతాబ్దం దాటిన మన సమాజానికి అద్దంలో నిలుస్తుందఅఅ అన్నారు. మనిషిని మనిషిగా గౌరవించే సమాజం కోసం కులం కాదు మానవత్వం గొప్పదని చాటే వరకు ఆచారం కాదు ఆలోచన మరాలని చెప్పేందుకు స్త్రీకి సమాన గౌరవం ప్రతిబిడ్డకు విద్య ప్రతి మనిషికి గౌరవం కలిగిన సమాజం కోసం మన అడుగుల సాగాలి అని గురజాడను స్మరించడం అంటే ఆయన మాటలను పూలతో అలంకరించడం కాదు వాటిని మన జీవితాల్లో ఆచరించడం అవసరమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంప వెంకటరావు విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియజేసినారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్‌తో పోలీసుల ముమ్మర తనిఖీలు



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**
నెక్కలం గొల్లగూడెం అడ్డరోడ్డు సమీపంలో ఆగిరిపల్లి ఎస్ఐ నాగరాజు సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై రాకపోకలు సాగించే వాహనాలను విస్తృతంగా తనిఖీ చేసి, వాహనాల పత్రాలు, అనుమానాస్పద వ్యక్తుల వివరాలను పరిశీలించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వాహనదారులు నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఎస్ఐ నాగరాజు సూచించారు.

# వాడపల్లి దేవస్థానం భూసేకరణపై త్రీ-మెన్ కమిటీ సమావేశం

- భక్తుల భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ప్రైవేట్ భూముల కొనుగోలుపై చర్చ.
- అభిప్రాయాలు వెల్లడించేందుకు 15 రోజుల గడువు కోరిన గ్రామస్తులు.



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**
కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానానికి వచ్చే భక్తుల భవిష్యత్తు అవసరాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ పరిసరాల్లో భూసేకరణ చేపట్టే అంశంపై సోమవారం దేవస్థానం కార్యాలయంలో త్రీ-మెన్ కమిటీ సమావేశం నిర్వహించారు. కొత్తపేట ఆర్డీవో జి.వి.వి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆలయం చుట్టూ ఉన్న మాడవీధులను ఆనుకుని ఉన్న ప్రైవేట్ భూములు, ఇళ్ల స్థలాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూసేకరణ ద్వారా కొనుగోలు చేసే అంశంపై చర్చించారు. భవిష్యత్తులో ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన వసతులు కల్పించేందుకు భూముల లభ్యత, భూసేకరణ విధానం తదితర అంశాలపై అధికారులు వివరించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన గ్రామస్తులు తమ అభిప్రాయాలను వెల్లడించేందుకు 15 రోజుల గడువు ఇవ్వాలని కమిటీని కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, గ్రామస్తులు తమ అభిప్రాయాలను తెలియజేసిన అనంతరం తదుపరి సమావేశాన్ని త్వరలో నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో దేవాదాయశాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ వి. త్రినాథ రావు, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ, ఎంఆర్వో ఆర్. శ్రీరామచంద్రమూర్తి, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావుతో పాటు రెవెన్యూ, పోలీస్, పంచాయతీ శాఖల అధికారులు, దేవాదాయశాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కృత్రిమ కాళ్లతో దివ్యాంగ బాలల విద్యాభ్యాసానికి ఊతం

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**
తోటపల్లిలోని హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో అమెరికాకు చెందిన దివంగత ఇమ్మాది రామకృష్ణ రెండో వర్ధంతి సందర్భంగా ఆయన భార్య విజయలక్ష్మి, కుమారులు శ్యామ్, నిఖిల్ అందించిన ఆర్థిక సహాయంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఎనిమిది మంది దివ్యాంగ బాలలకు కృత్రిమ కాళ్లను అందజేశారు. లయన్స్ క్లబ్ 316 డి ఆర్థిక సహకారంతో హీల్ సంస్థ ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరంలో 100 మందికి కృత్రిమ కాళ్లు అందించనున్నట్లు లయన్స్ క్లబ్




ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 316 డి గవర్నర్ ఎన్.వి.వి.ఎస్.వి. ప్రసాద్ తెలిపారు. పుట్టుకతో లేదా ప్రమాదాల కారణంగా కాళ్లు కోల్పోయిన దివ్యాంగ బాలలు అత్యాధునిక కృత్రిమ కాళ్లను వినియోగిస్తూ విద్యాభ్యాసం కొనసాగించడం అభినందనీయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ టి. దుర్గా మల్లేశ్వరరావు, డిస్ట్రిక్ట్ కృత్రిమ అవయవ విభాగం చైర్మన్ జోస్యుల శ్రీరామ్ పవన్, హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, సీఈఓ కూరపాటి అజయ్ కుమార్, కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్యాలు సాధించిన అధికారులకు ఘన సన్మానం

**ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా**
ఇటీవల రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రముఖ్యమంత్రి నిర్వహించిన జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో జిల్లాలో పలు శాఖల ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను సాధించిన అధికారులను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సోమవారం ఏలూరు కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో ఘనంగా సత్కరించారు. జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి కంటిపూడి శ్రీనివాసరావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ . భానుప్రతాప్ , రహదారులు, భవనాల శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్ విజయరత్నంలను పూలమాల, దుశ్శాలువాలతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలను సమర్థవంతంగా అమలు చేస్తూ, ఆ సేవల ద్వారా ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడమే లక్ష్యంగా పనిచేసిన అధికారుల పనితీరును కలెక్టర్ వెట్రిసెల్వి ఈ సందర్భంగా అభినందిస్తున్నా నన్నారు. ఇదే స్ఫూర్తితో అధికారులందరూ తమకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించి జిల్లాను అభివృద్ధిలో రాష్ట్రంలో ముందు స్థానంలో ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి. హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇంచార్జ్ డిఆర్ఓ ఎం. ముక్కంటి, ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, ఎస్డిసి దేవకీదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## 5కె రెడ్ రన్ మారథాన్, రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలు విజేతలకు బహుమతులు ప్రధానం.

**-జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.**



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**
ఏలూరు, జిల్లా కలెక్టరేటు గోదావరీసమావేశ మందిరంలో సోమవారం ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 5కె రెడ్ రన్ మారథాన్ మరియు రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన, సురక్షితమైన జీవనవిధానంపై, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవడంతో అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచే కార్యక్రమాల్లో యువత తమ పాత్రను పోషించాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, ఇటువంటి అవగాహన కార్యక్రమాలల్లో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువతలో ఆరోగ్యం, క్రీడాస్ఫూర్తి మరియు సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు డా. యం. జె. అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి. హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా. యుశోభ, ఏపి ఎస్ఏసిఎస్ సిబ్బంది, కళాశాలలు ప్రతినిధులు, రెడ్ రిబ్బన్ క్లబ్, యన్ఎస్-ఎస్ అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**
నూజివీడు డివిజన్ ముసునూరు మండలం గ్రామ వీఆర్ఏలు పది సంవత్సరముల పైగా విధులు నిర్వహిస్తున్నారు. ముసునూరుమండలములో 16 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పంచాయతీకి ఒక వీఆర్ఏ విధులు నిర్వహించవలసి ఉండగా ప్రభుత్వం ఖాళీలు భర్తీ చేయలేదు. వారితో రెండు లేదా మూడు పంచాయతీలు అప్పగిస్తూ ఉదయం మొదలు రాత్రి ఏ సమయమున ఇంటికి చేరుకోవాలో తెలియని దీనస్థితిలోఉన్నారు. వీఆర్ఏలు వారి కుటుంబాసేవలకు దూరమవుతున్నారు. ప్రభుత్వానికి సేవలందిస్తూ ఉన్న నిత్యవసర సరుకుల ధరలు భారంగా మారుతున్నాయి. గ్రామపంచాయతీలో వీఆర్ఏల పోస్టులను భర్తీ చేయకుండా అదనపు పంచాయతీల పనులు చేయిస్తున్నారని బక్కయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి న్యాయపరంగా పేస్కేలు అమలు చేయాలని, వీఆర్ఏలకు వీఆర్వోలుగా ప్రమోషన్ ఇవ్వాలి. నామినీ గా కొనసాగుతున్న వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేయాలి. ప్రభుత్వం కల్పించవలసిన అన్ని రకాల సేవలను వీరికి అందించాలని బక్కయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు పల్లె పాము భవాని, వీఆర్ఏలు పాల్గొన్నారు.




## రాజుపేట అంగన్వాడీ కేంద్రంలో జాతీయ పోషణ మాసోత్సావాలు



**ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.**
పోలవరం జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు, కూనవరం ప్రాజెక్టు అధికారిణి వి మల్లికా ఆధ్వర్యంలో 9 వ జాతీయ పోషణ మాసొత్సావాలు కార్యక్రమాన్ని రాజుపేట అంగన్వాడీ కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజార్ ఏ నయోమి రాణి, రాజుపేట స్కూల్ హెచ్ఎం కె లక్ష్మి నారాయణ మాట్లాడుతూ మునగాకు అన్ని వంటకాలులో వాడలని దానివల్ల ఆరోగ్యానికి చాలా మంచిది అని అందులో విటమిన్స్, ఖనిజాలు పుష్కలంగా వుంటాయి కాల్షియం మరియు ఐరన్ శాతం ఎక్కువ వుంటుందనీ, వైవిధ్య భరితమైన పోషకాహారం తినటం వల్ల పిల్లలుకు మెదడు ఎదుగుదలకు బలం ఉంటుందనీ, ప్రతి చిన్నారి కి పోషణ, తల్లి దండ్రుల ప్రేమ, ప్రేరణ అవసరం అని, అంగన్వాడీ బాలలే భవిష్యత్తు, పోషణే ప్రగతి మొదలైన విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, కాశీ, శాంతి, స్వాతి మునగఆకు తో వంటలు మరియు పోషకాహారం తయారు చేసుకునే వివరించారు. మునగాకు తో కారం పొడి, గారెలు, పకోడీలు తయారు చేయు విధానం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, డ్వాక్రా మహిళలు, గ్రామ పెద్దలు, కిశోరి బాలికలు, యూత్ కమిటీ మెంబర్స్ మొదలైన వారు పాల్గొన్నారు.

## వేగేశ్వరపురంలో ఘనంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**
వేగేశ్వరపురం గ్రామంలోని శ్రీ అభయాంజనేయ ఆలయం వద్ద శ్రీ వీర అభయ గణపతి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ వార్షిక వినాయక ఉత్సవాల్లో భాగంగా వినాయక విగ్రహ నిమజ్జన శోభాయాత్రను సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్లుగా నిర్విరామంగా వినాయక ఉత్సవాలను నిర్వహిస్తున్న యూత్ సభ్యులు ఈ ఏడాది కూడా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచి గ్రామ పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో పిప్పర బ్యాండు మేళం, కాళికాదేవి ట్రూప్ నృత్యాలు, జోకర్ బుడ్డోళ్ల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తి గీతాలు, జై గణేష్ నినాదాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు వినాయక విగ్రహంపై పూలు చల్లుతూ తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, శ్రీ వీర అభయ గణపతి యూత్ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సంప్రదాయబద్ధంగా గోదావరి నదిలో వినాయక విగ్రహ నిమజ్జనం నిర్వహించారు.

## విద్యార్థులకు పెన్నుల పంపిణీ



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**
అన్నదేవరపేట బంగారు పాపమ్మ అమ్మవారి ఆలయం వద్ద తూర్పు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం తరపున హైస్కూల్ విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ 'ఆల్ ది బెస్ట్' చెబుతూ పెన్నులను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులకు కూడా పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమానికి అవసరమైన పెన్నులను మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తాళ్లపూడి శాఖ మాజీ అధ్యక్షుడు వెలుగుబంటి శ్రీనివాసరావు స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి మండపాల ద్వారా విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. ఇకపై ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి బహుమతులు అందజేసే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు. హైస్కూల్ హెచ్ఎం కుందుల రాధిక తూర్పు కాపు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైన్ షాప్ మార్చాలని జనసేన వినతి...

**ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం**



మండలంలోని ప్రస్తుతం కొనసాగుతున్న చోట వైన్ షాప్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అక్కడ నుంచి మార్చి ఊరికి చివర ఏర్పాటు చేయాలని జనసేన నాయకులు దాసరి నరేంద్ర, బందారు సాంబశివ, మల్లంపల్లి హేమంత్, ఎంపీడీవో జగన్నాథ రావుకు వినతి పత్రం ఇచ్చారు. వైన్ షాప్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బస్టాండ్ ,చర్చి, బాలికల హాస్టల్ దగ్గర లో వంద మీటర్ల లోపలనే మెయిన్ రోడ్డు పై ఏర్పాటు చేశారని దీనివల్ల బస్టాండ్ లో ప్రయాణికులకు, వాహనదారులకు, హాస్పటల్ కి వెళ్లే రోగులకు, హై స్కూల్ కి వెళ్లే విద్యార్థులకు, చర్చికి వెళ్లే భక్తులకు అందరికీ ఇబ్బందిగా మారిందని అన్నారు. కాబట్టి ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వైన్ షాపును అక్కడ నుంచి తరలించి జనసంచారం లేని ఊరు చివర ఏర్పాటు చేయాలని కోరారు. వైన్ షాపుల రెన్యూవల్ కోసం ఏర్పాటు చేసిన ఈ గ్రామ సభలో ఈ మేరకు తీర్మానం చేయడం జరిగింది. ఈ తీర్మానాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తానని ఎంపీడీవో చెప్పారు. ఈ సభలో తెలుగుదేశం మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్ రావు, వైసీపీ నాయకులు కొమ్మాని మోహన్ రావు, ఎంపీటీసీ కొమ్మని అనంతలక్ష్మి, కొమ్మాని సునీత, టేకుల బోరు కూనవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్ 14

ఆదివారం 20 సెప్టెంబరు 2026


## రహదారి ప్రమాదాల నివారణ లక్ష్యంగా వినూత్న ప్రయోగం.

### జిల్లా ఎస్పీ కె.ప్రతాప శివ కిషోర్ .




ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా

రహదారి ప్రమాదాల నివారణ కొరకు ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, వినూత్నమైనటు వంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భీమడోలు నేషనల్ హైవే పై గతంలో యాక్సిడెంట్ కు గురైనటువంటి వాహనాన్ని భీమడోలు 16 నెంబర్ జాతీయ రహదారిపై కనక దుర్గమ్మ టెంపుల్ డివైడర్ వద్ద నిలుపుదల చేసి యాక్సిడెంట్ జరుగుట వలన జరిగే అనర్థాలను గురించి ప్రజలకు అవగాహన కలిగించే లాగా పోస్టర్ లను ఉంచి కార్యక్రమాన్ని నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు, పోలీస్ సిబ్బంది మీడియా సిబ్బంది ఉద్యోగస్తులు ఉద్యోగ నిర్వహణకు వెళ్ళే సమయాలలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు. హెల్మెట్ లేనటువంటి వారిని జరిమానాలతో శిక్షించడమే కాకుండా ముందుగా వారికి హెల్మెట్ వలన కలిగే లాభాలను గురించి అవగాహనను కార్యక్రమం నిర్వహించిన భీమడోలు ఇన్స్పెక్టర్ కృష్ణ,ఎస్ఐ మదీనా భాష. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని తెలియజేస్తూ ఒక వ్యక్తి చనిపోతే ఆ ఒక వ్యక్తితోనే సరిపోదని తనపై ఆధారపడిన మొత్తం కుటుంబం రోడ్డున పడుతుందని విషయాలను గ్రహించాలని, మహిళలు వారి పిల్లలు మరియు వారి యొక్క కుటుంబ సభ్యులు ఎవరైనా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో హెల్మెట్ యొక్క ఉపయోగాన్ని తెలియజేసి హెల్మెట్ ధరించేలాగా వారికి అవగాహనను కల్పించాల్సిన బాధ్యత మహిళలపై ఉన్నదని తెలియచెప్పారు. ఇంటికి రావడంలో 10 నిమిషాలు ఆలస్యమైనా ఏమీ పర్వాలేదు గాని ఏదైనా ప్రమాదం జరిగితే మాత్రం ఆ కుటుంబానికి ఎనలేని నష్టం కలుగుతుందని విషయంలను గ్రహించాలని ప్రతి ఒక్కరూ సురక్షతముగా ప్రయాణం చేయాలని రహదారి నియమ నిబంధనలను పాటిస్తూ గమ్య స్థానాలకు సురక్షితంగా చేరాలని పోలీస్ అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## సిద్దేశ్వర కొండ కనుమరుగు కాలేదు : తహశీల్దార్ మధుసూదన్ రావు

### సిద్దేశ్వర కొండను పరిశీలించిన రెవెన్యూ అధికారులు.



ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రాపురం

మండలంలోని సి. రామాపురం రెవెన్యూ లెక్క దాఖలాలోని 28వ సర్వేనెంబర్ లో ఉన్న సిద్దేశ్వర కొండ కరిగిపోలేదని తహశీల్దార్ యు మధుసూదన్ రావు అన్నారు. సోమవారం ఉదయం సిద్దేశ్వర కొండను రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ దినపత్రికలో సిద్దేశ్వర కొండ కరిగిపోతున్నదని అసత్య కథనాలను ప్రచురించారని పేర్కొన్నారు. ఫిబ్రవరి 27వ తారీఖున బ్లూ మీడియాలో అనకొండలు అనే శీర్షికకు వాడుకున్న ఫోటోలను సోమవారం ప్రచురించిన కనుమరుగవుతున్న సిద్దేశ్వర కొండ అనే శీర్షికకు వాడుకొన్నారన్నారని స్పష్టం చేశారు.. సిద్దేశ్వర కొండ వద్ద ఎలాంటి మట్టి తవ్వకాలు, ప్లాట్లు వేయలేదన్నారు. అసత్య కథనాలు వ్రాయడం మానుకోవాలని బ్లూ మీడియాను హెచ్చరించారు. అనుపల్లెలో ఎద్దుల నరసమ్మ మహిళా రైతు పొలాలకు దారి కల్పించేందుకు వెళితే అక్కడ కొంతమంది ఉద్దేశపూర్వకంగా మా విధులకు ఆటంకం కలిగించి, మమ్మలను అడ్డుకొని, నిర్బంధించి బెదిరించడంతో రైతులపై పోలీసులకు ఫిర్యాదు చేసామన్నారు. ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమించిన కబ్జాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మండల డిప్యూటీ సర్వే తరుణ్, స్వర్ణ గ్రామ సర్వే పురుషోత్తం, వంశీకృష్ణ, వీఆర్వో శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా గురజాడ అప్పారావు జయంతి



ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడుమండలము అన్నవరం జిల్లాపరిష హై స్కూల్ లో గురజాడ అప్పారావు జయంతి ని నిర్వహించామని పాఠశాల ఇన్చార్జ్ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర తెలిపారు. గురజాడ అప్పారావు 1862 సెప్టెంబర్ 21 న జన్మించాడని తెలిపారు. భార్యపేరు వెంకట నరసమ్మ. బిరుదులు అభ్యుదయ కవితాపితామహుడు, కవిశేఖర. గురజాడ అప్పారావు దేశమంటేమట్టి కాదోయె, దేశ మంటే మనిషిలేయ్ అని తెలియచేశారు. తెలుగుఉపాధ్యాయని శ్రీ మంగలక్ష్మి మాట్లాడుతూ గురు జాడ అప్పారావు కు ముగ్గురు. సంతానమని అని తెలిపారు. తండ్రిపేరు వెంకట రామదాసు తల్లిపేరు కౌసల్యమ్మ. బాల్యవివాహాలు, కన్యా శుల్కం, సాంఘిక దురాచారాలను ఎదురించినగొప్ప సంఘ సంస్కర్త గురుజాడఅప్పారావు అని తెలిపారు. స్టాఫ్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కాలాన్ని జయించిన మహామనిషి గురుజాడ అప్పారావు. తెలుగునాటకరంగ చరిత్రలో ప్రథమ ఆధునిక నాటకం కన్యాశుల్కం రచించినవారు. తెలుగు సాహిత్యములో ఆధునిక భావజాలానికి ప్రముఖమార్గదర్శి. సామాజిక సంస్కరణలకోసం తన రచనలద్వారా బలమైన సందేశాన్ని ఇచ్చేవారు. సరళమైన ప్రజలకు అర్థమయ్యే తెలుగుకు ఆయన పెద్దపీట వేశారు. నేటి సమాజానికి ఆయన ఆలోచనలు స్ఫూర్తిదాయకము అని తెలిపారు. వ్యాసరచన పోటీల్లో మోక్షిత ప్రథమ, తేజశ్రీ ద్వితీయ, కిరణ్ త్రుతీయ. చతుర్ధ బహుమతి జో సాయి త్రినాథ్ వకృత్వ పోటీల్లో ప్రథమ ఎనోష్, ద్వితీయ ధనలక్ష్మి, త్రుతీయ భరత్ కుమార్. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో "పరిశుభ్రత - ఆరోగ్య కార్యక్రమం"

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో అబ్దుల్ సలాం ఆధ్వర్యంలో "పరిశుభ్రత- ఆరోగ్య కార్యక్రమం " నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం, పరిసరాల్లో పరిశుభ్రతపై సిబ్బందికి అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో 22 ఏళ్ల యువకుడు మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. జగన్నాధపురం గ్రామానికి చెందిన మారపట్ల రాజు (22) తాళ్లపూడిలోని అపోలో ఫార్మసీలో ఫార్మసీ ట్రైనీగా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి విధులు ముగించుకుని యమహా ఆర్-15 ద్విచక్ర వాహనం పై జగన్నాధపురం వెళ్తుండగా, గజ్జరం గ్రామ శివారులో దానయ్య పొలం సమీపంలోని రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో వాహనం అదుపుతప్పి జారిపోయింది. ఈ ప్రమాదంలో రాజుకు తలకు, శరీరంలోని ఇతర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. 108 అంబులెన్స్ లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం రాజమహేంద్రవరంలోని విజన్ ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ సోమవారం ఉదయం సుమారు 9:49 గంటలకు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తండ్రి మారపట్ల శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాళ్లపూడి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ బి. దుర్గయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



తాడిపూడి సొసైటీ అధ్యక్షుడు నామా కొండ బాబు మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన దివ్యాంగుడు నామా సూర్య చంద్రం రోజువారీ అవసరాల కోసం బయటకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన, వెంటనే స్పందించి సొంత ఖర్చులతో ట్రై సైకిల్ను సమకూర్చి అందజేశారు. ఈ సందర్భంగా నామా కొండబాబు మాట్లాడుతూ దివ్యాంగు లకు సమాజంలోని ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని, వారి అవసరాలకు అనుగుణంగా సహాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమా లను కొనసాగిస్తానని తెలిపారు. ట్రై సైకిల్ అందుకున్న నామా సూర్యచంద్రం ఆనందం వ్యక్తం చేస్తూ కొండబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలి

### -వీఆర్ఏల సంఘం డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం




గ్రామ రెవెన్యూ అసిస్టెంట్లకు ప్రభుత్వం పే స్కేల్ అమలు చేయాలని జిల్లా వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు గోవిందస్వామి డిమాండ్ చేశారు సోమవారం ఆర్సీ పురం మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. డిమాండ్లు నెరవేర్చే వరకు నిరాహార దీక్ష ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. నామిని వీఆర్ఏలను రెగ్యులర్ వీఆర్ఏలుగా పరిగణించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం తరహాలో పే స్కేల్ మంజూరు చేయాలని వీఆర్ఏలు డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు కనీస వేతనం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు గంగయ్య, బాల, ఓ మోహన్ గీత, మాధవయ్య, బండారుపల్లి గీత, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లంపర్రులో ఉపాధి శ్రామికుల సందడి..

# ఆటలు, ఆత్మీయ భోజనాలతో ఆనందోత్సాహాలు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లునియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపుతో ఉపాధి హామీ శ్రామికుల శ్రమకు గౌరవంగా నిర్వహిస్తున్న ఆత్మీయ భోజనాల కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు మండలం ఉల్లంపర్రు గ్రామంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ మహిళా శ్రామికులకు ఆటల పోటీలు నిర్వహించగా వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు చీరలు అందజేసి సత్కరించారు. రోజంతా కుటుంబ బాధ్యతలు, పనులతో నిమగ్నమై ఉండే మహిళా శ్రామికులు ఈ కార్యక్రమంలో ఉల్లాసంగా పాల్గొని సందడి చేశారు. అనంతరం శ్రామికులందరూ ఒకేచోట చేరి ఆత్మీయంగా భోజనాలు చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఐక్యత, అనుబంధానికి ప్రతీకగా నిలిచింది. ఉపాధి హామీ శ్రామికులకు వేసవికాలంలో మజ్జిగ పంపిణీ చేయడంతో పాటు ఆత్మీయ భోజనాల కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నాయకులు తెలిపారు. శ్రామికుల సంక్షేమం, వారి శ్రమకు గౌరవం ఇచ్చే విధంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులు మంత్రి రామానాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ కోడి విజయ భాస్కర్, వీరాస్వామి ఎంపీడీఓ ఉమ మహేశ్వరరావు, పాముల రజని కుమార్,యల్ల ప్పు లోకేష్, దొడ్డ శ్రీనివా సుపాశర్లవెంకట రమణ, పాశర్లసింహాచలం, బొడ్డు శ్రీను, రావడ వెంకటేశ్వరరావు, మద్దు సత్య నారాయణ, వాసు, రంధి రమణ బొడ్డు శ్రీనివాస్, గెడ్డం మధు, పాశర్ల శిరీష, చొక్కాకుల లక్ష్మి మానయ్యాలా రమణ, పాలపర్తి శ్రీను, కచ్చిట్టి సురేంద్ర తదితరనాయకులు పాల్గొన్నారు.

# సూర్యప్రభపై.. అనంత తేజోమూర్తిగా విహారం..!

- తుమ్మలగుంటలో వైభవంగా సూర్యప్రభ, చంద్రప్రభ వాహన సేవలు
- సూర్యకిరణాలు తాకగానే ప్రత్యేక హారతులు.. గోవింద నామస్మరణతో మార్మోగిన పుర వీధులు



ప్రజా భూమి ప్రతినిధి-తిరుపతి రూరల్

సూర్యకిరణాల వెలుగులో స్వామివారి దివ్యమంగళ రూపం మరింత తేజోవంతమైంది. తుమ్మల గుంటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఏడవ రోజైన సోమవారం ఉదయం సూర్యప్రభ వాహనంపై అనంత తేజోమయునిగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు భక్తులను కటాక్షించారు. ఉదయం 7 గంటల నుంచి పుర వీధుల్లో సాగిన సూర్యప్రభ హనసేవలో భక్తులు పాల్గొని గోవింద నామస్మరణ చేయడంతో ఆధ్యాత్మిక సందడి చేశారు. సరిగ్గా ఉదయం 6.45 గంటలకు సూర్యకిరణాలు స్వామివారిని వాహనాన్ని తాకడంతో ఆలయ అర్చకులు ప్రత్యేక హారతులు సమర్పించారు. ఈ దృశ్యాన్ని తిలకించిన భక్తులు భక్తిపారవశ్యంతో గోవింద నామస్మరణ చేశారు. వాహనసేవకు ముందు అశ్వాలు, వృషభాలు ఠీవిగా నడవగా.. భక్త బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. మంగళ వాయిద్యాల నడుమ సూర్యప్రభ వాహనసేవ కోలాహలంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకున్నారు.

**చంద్రప్రభపై చల్లనయ్యగా...**

ఆదివారం రాత్రి చంద్రప్రభ వాహనంపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి చల్లనయ్యగా దర్శనమిచ్చారు. చంద్రునిపై కొలువుదీరిన ఆది నారాయణుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చంద్రుని అమృత కిరణాల వలె స్వామి వారి కరుణాకటాక్షాలు భక్తులకు ప్రసరిస్తాయని భక్తుల విశ్వాసం. సూర్యప్రభ వాహన సేవకు చంద్రగిరి మండలంలోని చంద్రగిరి, రెడ్డివారిపల్లి, నరసింగాపురం, రాయలపురంకు చెందిన భక్తులు సారె సమర్పించారు. అలాగే గాంధీపురంకు చెందిన భక్తులు సారె తీసుకుని రాగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. చంద్రప్రభ వాహన సేవకు రామచంద్రాపురం మండలం నెన్నూరు, నడవలూరు, సొరకాయల పాలెం, దేసూరికండ్రిగ, సి.రామాపురం, పి.వి.పురం గ్రామాలకు చెందిన భక్తులు సారె తీసుకువచ్చి భగవంతునికి సమర్పించారు.

**నేడు వైభవంగా రథోత్సవం**

బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన మంగళవారం ఉదయం రథోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. ఉదయం 6 గంటలకు స్వామి వారు రథారోహణం చేసి పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమివ్వనున్నారు. రాత్రి 7 గంటల నుంచి అశ్వవాహన సేవ నిర్వహించనున్నారు.

సూర్యప్రభ, చంద్రప్రభ వాహనసేవల్లో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులు, చెవిరెడ్డి మోహిత్రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్రెడ్డిలతో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ డీకే బాలాజి
- జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడుతో కలిసి రహదారి భద్రతపై సమీక్ష



ప్రజాభూమి ప్రతినిధి-మచిలీపట్నం

కృష్ణా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రాణనష్టం తగ్గింపు, వాహనదారులు, పాదచారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని తన ఛాంబర్లో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడుతో కలిసి కలెక్టర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, రహదారులపై లైటింగ్, భద్రతా చర్యలు, గత సమావేశాల్లో ఇచ్చిన ఆదేశాల అమలుపై సమీక్షించారు. ఆగస్టు 2026లో జిల్లాలో మొత్తం 37 రోడ్డు ప్రమాదాలు జరగగా, 13 మంది మరణించగా, 70 మంది గాయపడినట్లు అధికారులు సమావేశంలో వివరించారు. జాతీయ రహదారులపై అత్యధికంగా 21 ప్రమాదాలు నమోదై, 7 మంది మరణించగా 55 మంది గాయపడ్డారని, రాష్ట్ర రహదారులపై 8 ప్రమాదాలు, 3 మరణాలు, 7 గాయాలు, ఇతర రహదారులపై 8 ప్రమాదాలు, 3 మరణాలు, 8 గాయాలు నమోదయ్యాయని వివరించారు. ప్రమాదాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులపై నూరు శాతం లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఎన్ హెచ్-65 విజయవాడ-మచిలీపట్నం సెక్షన్, ఎన్ హెచ్-216పై పనిచేయని లైట్లను వెంటనే మరమ్మతు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి లైట్కు సంబంధించిన మరమ్మతు, రీప్లేస్మెంట్ వివరాలను లొకేషన్ వారీగా నమోదు చేస్తూ ప్రత్యేక రికార్డు నిర్వహించాలని ఆదేశించారు. లైట్ల నిర్వహణకు సంబంధించి కాంట్రాక్టర్ల టెండర్ నిబంధనలు, నిర్వహణ బాధ్యతలు, లోపాలు ఏర్పడినప్పుడు నిర్దేశిత సమయంలో మరమ్మతులు చేయాల్సిన నిబంధనలు, జరిమానా తదితర అంశాలను పరిశీలించి బాధ్యతను స్పష్టంగా నిర్ధారించాలని సూచించారు. పనిచేయని లైట్లను నిర్ణీత సమయంలో మరమ్మతు చేయని సందర్భంలో నిబంధనల మేరకు సంబంధిత కాంట్రాక్టర్లు, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరమైన ప్రాంతాల్లో పాత లైట్ల స్థానంలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.

ప్రజల ప్రాణాలను కాపాడటం, ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించడం ప్రతి సంబంధిత శాఖ బాధ్యతగా భావించి పనిచేయాలని ఆదేశించారు.

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.. - జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు**

రహదారుల భద్రత విషయంలో సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతీయ రహదారులపై పనిచేయని విద్యుత్ దీపాల విషయంలో తక్షణం స్పందించి మరమ్మతులు చేపట్టాలని, విద్యుత్ దీపాలు వెలగని కారణంగా ప్రమాదాలు సంభవించినప్పుడు అధికారులు, కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. రోడ్డు భద్రతా నిబంధనలను ఉల్లంఘించే వాహనదారులపై పోలీసు, రవాణా శాఖలు కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆగస్టు 2026 వరకు పోలీసు శాఖ ద్వారా 10,673 కేసులు, రవాణా శాఖ ద్వారా 2,934 కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. హెల్మెట్, సీట్బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్లను మరింత కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు.

ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించేలా, కార్లలో ప్రయాణించే వారు సీట్బెల్ట్ వినియోగించేలా విస్తృత అవగాహనతో పాటు నిబంధనల అమలును పటిష్టం చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్పీ వి వి నాయుడు, ఇంచార్జ్ రవాణా శాఖ అధికారి టివిఎన్ సుబ్బారావు, జాతీయ రహదారుల సంస్థ విభాగం పిడి విద్యాసాగర్, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరావు, ప్రజా రవాణా అధికారి వెంకటేశ్వర్లు, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, కలెక్టరేట్ తహసిల్దార్ హరనాథ్, రాష్ట్ర రహదారులు, పోలీసు, వైద్య తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.